ఆంధ్రప్రదేశ్  శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

**శనివారం, ఆగస్ట్ 23, 2014,**

**ఇరవై ఒకటవ సమావేశము, సంపుటము–I, నంబరు–5,**

**జయనామ సంవత్సరం, భాద్రపదం–1.**

**SATURDAY, THE 23rd DAY OF AUGUST, 2014,**

**TWENTY FIRST SESSION, VOLUME - I, NO.5,**

**1st BHADRAPADAM, 1936 S.E.**

*****

**శాసన పరిషత్తు సచివాలయము,**

**పబ్లిక్ గార్డెన్స్,**

**హైదరాబాద్ – 500 004.**

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**శనివారం, ఆగస్ట్ 23, 2014.**

# అధికార నివేదిక

---

<u>విషయ సూచిక</u>

---

(1) సభా కార్యక్రమం – స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులుగారి జన్మదినం సందర్భంగా సభ ఘన నివాళి సమర్పించుట

(2) నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

(3) నియమం.70 క్రింద అత్యవసర ప్రజా ప్రాముఖ్యంగల విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చుట – రాష్ట్రంలో కరువు పరిస్థితిపై చర్చ.

(4) 2014-15 బడ్జెట్‌పై రెండవ రోజు సాధారణ చర్చ

---

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమయ్యింది.)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

- - -

## సభా కార్యక్రమం

## స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులుగారి జన్మదినం సందర్భంగా సభ ఘన నివాళి సమర్పించుట

మిస్టర్ ఛైర్మన్: ఈ రోజు టంగుటూరి ప్రకాశం పంతులు గారి జన్మదినం. ఆ శుభ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా వీరి జయంతిని సెలబ్రేట్ చేస్తున్నది. ఈ రోజు ఉదయమే మన అసెంబ్లీ ఎదురుగా ఉన్న టంగుటూరి ప్రకాశం పంతులు గారి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు పెద్దలందరూ వచ్చారు. వారి మనవరాలు జానకమ్మ కూడా వచ్చింది. మిగతా కుటుంబ సభ్యులు కూడా వచ్చారు. ముఖ్యమంత్రి గారు కూడా వచ్చారు. మంత్రులు కూడా వచ్చారు. వారి విగ్రహానికి పూలమాల వేసి అక్కడ కూడా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు గారికి మన అందరి తరఫున we are paying highest tribute to such an important leader. వారు ప్రకాశం జిల్లాలో జన్మించారు. రాజమండ్రిలో వారింటికి వెళ్లాను. వారి ప్రాథమిక విద్యాభ్యాసం, ఉన్నత విద్యాభ్యాసం రాజమండ్రిలోనే జరిగింది. బీద బ్రాహ్మణ కుటుంబం. అయినా వారు కష్టపడి చదివారు. ఆ రోజుల్లో స్ట్రీట్ లైట్ల వెలుగులో చదువుకున్నారని నేను కూడా చదివాను. అది ఒక ఇన్స్పిరేషన్. ఆ రోజుల్లోనే లండన్‌లో బారిస్టర్ లా పాసయ్యి, పెద్ద న్యాయవాదిగా వారు పేరు తెచ్చుకున్నారు. ఆ రోజుల్లో వేలు, లక్షలు సంపాదించే ఆ వృత్తికి స్వస్తి చెప్పి, స్వరాజ్యం కోసం చేరి, పాటుపడి, ఆస్తినంతా కూడా స్వాతంత్ర్య సమరం కోసం వెచ్చించారు, ఖర్చుపెట్టారు.

అలాగే, మద్రాసు నుండి ' స్వరాజ్యం' అనే పత్రికను నడిపారు. ఇన్ని చేసి కూడా పేద ప్రజల గురించి ఎప్పుడూ మరవలేదు. గొప్ప ధీశాలి, ధైర్యశాలి. సైమన్ కమీషన్ 1928లో మద్రాసుకు వచ్చినప్పుడు, బాయ్‌కాట్ చేసి, సైమన్ గోబ్యాక్ అని మద్రాసు మెరీనా బీచ్ రోడ్డులో తుపాకి తూటాలకు ఎదురొడ్డి నిలబడి కాల్చండని అంటే బ్రిటీషు ఆర్మీ కూడా భయపడి కాల్చలేకపోయింది. అలాంటి గొప్ప ధీశాలి, మహానాయకుడు. ఆయన 1946-47 మధ్య కాలంలో ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారు. మద్రాసు నుండి విడిపోయి, భాషా ప్రాతిపదికన ఏర్పడినటువంటి ఆంధ్ర రాష్ట్రానికి కర్నూలు రాజధానిగా ఉన్న సమయంలో 1953 అక్టోబర్, 1 వ తేదీనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. డిప్యూటీ సీఎంగా కూడా పనిచేశారు. మంత్రివర్గంలో ఉండి మద్యపాన నిషేధాన్ని సంపూర్ణంగా అమలు చేయాలని, ప్రతిపాదించిన పక్షాన్ని వ్యతిరేకించి ఓటేసినప్పుడు గవర్నమెంటే పడిపోయింది. తదుపరి మళ్లీ ఎలక్షన్లు వచ్చాయి. 1955 లో కొత్త గవర్నమెంట్ వచ్చింది, ఆ తరువాత విశాలాంధ్ర పేరుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నవంబరు, 1, 1956 నాడు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విధంగా జాతి కోసం, తెలుగు ప్రజల కోసం ఉమ్మడిగా ఉండాలి, ఐక్యంగా ఉండాలని పోరాడిన ధీశాలి, ధైర్యశాలి. ఆ స్ఫూర్తి మనకు ఉంటే మనం కూడా ఎంతైనా ధైర్యంగా ముందుకుపోయి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటామని గుర్తు చేస్తూ, ఆ విధంగా వారి అడుగుజాడల్లో నిస్వార్థంగా, త్యాగధనంతో, త్యాగశీలులై ధైర్యంగా ముందుకు పోయి రాష్ట్రాన్ని

మనం అభివృద్ధి చేసుకుని, ముందుకు పోవాలని మనవి చేస్తూ, వారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని మనం ముందుకు పోవాలి. ఈ సందర్భంగా వారి 142 వ జన్మదినం సందర్భంగా వారికి నివాళులు అర్పిస్తూ, this House is paying highest tribute to Sri Tanguturi Prakasam Pantulu Garu.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, గత ప్రభుత్వం శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారి జన్మస్థానంలో ఆయన పేరు మీద ఒక పర్యటన క్షేత్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఆమోదించింది. దానికి సంబంధించిన పురోగతి ఎంతవరకు వచ్చిందనే విషయాన్ని వారి జన్మదినం సందర్భంగా, వారు పుట్టిన గ్రామంలో జన్మించిన అదృష్టవంతుడిగా నేను ఇక్కడ ప్రస్తావించడం నా ధర్మంగా భావిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః వారి జ్ఞాపకార్థంగా పర్యాటక క్షేత్రాన్ని ఏర్పాటు చేస్తామన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, ఆ విషయాలను కూడా మనం పర్స్యూ చేద్దాము. ఇవాళ కూడా టంగుటూరి ప్రకాశం పంతులు గారి మనవరాలు జానకమ్మ ముఖ్యమంత్రి గారికి చెప్పారు. చాలా సంతోషంగా గవర్నమెంట్ ఈ కార్యక్రమం కూడా చేస్తుంది. ఇంకా ఏమైనా విషయాలుంటే తప్పకుండా గవర్నమెంట్ తరఫున పూర్తి చేస్తామని వారు చెప్పారు.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

Now, I will take-up Question Hour. Question No.7491 (41) postponed at the request of the Member.

## గిడ్డంగులలో నిల్వ ఉన్న నిత్యవసర సరుకులు

ప్రశ్న నెం.7389 (42)
సర్వశ్రీ బి. చంగల్ రాయుడు, రుద్రరాజు పద్మరాజు, ఎం.ఎల్.సి.లు.

గౌరవనీయులైన ధరల పర్యవేక్షణ, వినియోగదారు వ్యవహారాలు, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) బిపిఎల్ కార్డుదారులకు సరఫరా కోసం పౌర సరఫరాల కార్పోరేషన్ సేకరించిన అధిక పరిమాణం గల నిత్యావసర సరుకులు గిడ్డంగులలో పాడయిన స్థితిలో ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి, అందుకు బాధ్యత గల వారిపై తీసుకొన్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన పర్యవేక్షణ, వినియోగదారు వ్యవహారాలు, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీమతి పరిటాల సునీత:

అ) అవునండీ.

ఆ) ఆరు జిల్లాలలో క్రింది నిల్వలు లభ్యంగా వున్నాయి.

| | | | |
|---|---|---|---|
| (i) | మిర్చిపౌడరు | : | 94.90 మెట్రిక్ టన్నులు |
| (ii) | చింతపండు | : | 81.20 మెట్రిక్ టన్నులు |
| (iii) | పసుపు | : | 37.10 మెట్రిక్ టన్నులు |

పై నిల్వలలో 23 మెట్రిక్ టన్నుల మిర్చి పౌడరు, 47.70 మెట్రిక్ టన్నుల చింతపండు, 1.10 మెట్రిక్ టన్నుల పసుపు విక్రయం కోసం వేలం పాట ప్రక్రియను పూర్తి చేయడమయిందని, కాగా మిగిలిన 36 మెట్రిక్ టన్నుల మిర్చిపౌడరు, 33.5 మెట్రిక్ టన్నుల చింతపండు నిల్వలు కాలదోషం పట్టినవిగాను, వినియోగానికి పనికి రాకుండాను వున్నాయి.

క్రింది కారణాల వల్ల పై నిల్వలను విక్రయించలేకపోవడం జరిగింది.

(1) 2013 మే, 2013 జూన్ నెలల కోసం తొమ్మిది (9) నిత్యావసర సరుకులన్నింటి కోసం అమ్మహస్తం పథకం క్రింద కార్డుదారులందరికి ప్రభుత్వం కేటాయింపు చేసింది. మిర్చి పౌడరు, చింతపండు, పసుపుకు సంబంధించి 2013 మే, 2013 జూన్ నెలలో కార్డుదారులలో 60 శాతం మందికి పౌర సరఫరాల కార్పోరేషన్ సరుకులను సేకరించి సిద్ధంగా ఉంచింది.

(2) అయితే, మిర్చిపౌడరు, చింతపండు, పసుపు వంటి సరుకుల కోసం స్పందన తక్కువ ఉంది. ప్రజా పంపిణీ విధానం క్రింద ఈ సరుకులను పంపిణీ చేయలేకపోవడమయింది.

(3) పై సరుకుల నిల్వలను వినియోగించుకోవడానికి కార్పోరేషన్ చొరవ తీసుకుని అంతర్ జిల్లా రవాణాను చేపట్టింది.

(4) డిఎం వేలంపాటను ఆహ్వానించడమయింది. అయితే, స్పందన చాలా తక్కువగా ఉంది.

(5) ఏమైనప్పటికీ, కార్పోరేషన్ 95.75 మెట్రిక్ టన్నుల మిర్చిపౌడరు, 1.86 మెట్రిక్ టన్నుల పసుపును విక్రయించింది. 23 మెట్రిక్ టన్నుల మిర్చి పౌడరు, 47.7 టన్నుల చింతపండు, 1.1 మెట్రిక్ టన్నుల పసుపు కోసం వేలంపాట ఖరారు దశలో ఉంది.

(6) మిగిలిన 33.5 మెట్రిక్ టన్నుల పరిమాణం గల పసుపును వేలంపాట వేయడమవుతున్నది.

ప్రభుత్వం 2013-2014 సంవత్సరంలో ప్రధాన కార్యక్రమంగా అమ్మహస్తం కార్యక్రమాన్ని చేపట్టి నిల్వలను జిల్లాలలో సిద్ధంగా ఉంచింది. అయితే, జిల్లా యంత్రాంగం మంచి చర్యలను తీసుకొన్నప్పటికీ మిర్చి పౌడరు, చింతపండు, పసుపు వంటి కొన్ని సరుకులకు డిమాండు చాలా తక్కువగా ఉంది. పై వాస్తవాల దృష్ట్యా ఏ వ్యక్తిపైన నిర్దిష్టంగా బాధ్యతను నిర్ణయించలేదు.

ఉ.10.10

శ్రీ బి.చంగల్ రాయుడు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, మొట్టమొదటిసారిగా మంత్రివర్యులు సునీతగారిని కంగ్రాట్యులేట్ చేస్తున్నాను. ఎందుకంటే మంత్రిగారు జిల్లాకు వచ్చి రెవ్యూ మీటింగ్ పెట్టి అక్కడ నిల్వ ఉన్న స్టాక్ నంతటిని బయట పెట్టి మీరు అమ్మని దానికి మీరే బాధ్యులు. మీ దగ్గరనే దానికి సరిపడా డబ్బును వసూలు చేస్తామని ధైర్యంగా ఒక మాటను చెప్పారు. ఇది చాలా మంచి మాట. ఆ మాదిరిగానే మంత్రులందరూ అన్ని జిల్లాలను సందర్శిస్తే ఇంకా కొన్ని బయటపడతాయి కాబట్టి ఆ విధంగా చేయాలని నేను కోరుతున్నాను.

(హర్షధ్వానాలు)

రెండవది, ఈ నిల్వలకు సంబంధించి సంబంధిత అధికారుల మీద ఏమి చర్యలు తీసుకుంటున్నారని అడిగాను. అమ్మహస్తం పథకాన్ని ఈ ప్రభుత్వం కొనసాగిస్తుందా? లేదా? ఇది ప్రజలకు ఉపయోగపడుతుందని ఈ ప్రభుత్వానికి అనిపిస్తే 9 రకాల వస్తువులను ఇచ్చే అమ్మహస్తం పథకాన్ని కొనసాగించండి. ఈ అమ్మ హస్తం పథకాన్ని కొనసాగిస్తే 9 రకాల నిత్యావసర వస్తువులు పేద ప్రజలకు అందుబాటులో ఉండే అవకాశం ఉంటుంది. మరొక అంశం, దీనికి బదులు ఇంకొక పేరు పెట్టి ఇంకా ఎక్కువ రకాలను కూడా సరఫరా చేయవచ్చు.

అమ్మా, మీ ప్రభుత్వానికి, మీకు మంచి పేరు వచ్చే నాలుగు మాటలు చెబుతాను. స్టాకిస్టు నుండి సేల్స్ గోడౌన్‌కు వచ్చే లోపల నేరుగా ఉత్పత్తిదారులతో ప్రభుత్వం టైఅప్ చేసుకొని చౌక దుకాణాల డీలర్స్ ద్వారా అమ్మించగలిగితే 20 శాతం ఆదా అవుతుంది. సబ్బులు, టీపొడి మొదలైన 20 రకాల వస్తువులను సెకండ్ ప్లేస్‌లో అమ్మే విధంగా ఆనాటి ప్రభుత్వం అమలుచేయాలని అనుకుంది కాని అనుకోని పరిస్థితిల వల్ల ఇంప్లిమెంట్ చేయలేకపోయింది. ఈ

స్టాక్ consume అయ్యే దానికి ఒక సూచన చేస్తాను. మీ ప్రక్కనే హ్యూమన్ రిసోర్స్ మంత్రి గారు కూడా ఉన్నారు. వారి దగ్గర చాలా గురుకుల పాఠశాలలున్నాయి. సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ ఉన్నాయి. వారి పిల్లల కోసం ఉప్పు, పప్పు, కారం, చింతపండు మొదలైనవి కొంటున్నారు. మీరు ఈ వస్తువులను వారికి ఇచ్చి వారి ద్వారా ఆ డబ్బును తీకుకునే ప్రయత్నం చేయండి. మీ డిపోల గురించి నాకంటే మీకు (మంత్రి గారికి) ఎక్కువగా తెలిసిపోయింది కాబట్టి ప్రభుత్వం ఏ రేటుకైతే కొన్నాదో ఆ రేటుకే ఇచ్చే విధంగా అవి తినడానికి ఉపయోగపడతాయి అని అనుకుంటే ఆ సరుకులను వాళ్లకు ట్రాన్స్‌ఫర్ చేసి వాళ్ల దగ్గర డబ్బులు తీసుకునే ప్రయత్నం మీరు చేయవలసి ఉంటుంది. ఒకవేళ అవి తినడానికి ఉపయోగపడకపోతే వాటిని ఎవరికి ఇవ్వకుండా ఎక్కడో ఒక చోటికి తీసుకెళ్లి తగలపెట్టడానికి చర్యలు తీసుకోండి.

అధ్యక్షా, గల్ఫ్ దేశాలలో కుకూస్ అనే రొట్టెను పేద వాళ్లకు ఇస్తారు. వాటిని ఇచ్చేందుకు మూడు రోజుల సమయాన్ని పెట్టి వాటన్నింటిని సూపర్ మార్కెట్లలో పెడతారు. మూడు రోజుల తరువాత మిగిలిన వాటిని తీసుకెళ్లి సముద్రంలో 12 కిలోమీటర్ల దూరానా చేపలకు ఉపయోగపడతాయని అక్కడ పారవేస్తారు. కాబట్టి తినదగ్గవి అయితే మీరు వాటిని సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లకు ఇవ్వండి. తినడానికి ఉపయోగపడవని అనుకుంటే ఎక్కడికైనా తీసుకెళ్లి తగలపెట్టాలని కోరుకుంటున్నాను. దీనికి బాధ్యులైన అధికారుల మీద కూడా ఎక్కడనో ఒక చోట వేటు పడకపోతే భవిష్యత్తులో ఇబ్బంది వస్తుందని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, నాణ్యత కలిగన నిత్యావసర వస్తువులను ప్రజలకు ఇవ్వాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వం ఈ అమ్మ హస్తం పథకాన్ని ప్రారంభించింది. అయితే, కొన్ని కారణాల వల్ల ఆ గిడ్డంగులలో ఉన్న కండిషన్ల వల్ల కాని, అక్కడున్నవంటి అధికారుల యొక్క నిర్లిప్తత వల్ల కాని, నిర్లక్ష్యం వల్ల కాని ఇటువంటివి జరిగాయి. ఆరు జిల్లాలలో మిర్చి, పసుపు, చింతపండు మొదలైనవి పనికిరాని పరిస్థితిలో ఉన్నాయని తెలిపారు. నేను మీ ద్వారా మంత్రి గారిని అడిగేది ఏమిటంటే.. ఆ ఆరు జిల్లాలు ఏవి? ప్రత్యేకంగా ఎందుకు అడుగుతున్నానంటే.. ఆ ఆరు జిల్లాలు కోస్తాంధ్ర ప్రాంతానికి చెందినవైతే అక్కడ వాతావరణ పరిస్థితులు డిఫరెంట్‌గా ఉంటాయి. అక్కడ తేమ ఎక్కువగా ఉంటుంది కాబట్టి చింతపండు లాంటి వస్తువులు త్వరగా పాడైపోవడానికి అవకాశం ఉంటుంది కాబట్టి దాని మీద కొంచెం శ్రద్ధ తీసుకోవాలి. ఈ విధంగా అధికారులు శ్రద్ధ వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి వస్తువుల నాణ్యత కోల్పోయేటట్లు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం చేకూర్చిన అధికారుల మీద ఏ విధమైన చర్యలు తీసుకున్నారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీమతి పరిటాల సునీతః అధ్యక్షా, సభ్యులు అడిగినట్లుగా గత ప్రభుత్వం అమ్మ హస్తం పథకం క్రింద చౌక దుకాణాల ద్వారా 9 రకాల నిత్యావసర వస్తువులను అందజేసే పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ 9 వస్తువులలో ఏమేమి ఇవ్వాలనే దాని గురించి కనీసం ప్రజలను అడిగి ఏది సరఫరా చేస్తే బాగా ఇష్టపడి తీసుకుంటారని తెలుసుకొని పెట్టి ఉంటే ఈరోజు మనకు ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు.

అధ్యక్షా, నేను కూడా పల్లెలో ఉంటాను కాబట్టి నాకు కూడా తెలుసు. చింతపండు, పసుపు, కారం అనేవి ప్రతి ఇంట్లోను 6 నెలలకు సరిపడా ఉంటాయి. ఎంతసేపూ కమీషన్లు రావాలనే

ఆలోచనతో గత ప్రభుత్వం ఆలోచన చేయకుండా ఈ 9 రకాల వస్తువులను సరఫరా చేసే విధంగా పథకాన్ని అమలులోకి తీసుకువచ్చింది. ఇది చాలా బాధాకరం. గౌరవ సభ్యులు చంగల్‌రాయుడు అన్నగారు చెప్పినట్లు.. నేను కడప జిల్లాకు వెళ్లి రెవ్యూ మీటింగ్ పెట్టినప్పుడు సరుకులు ఏమి ఉన్నాయి, ఏమి లేవు అని అడిగితే దాదాపు 18 నెలల నుండి చింతపండు, పసుపు, కారం గిడ్డంగులలోనే ఉండిపోయాయని జిల్లా పౌర సరఫరా అధికారులు చెప్పడం జరిగింది. నేను గోడౌన్‌కు వెళ్లి అక్కడున్న కారంపొడి ప్యాకెట్‌ను ఓపెన్ చేసి వాసన చూస్తే కనీసం ఒక తుమ్ము కూడా రాలేదు. అంటే అంత అధ్వాన్నంగా కారంపొడి ఉంది. మిరపకాయలను బయట దంచుతున్నారంటేనే ఆ ఘాటుకు ఎక్కువ తుమ్ములు వస్తాయి. ఒక్క తుమ్ము కూడా రాలేదు. ఆ రకంగా మిరపపొడి నిల్వ ఉంది. అక్కడున్న చింతపండును కూడా పరిశీలించాను. అవి బయట ఎక్కడైనా, ఎవరికైనా ఇవ్వడానికి కూడా పనికివచ్చేటట్లుగా కూడా లేవు. వాటి టైం అయిపోయింది. వీటిని వాడుకోకుండా, వేలం వేయకుండా బయటపడేయలేము. కాని, వీటిని వేలం ద్వారా బయట తక్కువ ధరకు అమ్మితే వాటిని వాడటం వల్ల ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. ఫ్రీగా ఇచ్చినా కూడా ఎవరూ తీసుకోరు. అలా ఇవ్వడం కూడా కరెక్ట్ కాదు. ఫ్రీగా ఇచ్చారని ప్రజలు తీసుకుంటే మాత్రం ఇబ్బందులు పడతారని భావించి ఏమి చేయాలనే దాని మీద సంబంధిత అధికారులతో రెవ్యూ కూడా చేయడం జరిగింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి బాధ్యులైన అధికారుల మీద తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీమతి పి. శమంతకమణి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, గౌరవ సభ్యులు చంగల్ రాయుడు గారు అడిగిన ప్రశ్న చాలా ముఖ్యమైంది. ఎందుకంటే.. నిజ జీవితంలో మహిళలకు సంబంధించిన ఈ సరుకులు చాలా అవసరం. ఆనాటి ప్రభుత్వం అమ్మ హస్తం పథకాన్ని ప్రవేశపెట్టినప్పుడు చూస్తే ఆరోజు 'రాజు వెడలె సభకు' అన్న రీతిలో రాష్ట్ర వ్యాప్తంగా గొప్ప సభలు పెట్టారు. ఒక్కొక్క సంచి సైజ్ చాలా పెద్దదిగా ఉన్నా దానిలో ఉన్న సరుకులు ఇంత కూడా లేవు. క్వాంటిటీ చాలా తక్కువ. తీరా ఆ వస్తువులలో చింతపండును చూస్తే దారాలతో, విత్తనాలతో తొక్కలు, తొక్కలుగా ఉంది. కారంపొడి ప్యాకెట్ విప్పితే తుమ్ము కూడా రాలేదని ఇప్పుడే మంత్రిగారు చెప్పారు. వాటిని బ్రాండెడ్ కంపెనీల నుండి తీసుకువచ్చారు. పైన ఉన్న కవర్ మటుకు జిగేల్ మని మెరుస్తోంది. లోపల ఉన్న కారంపొడిని చూస్తే తుమ్ములు కూడా రావు. గత ప్రభుత్వం కమీషన్లకు పోయిందో, మరి దేనికి పోయిందో మాకు అవసరం లేదు. ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న డ్వాక్రా గ్రూపుల ద్వారా వీటిల్లో కొన్ని వస్తువులను తయారు చేయించి ఇచ్చినట్లయితే మహిళలకు ఉపాధి కల్పించినట్లవుతుంది. కారంపొడి, పసుపు పొడి వంటి మిగతా పొడులు ఏవైనా డ్వాక్రా గ్రూపుల ద్వారా తయారైన వాటిని సరఫరా చేయడానికి మంత్రి గారు ఏమైనా చర్యలు తీసుకుంటారా అని మీ ద్వారా అడుగుతున్నాను.

ఉ.10.20

శ్రీ వెంకట సతీష్ కుమార్‌రెడ్డి సింగారెడ్డి (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఇటీవల మంత్రి గారి కడప జిల్లా పర్యటన సందర్భంగా ఇవన్నీ బయటపడ్డాయి. మంత్రిగారితోపాటు మేమందరము కూడా అక్కడ ఉన్నాము. మంత్రిగారు రెవ్యూ చేసేటప్పుడు చింతపండు, పసుపు, కారంపొడి మొదలైనవి పెద్ద మొత్తంలో నిరుపయోగంగా ఉన్నాయనే విషయం బయటకు వచ్చింది. అప్పటికప్పుడే తక్షణం గోడౌన్‌ను విజిట్ చేసి అవి ఏ స్థితిలో ఉన్నాయని చూడాలని మంత్రి గారు నిర్ణయం తీసుకోవడంతో మేమందరమూ కూడా ఆ గోడౌన్‌కు వెళ్లడం జరిగింది. ముఖ్యంగా,

ప్రజలకు వాటి అవసరం లేక అవి నిల్వ ఉండడం లేదు. కేవలం అవి ఉపయోగానికి ప్రయోజనకరంగా లేని కారణంగా lack of quality వల్ల అవి నిల్వ ఉండిపోయాయి. చింతపండు అయితే గిన్నెలు తోముకోవడానికి కూడా పనికిరాదు. అంత హీన స్థితిలో ఉంది. మామూలుగా కారంపొడి ఎక్కడైనా ఎర్రగా ఉంటుంది. కాని, అక్కడున్న కారంపొడి మటుకు బ్రౌన్ కలర్‌లో కాఫీ పొడిలాగా ఉన్న స్థితిని ఆరోజు మేము చూశాం. పసుపు కూడా అదే విధంగా పాడైపోయి ఉంది. సివిల్ సప్లయిస్ వాళ్ల నాణ్యతా లోపంగా ఉన్న వాటిని ప్రొక్యూర్ చేయడం వల్ల ఇదంతా జరిగింది. ఈ ఆర్డర్స్‌ను తీసుకున్న వాళ్లను, సరఫరా చేసిన వాళ్లను, క్వాలిటీ కంట్రోల్‌కు సంబంధించి ఎవరైతే ఉన్నారో వారి మీద ఏమైనా చర్యలు తీసుకుంటారా? సంబంధిత వ్యక్తుల మీద చర్యలు తీసుకోకపోతే ప్రజా పంపిణీ వ్యవస్థ అంతా ఇదే రకంగా దారుణంగా తయారవుతుంది. ఇప్పుడు మనం ఎవరిని ఉపేక్షించినా భవిష్యత్తులో చాలా సమస్యలు వస్తాయి. ప్రజలకు సంబంధించిన సరుకుల సరఫరా విషయంలో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చి కమీషన్లకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకుండా ఉంటే అది తప్పుడు సంకేతమవుతుంది. ఇది నూటికి నూరు పాళ్లు గత ప్రభుత్వంలో జరిగినటువంటి అవినీతి. అవినీతికి పాల్పడిన అధికారులెవరైనా వారిపై చర్యలు తీసుకోకుండా ఉంటే ఇటువంటి సంఘటనలు పునరావృతమయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి వారి మీద గట్టి చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. వారి మీద చర్యలు చేపట్టడానికి ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు ః అధ్యక్షా, అమ్మ హస్తం పథకంలో ఉన్నటువంటి 9 వస్తువులలో ఈ మూడు వస్తువులు చెడిపోయేటటువంటి నేపథ్యంలో 9 వస్తువులకు బదులు 6 వస్తువులను ఇచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏమైనా పెట్టుకుందా? లేదా ఆ 9 వస్తువులను కొనసాగించి నాణ్యమైన వస్తువులను సేకరించి సరఫరా చేస్తారా అనే విషయానికి మంత్రి గారు సమాధానం చెప్పాలి.

రెండవది, చింతపండు, పసుపు, మిర్చి వంటివి దీర్ఘ కాలం చెడిపోకుండా ఉండే దానికి కొన్ని ఏర్పాట్లు ఉన్నాయి. కారంలో ఉప్పు కలిపితే అది ఎన్ని రోజులైనా చెడిపోకుండా ఉండే అవకాశం ఉంది. పసుపును కాని, చింతపండును కాని నిల్వ ఉంచే ప్రత్యామ్నాయ మార్గాలున్నాయి. అలాగే, డ్వాక్రా గ్రూపులు లేదా మహిళలకు సంబంధించిన స్మాల్ స్కేల్ ఇండస్ట్రియలిస్ట్‌ల దగ్గర నుండి వీటిని నాణ్యమైన పద్ధతులలో తీసుకోవడానికి ఏమైనా ప్రత్యేకించి ఆలోచనలు చేస్తున్నారా? చివరిగా, పౌర సరఫరాల శాఖకు సంబంధించి అన్ని గోడౌన్లలో పనిచేసే హమాలీలకు ఇచ్చే వేతనాల పెంపుదలను గత ప్రభుత్వం ఆమోదించడం జరిగింది. దానిని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుంది. ఆంధ్రా ప్రభుత్వంలో దాని గురించి ఇంకా మంత్రి గారి దగ్గర పెండింగ్‌లో ఉందనే సమాచారం ఉంది. దానిని ఆంధ్రా ప్రాంత హమాలీలకు కూడా వర్తింపచేసి వారికి న్యాయం చేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (శాసనసభ నియోజకవర్గం)ః అధ్యక్షా, కల్తీ జరిగిందని అంటున్నారు. కల్తీ జరిగినట్లు వాటిని వెరిఫై చేస్తే స్పష్టంగాతెలిసింది ఏమిటంటే.. కారంపొడిలో రంపపుపొడి కలుపుతున్న విషయం మంత్రి గారి దృష్టికి వచ్చిందా? పసుపు పొడిలో తవుడు కలుపుతున్న మాట వాస్తవమేనా? ఇవన్నీ పరీక్షిస్తే తెలుస్తూనే ఉన్నాయి. వేటిలో ఏమేమి కలుపుతున్నారు. కల్తీ వల్ల ప్రజలకు హానీ కలుగుతుంది. కేవలం డబ్బు నష్టపోవడమే కాకుండా ఆరోగ్యం పాడవుతుంది. నాణ్యత లేకపోవడం మీద ఏమేమి కలుపుతున్నారో చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి పరిటాల సునీతః అధ్యక్షా, సభ్యులందరూ చెప్పినట్లు.. 9 రకాల వస్తువులలో 3 రకాల వస్తువులను ఇవ్వడం లేదు. చింతపండు, పసుపు, కారం కూడా స్టాకు ఉంది. ప్రజలు కూడా వాటిని ఎవరూ తీసుకోవడం లేదు. దీని గురించి కూడా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వస్తాము.

మిస్టర్ ఛైర్మన్: ఏమి చర్యలు తీసుకుంటారని సభ్యులు అడుగుతున్నారు.

శ్రీమతి పరిటాల సునీతః అధ్యక్షా, ఈ 9 సరుకులలో ఏమి ఇస్తే బాగుంటుందని ప్రజల నుండి అభిప్రాయాలను మేము తీసుకుంటున్నాము. సభ్యులు చెప్పినట్లు.. వీటన్నింటికి బాధ్యులైన అధికారుల విషయమై ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది. ఈ మూడు వస్తువులకు బదులు వేరే మూడు వస్తువులు ఏమి ఇస్తే బాగుంటుందని మేము కూడా ఆలోచన చేస్తున్నాము.

మిస్టర్ ఛైర్మన్ ః ఈ విషయమై మీరే చర్యలు తీసుకోవచ్చు. అధికారులతో కూర్చొని బాధ్యులైన వారిపై మీరే చర్యలు తీసుకోవచ్చు.

శ్రీమతి పరిటాల సునీతః అధ్యక్షా, 9 రకాలున్నాయి. ఈ 9 రకాలలో మూడు, నాలుగు రకాలను తగ్గించాలంటే వాటిని మార్చి, పథకం పేరు కూడా మార్చాలి కాబట్టి మేము ఆలోచన చేస్తున్నాము. ఇది పాలసీ డెసిషన్ కాబట్టి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నాము. హమాలీల విషయమై కూడా పరిశీలిస్తున్నాము.

మిస్టర్ ఛైర్మన్ ః రామచంద్రయ్య గారూ.. ఈ ఒక్క ప్రశ్నతోనే ప్రొద్దంతా గడచిపోతుంది.

SRI C. RAMACHANDRAIAH: Yes, Sir. She has answered very exhaustively. You may proceed with the next question.

MR. CHAIRMAN: That is what I am telling. Members must go by Rules. Some times, Ramachandraiah comes to my help.

SRI VENKATA SATISH KUMAR REDDY SINGAREDDY: Always Sir, not some times.

MR. CHAIRMAN: That is your grievance.

SRI C. RAMACHANDRIAH: Sir, I have to ensure the smooth functioning of the House.

MR. CHAIRMAN: That is the role of the opposition.

SRI C. RAMACHANDRAIAH: Unfortunately, it is not being recognised.

SMT. PAMIDI SAMANTHAKAMANI: No, no. It is always recognised.

## ప్రైవేటు పాఠశాలలచే అధిక మొత్తంలో ఫీజు వసూలు

ప్రశ్న నెం. 7468 (43)
శ్రీ మెట్టు గోవింద రెడ్డి, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి, ప్రాథమిక విద్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అత్యధిక ఫీజులను వసూలు చేస్తున్నాయా?

ఆ) ఈ పాఠశాలల్లో ఆట స్థలం, మరుగుదొడ్లు, త్రాగునీరు, విద్యుత్తు, బల్లలు వంటి ప్రాథమిక సౌకర్యాలు లేని విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి మరియు విద్యా(ఎస్.ఇ.పి.ఎస్)శాఖ (శ్రీ గంటా శ్రీనివాసరావు):

అ) అవునండీ. గతంలోనే ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. తదనుసారంగా, రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలలలో ఫీజు నమూనాను నిర్ణయిస్తూ 06-08-2009 తేదీగల విద్యా శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం. 91లో ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. 2009వ సంవత్సరం, రిట్ పిటీషన్ నెం. 18783లో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు జి.ఓ.ను హైకోర్టులో సవాలు చేశఆయి. ప్రభుత్వ జి.ఓ.కు వ్యతిరేకంగా గౌరవ హైకోర్టు ఆదేశఆలు జారీ చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గౌరవ భారత సుప్రీంకోర్టులో 2011వ బ్యాచ్ ఎస్ఎల్పి నెం.7132ని దాఖలు చేసింది. సదరు అంశం భారత సుప్రీంకోర్టులో పెండింగులో ఉంది.

2009, విద్యా హక్కు చట్టం చేయడం ద్వారా ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు విధానాన్ని నిర్ణయిస్తూ 30-07-2010 తేదీగల పాఠశాల విద్యా శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.42ను ప్రభుత్వం జారీ చేసింది. దీనిని 2010 బ్యాచ్ రిట్ పిటీషన్ నెం.31931లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో సవాలు చేయడమయింది. జి.ఓ.ఎంఎస్ అమలును గౌరవ హైకోర్టు నిలుపుదల చేసింది.

దీని ఫలితంగా, 01-01-1994 తేదీగల విద్యాశాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.1 ప్రకారం జారీ చేసిన నియమావళి అమలులో ఉన్నది. 18వ నియమం ప్రకారం, ఫీజు విధానాన్ని నిర్ణయించడం కోసం ప్రామాణికాన్ని ప్రభుత్వం కల్పిస్తూ, సంస్థకు అనుబంధంగా ఉన్న పాలకమండలి ఫీజు నిర్ణయించే సాధికారకత కలిగి ఉన్నదని 18(2) నియమంలో పేర్కొనడమయింది.

ఆ) అవునండీ. కొత్త ప్రైవేటు పాఠశాలల అనుమతి లేదా గుర్తింపు కోసం నెరవేర్చనున్న షరతులను 01-01-1994 తేదీగల విద్యా శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.1లో జారీ చేసిన 1993, ఆంధ్రప్రదేశ్ విద్యా సంస్థల ప్రైవేటు యాజమాన్యాల క్రింద పాఠశాలల ఏర్పాటు, గుర్తింపు, పరిపాలన, నిర్వహణ, నియమావళి నిర్దేశిస్తుంది. ఈ నియమావళి ప్రకారం యాజమాన్యాలు అవసరమైన ఆటస్థలం, త్రాగునీరు, మరుగుదొడ్లు మరియు ఇతర మౌలిక సౌకర్యాలను కల్పించాలి.

తనిఖీ విధానాన్ని పటిష్టపరచడానికి సదరు నియమావళికి కొన్ని సవరణలు చేస్తూ 11-05-2006 తేదీగల విద్యా శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.41ను ప్రభుత్వం జారీ చేసింది. ఈ సౌకర్యాలన్నింటిని కల్పిస్తూ ప్రైవేటు యాజమాన్యాలు ప్రమాణపత్ర పూర్వక సాక్ష్యాలు దాఖలు చేసే వరకు ప్రైవేటు పాఠశాలలకు అనుమతి ఇవ్వబడదు. అంతేగాక, గుర్తింపును పునరుద్ధరించే సమయంలో ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించడమవుతుంది.

గుర్తింపును పునరుద్ధరించే సమయంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతున్నది. ఏదైనా అతిక్రమణను గమనిస్తే, 01-01-1994 తేదీ గల విద్యా శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.1లో జారీ చేసిన నియమావళిలోని 11వ నియమం ప్రకారం పాఠశాల గుర్తింపును రద్దు చేయవచ్చు.

ఉ.10.30

శ్రీ మెట్టు గోవిందరెడ్డి (స్థానికసంస్థలు, అనంతపురం): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు మన రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు గాను రూ.12,500కోట్లు కేటాయించారు. వాటిని సద్వినియోగపరచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరుతున్నాను. ప్రైవేటు పాఠశాలలు కొన్ని 5 అంతస్తుల భవనాలలో ఉంటే, కొన్ని రేకుల షెడ్లలోనూ, కొన్నిచోట్ల కేవలం చెట్లు ఆలంబనగా ఉంటున్నాయి. 5 అంతస్తుల భవనాలలో ఉండే కాన్వెంటు పిల్లలు బ్యాగులు మోసుకుంటూ వెళ్లాలంటే చాలా కష్టం. వాటికి ఏ విధంగా పర్మిషన్ ఇస్తున్నారో మాకు అర్థం కావడం లేదు. ఫీజుల భారం కూడా ఎక్కువగా ఉంటోంది. ఫీజులు ఎక్కువగా ఉన్నప్పటికీ మా పిల్లలు కాన్వెంటులో చదువుతున్నారంటే గొప్పగా భావించే వారున్నారు. చిరుద్యోగులు ఫీజుల భారం మోయలేకపోతున్నారు. తద్వారా లంచగొండితనం కూడా పెరిగే అవకాశం ఏర్పడుతుంది. చాలా పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కూడా ఉండడం లేదు. పిల్లలు కూర్చోవడానికి తరగతి గదులలో బెంచీలు లేవు, మరుగుదొడ్లు లేవు. చాలా అధ్వాన్న పరిస్థితులలో ఉన్నాయి. వీటిపై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు కూడా తప్పనిసరిగా అన్ని పాఠశాలల్లో మరుగుదొడ్లు ఉండాలని చెప్పారు. కాబట్టి, ప్రభుత్వం దీనిపై సరైన విధివిధానాలు రూపొందించి ప్రతి పాఠశాలలోనూ తప్పనిసరిగా మరుగుదొడ్లు, విద్యుత్తు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించవలసిందిగా కోరుతున్నాను. విద్యాహక్కు చట్టం ద్వారా ప్రతి ఒక్కరికి విద్యను అందించేందుకు సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు : అధ్యక్షా, సోదరులు శ్రీ మెట్టు గోవిందరెడ్డిగారు చెప్పినట్లు మా ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నమాట వాస్తవమే. గతంలో ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత శాఖలతో ఉన్న విద్యాశాఖ ఆయా విభాగాలమధ్య సమన్వయం లేకపోవడం కారణంగా విద్యాపరమైన స్టేటస్ కొంత దెబ్బతిన్నది. అందువల్ల గౌరవ ముఖ్యమంత్రిగారు మానవవనరుల అభివృద్ధి శాఖ అనే ఒక కొత్త పోర్ట్‌ఫోలియోను ఏర్పాటు చేశారు. మన రాష్ట్రంలో ఇటువంటి శాఖ ఇంతకుముందు లేదు. కేంద్రంలో ఈ శాఖ ఉన్నది కానీ, రాష్ట్రంలో ఇదే మొదటిసారి. ఈ రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా చేయాలన్న ఉద్దేశ్యంతో ఈ విధంగా చేయడం జరిగింది. సభ్యులు శ్రీ గోవిందరెడ్డి గారు చెప్పినట్లు బడ్జెట్‌లో కూడా ఈ శాఖకు ఎక్కువ మొత్తాన్ని మంజూరు చేశారు. ప్రభుత్వం ప్రయారిటీగా పెట్టుకున్న శాఖలలో విద్యాశాఖ కూడా ఒకటి. అందుకనే, ఈ ప్రభుత్వం ఏర్పడగానే మొట్టమొదటగా ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమం అయిన "బడిపిలుస్తోంది రా" అనే

కార్యక్రమాన్ని అనంతపురం జిల్లాలో ఏర్పాటుచేయడమైనది. 13 జిల్లాలలో కూడా ఒక పండగవాతావరణంలో ఈ కార్యక్రమాన్ని చేస్తున్నాము. మా ప్రభుత్వం యొక్క ప్రధాన మోటో ఏమిటంటే – ప్రభుత్వ పాఠశాలల యొక్క ప్రమాణాలను పెంచడం, ఫాకల్టీ, మౌలిక వసతులను కల్పించడం, డ్రాపౌట్స్ ఉన్న పిల్లలను మళ్లీ పాఠశాలలకు వచ్చేలా చేయడం, మధ్యాహ్నభోజన పథకంలో నాణ్యతను పాటించడం వంటివాటిని మా అజెండాలో పెట్టుకుని బడిపిలుస్తోంది కార్యక్రమాన్ని టేకప్ చేశాము. వీటికి సంబంధించిన ఫలితాలు కూడా పాజిటివ్‌గానే వచ్చాయి. ఈ పథకాన్ని కంటిన్యూ చేస్తాము. అంతేగాకుండా, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల గురించి, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది. పాఠశాలల భవనాలు, త్రాగునీరు, మరుగుదొడ్లు మొదలైనవాటికోసం ప్రభుత్వం దాదాపు రూ.1600కోట్లు ఖర్చు పెడుతుంది. ఆ నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో తగిన మౌలిక సదుపాయాలు కల్పించే ఏర్పాట్లు చేస్తున్నాము. వాటితోబాటు బాలికలకు మరుగుదొడ్ల విషయమై పలుమార్లు గౌరవసభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు, మొదటి ప్రాధాన్యతగా ప్రభుత్వం వాటిమీద దృష్టిని కేంద్రీకరిస్తుంది. వాటితోపాటు ఫర్నీచర్, విద్యుత్తు, మొదలైనవి కూడా ఏర్పాటు చేస్తాము.

ఇక ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి గౌరవ సభ్యులకు కొన్ని విషయాలు తెలియజేయాలనుకుంటున్నాను. ముఖ్యంగా పాఠశాలల్లో ఫీజును ఎలా కలెక్ట్ చేయాలి, ఎంత కలెక్టు చేయాలి, దానిమీద ఎవరు మానిటర్ చేయాలనేది ముఖ్యమైన అంశం. ప్రైవేటు పాఠశాలల్లో మరుగుదొడ్లు, ఆట స్థలాలు, పార్కింగ్ స్థలం మొదలైనవన్నీ ఉన్నాయా, లేవా అనేది పరిశీలించడం కూడా ప్రధానమైనది. మొదటగా 1994లో ఇచ్చిన జీ.ఓ. నెం. 1 ప్రకారం ఫీజు స్ట్రక్చర్ అనేది కళాశాల యాజమాన్యం నిర్ణయిస్తుంది. ఇది కరెక్టు కాదని చెప్పి, దానిని ఏ రకంగా చేయాలనే దానికోసం 2009లో జీ.వో. నెం. 376 ప్రకారం ఐదుగురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీలో కలెక్టర్ హైదరాబాదు, కమీషనరేట్ ఆఫ్ ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్, అడిషనల్ సెక్రటరీ లా డిపార్టుమెంట్, కమీషనర్ స్కూల్ ఎడ్యుకేషన్, నారాయణ రెడ్డి అని వరంగల్ కరస్పాండెంట్ వీరందరూ కలిపి కమిటీ ద్వారా రెకమెండ్ చేస్తే, ఆ కమిటీ ఫీజులు ఎలా ఉండాలి, అనే వాటికి సంబంధించి జీ.వో. నెం. 91ను ప్రభుత్వం 2009లో ఇష్యూ చేసింది. దీని ప్రకారం అప్లికేషన్ ఫీజు వంద రూపాయలు దాటరాదు, అలాగే, రిజిస్ట్రేషన్ ఫీజు రూ.500 దాటరాదు, తిరిగి చెల్లించే కాషన్ డిపాజిట్ రూ.5,000 దాటరాదు, ట్యూషన్ ఫీజు కూడా మూడు వాయిదాలలో తక్కువ కాకుండా కట్టించుకోవాలి. జిల్లా కలెక్టర్లు వారి యొక్క నామినీ జాయింట్ కలెక్టర్ హోదాకి తక్కువ కాకుండా ఉండే వాళ్లు డి.ఇ.ఓ., డిస్ట్రిక్ట్ అడల్ట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లతో కూడిన డిస్ట్రిక్ట్ బి రెగ్యులరైజేషన్ కమీషన్ అనేది ఫీజు స్ట్రక్చర్‌ను నిర్ణయిస్తుందని ఆ రోజున జీ.వో. ద్వారా ఇవ్వడం జరిగింది. దీనిపై స్కూల్ మేనేజ్‌మెంట్ వారు ఛాలెంజ్ చేస్తూ కోర్టుకు వెళ్లారు. హైకోర్టు దీనిని డిస్పోజ్ చేస్తే, ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఛాలెంజ్ చేసింది. ప్రస్తుతం ఆ కేసు కోర్టులో పెండింగులో ఉంది. దీని ప్రకారం మీకు వివరాలు కావాలంటే, ఏఏ పాఠశాలల్లో ఎంతెంత ఫీజు వసూలు చేశారు అనే వివరాలు చెప్పమంటే చెబుతాను. దాంతోపాటు మౌలిక సదుపాయాలకు సంబంధించి చాలా స్పష్టంగా దాదాపు 13 కండిషన్లు ఉన్నాయి. అందులో టేబుల్స్, బల్లలు, క్వాలిఫైడ్ స్టాఫ్, లాబ్, గ్రంథాలయం, కంప్యూటర్ గది, త్రాగునీరు, ఆట స్థలం, ఫస్ట్ ఎయిడ్ కిట్స్, బాల్కనీ గ్రిల్స్, ఫైర్ సేఫ్టీ, ఆర్‌టిఐ సర్టిఫికేట్ ఉన్నదా, లేదా అనే మొదలైన అంశాలనన్నింటికి సంబంధించి షరతులను పెట్టడం జరిగింది. ఇక్కడ సమస్య ఏం వస్తోందంటే, పై అంశాలన్ని అమలు చేయాలంటే, వీటికి సంబంధించి సుప్రీంకోర్టులో ఛాలెంజ్ చేస్తున్నారు. ఈ రకంగా ఏఏ మౌలిక సదుపాయాలు లేవో, ఆ

పాఠశాలల మీద ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుందామనే ఉద్దేశ్యంతో, ఇప్పటికే ఉషోదయ ఇంగ్లీషు మీడియం కాన్వెంట్ స్కూలు కాకినాడ, తూ.గోదావరి జిల్లాలో చర్యలు తీసుకుని, ఆ పాఠశాల గుర్తింపును రద్దు చేయడం జరిగింది. దానితో పాటు వికాస్ ఇంగ్లీషు మీడియం స్కూల్ గుర్తింపును కూడా రద్దు చేస్తే, వారు కోర్టు డైరెక్షన్ తీసుకుని, తిరిగి పాఠశాలను ప్రారంభించారు. కాబట్టి, ప్రభుత్వం ఇవన్నీ చేద్దామన్నా, కోర్టుల ద్వారా పెండింగు ఉన్నాయి కాబట్టి, మేము ఆయా శాఖల ద్వారా సుప్రీంకోర్టులోను, హైకోర్టులో పెండింగులో ఉన్న కేసులను త్వరగా డిస్పోజ్ చేసే విధంగా తగు చర్యలు తీసుకుంటాము. ఈ ప్రభుత్వం తప్పకుండా నాణ్యత గల విద్యను అందించేందుకు కృతనిశ్చయంతో ఉంది. ఆవిధంగా అందించేందుకు తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ఉపాధ్యాయ నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు మరియు చిత్తూరు)ః అధ్యక్షా, గతంలో కూడా ఈ అంశంపై పలు చర్చలు జరిగాయి. గతంలోనే సుప్రీంకోర్టులో కేసులు ఉన్నందువలన ఏం చేయలేకపోతున్నామనే సమాధానం వచ్చింది. అప్పుడు తమిళనాడు రాష్ట్రంలో వీటి గురించి తీసుకున్న నిర్ణయాలపై మేము పరిశీలన చేసి, అక్కడ కొన్ని ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోవడమనేది జరిగిందని చెప్పాము. దానిని అప్పుడు పరిశీలిస్తామని చెప్పారు. ఇప్పుడు కొంచెం దయయుంచి తమిళనాడు రాష్ట్రంలో ప్రైవేటు ఎడ్యుకేషన్‌కు సంబంధించి వారు ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నారో చూసినట్లయితే, అవి మనకు కొంత ఉపయోగకరంగా ఉంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ మధ్య ఒక ప్రైవేటు ఏజన్సీ వారు ప్రైవేటు స్కూళ్ళకి సంబంధించినంతవరకూ ప్రైవేటు పాఠశాలల ఫీజులను ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎంత వరకూ భరిస్తున్నారనే దానిపై ఒక సర్వే చేశారు. పాఠశాల విద్యకు, జూనియర్ కళాశాలలకు సంబంధించి దాదాపు రూ.౮,౮౬౩కోట్లు ప్రజల నుంచి ఖర్చవుతోందని ఆ సర్వేలో పేర్కొనడం జరిగింది. శ్రీమతి జయతి ఘోష్ ఆధ్వర్యంలో రైతుల ఆత్మహత్యల మీద ఒక కమిటీని వేసినప్పుడు, ఆవిడ ఆంధ్రప్రదేశ్‌లో తిరిగి, రైతుల ఆత్మహత్యలకు ఒక ప్రధానమైన కారణం వ్యవసాయ ఋణాలు కారణమైతే, వారి పిల్లల చదువు భారం కూడా ఇంకొక కారణమని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి ఒక పాలసీని తీసుకురావలసిన అవసరం ఉన్నది. విద్యాహక్కు చట్టం తీసుకువచ్చినప్పుడు కూడా అనేక లిటిగేషన్లు వచ్చాయి. కానీ, గట్టిగా నిలబడిన తరువాత అవన్నీ పక్కకు వెళ్లిపోయాయి.

ఉ.10.40

అదే విధంగా, గ్రేడింగ్ ఇవ్వడానికి కూడా ఒక ఆలోచన వచ్చింది. ఏ పాఠశాలకు ఏ గ్రేడ్ అనే దానిని బట్టి తల్లిదండ్రులే 'ఏ' గ్రేడ్ అయితే ఇంత ఫీజు, 'డి' గ్రేడ్ అయితే ఇంత ఫీజు అని అర్థం చేసుకుని ఫీజులు చెల్లించడానికి, వారికి వారే ఒక rationalityలోకి వెళ్తారనేది కూడా ఒక సందర్భంలో చర్చకు వచ్చింది. ఈ అంశాన్ని కూడా పరిశీలించండి.

ప్రయివేటు పాఠశాలలకు అదనంగా పడే భారాల గురించి కూడా మీరు ఆలోచించాలి. ఉదాహరణకు, ఒకసారి ఫైర్ సర్టిఫికెట్‌ను తెచ్చుకుంటే, ప్రతి సంవత్సరం ఆ ఫైర్ సర్టిఫికెట్‌ను రెన్యువల్ చేసుకోవాలి. రూ. 10 వేలు దానికి ఫీజు, అదనంగా రూ. 15 వేలు ఖర్చు కలిపి మొత్తం రూ. 25 వేలు ఒక చిన్న పాఠశాల కూడా భరించవలసిన పరిస్థితి ఉంది. ఇవన్నీ కూడా ఆలోచించవలసిన విషయాలు. కాబట్టి, స్పష్టంగా ప్రయివేటు పాఠశాలల ఫీజు విషయంలో

నియంత్రణ చేసి, కొన్ని విధి విధానాలను అమలుచేయకపోతే తీవ్రమైన దోపిడీకి గురవడమే కాకుండా ఒక అరాచకాన్ని కూడా విద్యారంగంలోకి తేవడానికి దోహదపడుతుంది. మంచి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మీరు చాలా సీరియస్ విషయాలను కూడా బడ్జెట్‌లో పొందుపరిచారు. దానికి మేము ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము. ఈ విషయంలో మీరు ఒక చక్కని పాలసీని తీసుకువచ్చి కఠినమైన నిర్ణయం తీసుకోండి. అదే సందర్భంలో ప్రభుత్వ పాఠశాలల విషయంలో కూడా సీరియస్‌గా చర్చించండి.

డా. బచల పుల్లయ్య (ఉపాధ్యాయ నియోజకవర్గం, కడప, అనంతపురం మరియు కర్నూలు): అధ్యక్షా, మంత్రిగారు ఏవిధమైన నిర్ణయాలు తీసుకుంటున్నారో చాలా స్పష్టంగా చెప్పారు, చాలా సంతోషం. అయితే, ఇప్పటికీ గుర్తింపు లేని పాఠశాలలు చాలా ఉన్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. అటువంటి గుర్తింపు లేని పాఠశాలలు ఇప్పటికీ రాష్ట్రంలో ఉన్నాయా అని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. ఉంటే, వాటిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో తెలియజేయవలసిందిగా నేను మంత్రిగారిని తమరిద్వారా కోరుతున్నాను.

చాలా కార్పోరేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు సరైన కండిషన్‌లో లేని బస్సులను నడుపుతున్నారు. ఈ మధ్యకాలంలో పాఠశాల బస్సులు అనేక ప్రమాదాలకు గురికావడం, చిన్నపిల్లలు చనిపోయిన సంఘటనలు కూడా మనం చూడడం జరిగింది. సరైన కండిషన్‌లో లేని బస్సులపై, వ్యాన్లపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయవలసిందిగా తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సి.రామచంద్రయ్య (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, నేను ఒక honest సూచనను ప్రభుత్వానికి ఇవ్వబోతున్నాను. ప్రభుత్వం గుడ్ ఫెయిత్‌తో నెం. 42 అని ఒక ఆర్డర్‌ను జారీచేసింది. It has been stayed. సంబంధిత మేనేజ్‌మెంట్ కోర్టుకు వెళ్లి ఆ ఆర్డరుపై స్టే తెచ్చింది. దానికోసం సుప్రీంకోర్టులో దాదాపు మూడున్నర సంవత్సరాల నుంచి ఫైట్ చేస్తున్నారు. నేను ఎందుకు చెబుతున్నానంటే, ప్రభుత్వాన్ని రిప్రజెంట్ చేసే అడ్వకేట్లు ఎవరైతే ఉన్నారో వారందరూ ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా పొలిటికల్‌గా నియమింపబడినవారు. వీళ్లకు అంత క్యాలిబర్ లేకున్నా నాలుగు ఓట్లకోసం రికమెండ్ చేయడం జరుగుతోంది. ఇక్కడ పెనాల్టీ చెల్లిస్తున్నాము. దీని గురించి ఇరిగేషన్ మరియు ఇతర శాఖల్లో కూడా చాలా అనుభవాలున్నాయి. మన అడ్వకేట్లు ప్రాపర్‌గా రిప్రజెంట్ చేయకపోవడం వల్ల ఆయకట్టు కూడా దెబ్బతిన్న సందర్భాలున్నాయని నిపుణులు కూడా చెబుతున్నారు. కాబట్టి, ఈ అంశం ఆయన శాఖకు సంబంధం లేకపోయినా ప్రభుత్వ లాయర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామక ప్రక్రియ విధానాన్ని మార్చే ప్రయత్నం చేయాలని తమరిద్వారా నేను కోరుతున్నాను. ప్రభుత్వం తరపున పనిచేసే అడ్వకేట్లు సమర్థవంతంగా పనిచేయాలి, ఎవరితో కుమ్మక్కు అవకూడదు. ప్రయివేటు యాజమాన్యాలు లక్షలు సంపాదిస్తాయి. వారు చాలా తేలికగా మేనేజ్ చేస్తారు. Here, I am not questioning the character of every Advocate who is being appointed by the Government. మెజారిటీ కేసులు ఆవిధంగా ఉండడం నేను చూశాను.

సభ్యులు శ్రీ బచల పుల్లయ్యగారు చెప్పినట్లు, ఈ మధ్య చాలా పాఠశాలలకు చెందిన బస్సులు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగితే, రవాణా శాఖ అప్పటికప్పుడు హడావిడిగా రెయిడ్ చేసి ఒకటి లేదా రెండు వాహనాలను సీజ్ చేయడం జరుగుతోంది. దాని తర్వాత అంతా మామూలే. అందువల్ల ఇటువంటి ప్రమాదాలను అరికట్టడానికి రవాణాశాఖ సమన్వయంతో ఏ విధంగా చేస్తారనేది కూడా చెప్పాలి.

శ్రీ గంటా శ్రీనివాసరావు: అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు శ్రీ రామచంద్రయ్యగారు, సభ్యులు శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంగారు, శ్రీ బచల పుల్లయ్యగారు కొన్ని అనుబంధ ప్రశ్నలను సభలో లేవనెత్తడం జరిగింది. ముఖ్యంగా, న్యాయశాఖ అంశంలో, శ్రీ రామచంద్రయ్యగారు చెప్పిన విషయం వాస్తవం. ఈ మధ్య కాలంలోనే ఎమ్.సెట్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చిన్న వివాదం తలెత్తిన సందర్భంలో వారు చెప్పినట్లుగా మాకు కూడా అనుమానం వచ్చి ఆ కేసు విషయంలో ఒక మంచి అడ్వకేట్‌ను నియమించడం జరిగింది. ఆ అడ్వకేట్ చాలా చాకచక్యంగా కోర్టులో వాదనలు వినిపించడం వల్ల ఆ కేసులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవంతం కావడం జరిగింది. వారు చెప్పినట్లు, హైకోర్టు మరియు సుప్రీంకోర్టులో మూడు సంవత్సరాలకు పైగా కేసులు పెండింగ్‌లో ఉంటే, సంబంధిత శాఖాధికారులతో నిన్ననే మాట్లాడి ఆ కేసులన్నింటినీ వెంటనే ఫాలో అప్ చేయాలని చాలా సీరియస్‌గా వారికి చెప్పడం జరిగింది.

పాఠశాలలకు గ్రేడింగ్ ఇవ్వాలని, బస్సుల కండిషన్ మొదలైన అంశాల గురించి సభ్యులు సలహాలిచ్చారు. గౌరవసభ్యులు చెప్పిన వాటిలో ఒక మంచి సలహా, తమిళనాడు ప్రభుత్వంలో విద్యాశాఖ బాగా పనిచేస్తోందని చెప్పారు. తమిళనాడు రాష్ట్రంలో ఎడ్యుకేషన్ సిస్టమ్‌ను స్టడీ చేయడం కోసం ఇంతకుముందే రాష్ట్రప్రభుత్వం ఒక కమిటీని నియమించడం జరిగింది. నేను కూడా ఆ కమిటీతోపాటు తమిళనాడును సందర్శించి, వారి వద్ద విద్యారంగంలో ఉన్న మంచి పథకాలను మనరాష్ట్రంలో కూడా అమలు చేయడానికి తప్పకుండా ప్రయత్నిస్తాము.

ఈ మధ్యనే మెదక్ జిల్లాలో రైల్వే ట్రాక్‌పై పాఠశాల బస్సు ప్రమాదానికి గురైన వెంటనే అన్ని జిల్లాల రవాణా శాఖాధికారులతో మేము మాట్లాడడం జరిగింది. ఈ ఆక్సిడెంట్ బస్సు డ్రైవర్ సెల్‌ఫోన్‌లో మాట్లాడుతుండగా ప్రమాదం జరిగిందని చెప్పారు. బస్సు డ్రైవర్లు లైసెన్సును కలిగి ఉన్నారా, మద్యం సేవించి బస్సులను నడుపుతున్నారా, అన్ని పాఠశాల బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఉన్నాయా, లేదా అనే విషయాలను సంబంధిత రవాణాశాఖాధికారులతో మాట్లాడడం జరిగింది. ఒక స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించి, ఎవరైనా రూల్స్‌ను పాటించకపోయినట్లయితే, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా ఆ అధికారులను ఆదేశించడం జరిగింది. ఎన్నిసార్లు చెప్పినా, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు చాలా పకడ్బందీగా చేస్తున్నారు, మళ్లీ ఆ తర్వాత మామూలుగానే అయిపోతుంది. అందువల్లనే, కంటిన్యూగా ఏదైనా ఒక టాస్క్‌ఫోర్స్ వంటిది పెట్టి వాహనాలు కండిషన్‌ను మానిటర్ చేయడం కోసం తగిన చర్యలు తీసుకుంటాము.

పాఠశాలలకు సంబంధించి ఒక గ్రేడింగ్ విధానాన్ని తీసుకురావడం కోసం అనుభవజ్ఞులైన సభ్యులు, మేధావులతో ఒక ఎక్స్‌పెర్ట్ కమిటీని నియమించి విద్యారంగంలో ఏ విధంగా సంస్కరణలు తీసుకురావాలి, ఏ విధంగా నాణ్యమైన విద్యను అందించాలనే విషయంలో తగిన చర్యలు తీసుకుంటాము. గుర్తింపు లేని పాఠశాలలు కోసం జిల్లా విద్యాధికారులతో తనిఖీలు చేయించి వాటిని మూసివేయడం జరుగుతోంది. ఇంకా ఏవైనా గుర్తింపు లేని పాఠశాలలుంటే వాటిపై ఖచ్చితంగా తగిన చర్యలు తీసుకుంటాము.

ఉ.10.50

## బాలలకు ఉచిత విద్య

ప్రశ్న నెం. 7323 (44)

సర్వశ్రీ ఆదిరెడ్డి అప్పారావు, మహమ్మద్ జానీ, బి. చెంగల్ రాయుడు, ఎం.ఎల్.సిలు.

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కె.జి నుంచి పి.జి వరుకు ఉచిత విద్యను అందించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా ;

ఆ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?.

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు):

అ& ఆ) 2009 విద్యాహక్కు చట్టం అమలులో భాగంగా 2010 సంవత్సరం నుండి సర్వశిక్షా అభియాన్ కార్యక్రమం క్రింద 1వ తరగతి నుండి 8వ తరగతి చదువుతున్న 6 నుండి 14 సంవత్సరాల వయో వర్గంలోని పిల్లలకు అంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే ఉచిత, నిర్భంద విద్యను సమకూరుస్తున్నది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 9వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కూడా ఉచిత విద్యను నమకూరుస్తున్నది. ఇంకనూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియేటు చదవుతున్న విద్యార్థులకు ఎటువంటి బోధనారుసుమును వసూలు చేయడం లేదు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నత విద్య కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా అమలు పరుస్తున్నది.

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, మేము చదువుకునే రోజుల నుంచి మంత్రిగారు పైన ఉదహరించిన పథకాలన్నీ ఉన్నాయి. ప్రాథమిక పాఠశాలకు వెళ్లాం, ఇంటర్మీయట్, పీజి విద్యను ఉచితంగానే చదివాం. కానీ, ప్రైవేటు పాఠశాలలు ఫీజులను అధికంగా దోచేస్తున్నాయి. కెజి నుంచి పిజి వరకు సరస్వతీ యజ్ఞం తీసుకొని దాని క్రింద ఉచిత విద్యను అందిస్తామని చంద్రబాబు నాయుడు గారు తను ఆరు నెలల పాదయాత్రలో చెప్పారు. సదరు సరస్వతీ యజ్ఞాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారు? కెజి నుంచి పిజి వరకు సరస్వతీ యజ్ఞం క్రింద ఉచిత విద్యను అందించే ప్రతిపాదన ప్రభుత్వానికేమైనా ఉందా? గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 10 నుంచి 15 వరకు ప్రాథమిక పాఠశాలలు మూసివేయబడ్డాయి. నిన్ననే నేను ఒక సమాచారాన్ని చదివాను. 4,67,000 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులలో, కేవలం 1,30,000 మంది విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ కళాశాలల్లో ఉన్నారు. కాబట్టి ఉచిత విద్యను ప్రైవేటు పాఠశాలలకు కూడా వర్తింప చేసే ప్రతిపాదన ఏమైనా ఉందా?

శ్రీ గాదె శ్రీనివాసులనాయుడు (ఉపాధ్యాయల నియోజవర్గం, శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్నం): అధ్యక్షా, ఈ మధ్య కాలంలో పాఠశాలల్లో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేస్తున్నామని చెపుతున్నారు. ఆ చట్టంలోనే విద్యార్థుల వద్ద ఎటువంటి ఫీజులు వసూలు

చేయకూడదని కూడా ఉంది. కనుక విద్యా హక్కు చట్టం క్రింద 6 నుండి 14 సంవత్సరాలలోపు విద్యార్థులకు ఉచిత విద్యను అందించే పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలకు కూడా వర్తింపు చేయడం వల్ల ప్రై వేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రణ చేసే అవకాశం ఉంది. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం కూడా సామాజిక బాధ్యత క్రింద ముందుకు రావడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా చేయడానికి ప్రభుత్వానికి ఏదైనా ప్రతిపాదన ఉంటే దాన్ని ఏ విధంగా అమలు చేస్తే బాగుంటుందనే విషయమై అందరం కలిసి ముందుకు వెళితే బాగుంటుందని వీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు : అధ్యక్షా, సభ్యులు శ్రీ బి. చెంగల్‌రాయుడు మరియు శ్రీ గాదె శ్రీనివాసుల నాయుడు గార్లు చెప్పిన అంశాలకు సంబంధించి, చంద్రబాబునాయుడు గారు పాద యాత్రలో చెప్పిన విషయాలు కానీయండి, ఎన్నికల ప్రణాళికలో చెప్పిన అంశాలను కానీయండి అన్ని తప్పకుండా అమలు చేస్తాం. ఈ రాష్ట్రంలో సరస్వతి యజ్ఞం చేయవలసిన అవసరం ఉంది. ఇంతకు ముందు నేను చెప్పినట్లుగా తప్పకుండా విద్యా వ్యవస్థలో ప్రాధాన్యతల ఆధారంగా సంస్కరణలు తేవలసిన అవసరం ఉంది. దాన్ని తప్పకుండా చేయాలి. ఏదైనా ఒక పని చేయడానికి కొంత ప్రాసెస్ అవసరమవుతుంది. ఈ ప్రభుత్వం వచ్చి కేవలం 80 రోజులైంది. కేవలం 80 రోజుల్లోనే అన్ని అద్భుతాలు జరుగుతాయని ఆశించడం కరెక్ట్ కాదు. చంద్రబాబునాయుడు గారు పాద యాత్రలో, ఎన్నికల ప్రణాళికలో చెప్పిన అంశాలను తప్పక అమలు చేస్తాం. In toto we are committed. Definitely, we will do it in course of time. ఆంధ్రప్రదేశ్ విద్యాపరంగా ఒక బెస్ట్ స్టేట్‌గా, ఒక నాలెడ్జ్ హబ్‌గా తప్పకుండా ఈ రాష్ట్ర తయారు కాబోతోంది. దానికి కావలసిన అన్ని సంస్కరణలు తీసుకొస్తాం. ముఖ్యంగా శాసన పరిషత్ సభ్యులు సిబ్బంది, మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పకప్పుడు ఇస్తున్నారు. ఇంకా దీనికి సంబంధించి వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్నాం. విద్యా వ్యవస్థ ఏవిధంగా ఉండాలి, ఏ విధంగా సంస్కరణలు తేవాలి అనే విషయాలలో మీ సూచనలు కావాలి. సదరు సూచనలు ప్రాముఖ్యత కలిగినవైతే తప్పకుండా వాటిని పరిగణనలోకి తీసుకుంటాం. అదే విధంగా దేశ వ్యాప్తంగా విద్యా రంగంలో మేధావులైన వారితో ఒక కమిటీని కూడా ఏర్పాటు చేయబోతున్నాం, మోరల్స్, ఎథిక్స్ కలిగిన నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది.

## రాజీవ్ విద్యా దీవెన పథకం

ప్రశ్న నెం.7456(45)
శ్రీ అంగర రామమోహన్ ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమం, సాధికారత, గిరిజన సంక్షేమం, సాధికారత శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) బడి మానివేసిన ఎస్సి, ఎస్సి విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రవేశపెట్టిన రాజీవ్ విద్యా దీవెన పథకం రాష్ట్రంలో సక్రమంగా అమలు జరగటం లేదనే విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

సాంఘిక సంక్షేమం, సాధికారత, గిరిజన సంక్షేమం, సాధికారత శాఖ మంత్రిగారు ( శ్రీ రావెల కిషోర్ బాబు):

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ అంగర రామమోహన్ (స్థానికసంస్థలు, పశ్చిమగోదావరి): అధ్యక్షా, రాజీవ్ విద్యా దీవెన పథకం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు సంబంధించినది. గత ప్రభుత్వ పథకాలుకు రాజీవ్, ఇందిర వంటి పేర్లు బాగానే పెట్టారు, కానీ పథకాల అమలును గాలికి వదిలేశారు. విద్యార్థులంతా సగంలో చదువు చాలించి నగరాలకు వెళ్లడం, దొంగతనాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం వల్ల సమాజానికి భారమవుతున్నది. వీరందరి కోసం పెట్టిన పథకం వల్ల ఏ విధమైన ప్రయోజనం చేకూరడం లేదు. మనకు స్వాతంత్ర్యం వచ్చి 67 సంవత్సరాలవుతున్నా విద్య 50 శాతం కూడా అందడంలేదంటే, చాలా బాధాకరం. కనుక ఈ పథకంలోని లోపాలను తొలగించి సక్రమంగా అమలయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, రాజీవ్ విద్యా దీవెన పథకం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు సంబంధించినది. గతంలో ఈ పథకం రాజకీయకులను దీవించే పథకంగా ఉంది, కానీ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు సంబంధించిన విద్యార్థులను దీవించే పథకంగా లేదు. ఎందుకంటే మారముల గ్రామాల్లో ఉన్న పాఠశాలలను గమనించినట్లయితే పరిస్థితి ఎంత దయనీయగా ఉందో ఇక్కడ ఉన్న సభ్యులందరూ ఆలోచన చేయాలని నేను కోరుకుంటున్నాను. అక్కడ ఉన్న పాఠశాలలు కేవలం సదరు గ్రామాల్లోని కామందుల పశువుల కొట్టాలుగా, ఎరువుల గొడౌన్లుగా ఉన్నాయి. విద్యార్థులకు సదరు పాఠశాలల్లో విద్యను బోధించే విధంగా లేవు.

ఉ 11.00

అదే ప్రాంగణంలో చెట్టుకింద పిల్లల్ని తీసుకెళ్ళి పెడ్తున్నారు. అక్కడ గాలీ, వాన ఏది వచ్చినా అక్కడే చదువుకోవల్సి వస్తోంది. ఈ రాజీవ్ విద్యా యోజన పథకంలో అప్పటి నాయకులేమైనా దీనిగురించి ఆలోచించారా? లేకపోతే ఎవరి ఆధ్వర్యంలో ఆ స్కూళ్ళు నడుస్తున్నాయో వారిమీద తగు చర్య తీసుకుని ఏ ఎస్.సి కులాలకు, తెగల వారికి కేటాయించారో ఆయొక్క స్కూళ్ళను అభివృద్ధి చేయడానికి ఏదైనా పథకం ఆలోచన చేశారా అని నేను అడుగుతున్నాను.

శ్రీ రావెల కిషోర్‌బాబు : అధ్యక్షా, ఈ పథకం మీద సభ్యులకు కొంత గందరగోళం ఉన్నట్లుంది. వాస్తవానికి ఇది కేంద్ర ప్రభుత్వ ఫండ్. 2012-13 సంవత్సరంలో డ్రాప్ అవుట్ రేట్స్‌ను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ పథకం రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చింది. దీనికి గత ప్రభుత్వం 'రాజీవ్ విద్యా దీవెన స్కీమ్' అని పేరు పెట్టింది. అయితే ఇది సరిగా అమలుకాలేదు. గత సంవత్సరం ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ అనే పథకం కింద డ్రాపవుట్ రేట్స్ తగ్గించడానికి రు.112.99 కోట్లను విడుదల చేసింది. ఈ రు.112.99 కోట్లలో గత సంవత్సరం 26,000 మంది విద్యార్థులకు రు.5.86 కోట్లను స్కాలర్‌షిప్స్‌గా ఇవ్వడం జరిగింది. డ్రాపవుట్ రేటు తగ్గించడానికి డే స్కాలర్స్‌కు నెలకు రు.150, హాస్టల్ వారికి రు.350 చొప్పున, దానితోపాటు పుస్తకాలకు అడ్‌హాక్ గ్రాంట్ నిమిత్తం నెలకు డే స్కాలర్స్‌కు రు.750, హాస్టల్ వారికి

రు.1000 అదనంగా ఇచ్చింది. అలాగే 2013-14 సంవత్సరంలో 98,088 విద్యార్థులకు రు.22.07 కోట్లను ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకం కింద అందించడం జరిగింది. ప్రస్తుతం రు.112 కోట్లలో రు.27 కోట్లు అందుబాటులో ఉంది. ఈ సంవత్సరం ఈ బేలన్స్ అమౌంట్ కూడా ఖర్చుపెట్టి డ్రాపవుట్స్‌ను తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇంతవరకూ నేను చెప్పింది ఎస్.సిలకు సంబంధించిన లెక్కలు.

ఇక ఎస్.టిల విషయానికి వస్తే గత సంవత్సరం రు.5 కోట్లను అందించాలని ప్రయత్నం చేశారు. అయితే అది ఫలించలేదు. ఈ సంవత్సరం ఈ ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకం కింద డ్రాపవుట్ రేట్స్‌ను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఈ నిధులను ఖర్చుపెట్టి డ్రాపవుట్ రేట్స్‌ను తగ్గిస్తాము. ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'బడి పిలుస్తోంది' కార్యక్రమం కూడా డ్రాపవుట్ రేట్స్‌ను తగ్గించడానికి చేస్తున్నటువంటి కార్యక్రమం. ఆ కార్యక్రమంతో కూడా ఈ ఫండ్స్‌ను అనుసంధానం చేసి డ్రాపవుట్ రేట్స్‌ను తగ్గిస్తాము.

శ్రీ పాలడుగు వెంకట్రావు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, నేను దాతలను పట్టుకుని సుమారు రు.5 కోట్లు వెచ్చించాను. బిల్డింగ్‌లు కట్టి, రు.50 లక్షల ల్యాండ్ కూడా ఇచ్చాము. కానీ మీరిచ్చిన దానిలో క్లారిటీ లేదు. ఇవన్నీ చూస్తే మీ అధికారులకు రాజీవ్ విద్యా దీవెన మిషన్ మీద ఏ మాత్రం ఇంట్రస్టు లేదనిపిస్తోంది. ఏదో చేద్దాములే అన్న ధోరణిలో వారున్నారే తప్ప కనీసం బల్లలు కూడా ఇవ్వలేదు. మళ్ళీ బయటినుంచి డబ్బులు వాడుతారు. దీనిగురించి ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని ఇది అట్టడుగున ఉన్న ప్రజలకు సంబంధించిన కార్యక్రమంగా పైకి తీసుకువస్తారా? లేకపోతే ఎంతసేపూ హైటెక్కు వ్యవహారంగా చూస్తారా? రాజీవ్ విద్యా దీవెన మిషన్ ద్వారా కాకుండా నేను పర్సనల్‌గా కృష్ణా జిల్లాలో చేసిన కార్యక్రమాన్ని కూడా పరిశీలించండి. ఈ పథకంలో మీరేమైనా మార్పు చేయడానికి అవకాశముందా? ఎలాగూ మీరు డబ్బులు లేవని చెప్తారు. నేను ఒకవైపు ఇక్కడ మాట్లాడుతుంటే మంత్రిగారు పట్టించుకోవడంలేదు.

శ్రీ రావెల కిషోర్‌బాబు : గత పది సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో అరాచకపాలన వచ్చింది.

SRI PALUDUGU VENKAT RAO: No, you are not expected to talk like that you talk about the present situation....

(అంతరాయం)

శ్రీ రావెల కిషోర్‌బాబు : వీటన్నింటినీ కూడా మేము సరిచేస్తున్నాము.

(అంతరాయం)

SRI RUDRA RAJU PADMA RAJU: It is unfortunate that a responsible person like a Minister speaking in a provocative manner. We are not expecting any provocative statements like that.

(Interruption)

MR CHAIRMAN: Please take your seats...

SRI PALADUGU VENKAT RAO: You can't let down us just like that....

(Interruption)

MR. CHAIRMAN: Padmaraju garu, please take your seat.

(Interruption)

SRI PALADUGU VENKATA RAO: First withdraw that word..........

(Interruption)

మిస్టర్ ఛైర్మన్ ః నేను తీసేశాను.

(అంతరాయం)

శ్రీమతి పి.శమంతకమణి ః వారు చేసిన పాపం మాకంటుతోంది.

(అంతరాయం)

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి ః గత సంవత్సరం చేసినటువంటి వైఫల్యాల గురించి ఈ ప్రభుత్వాన్ని అడగడమేమిటి?

(అంతరాయం)

MR CHAIRMAN: I have already removed.... It has not gone on record. I have removed it. Please sit down.

(Interruption)

శ్రీ రావెల కిషోర్ బాబు ః ఎస్.సి, ఎస్.టిలలో డ్రాపవుట్ రేట్స్‌ను తగ్గించడానికి 2012-13 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రు.112 కోట్లు గ్రాంట్ ఇచ్చింది. దానికి గత ప్రభుత్వం రాజీవ్ విద్యా దీవెన మిషన్ అని ఒక పేరు పెట్టింది. పేర్లయితే పెట్టారు కానీ పథకమైతే వైఫల్యమైంది. ఈ సంవత్సరం మా ప్రభుత్వం దానిని సరిచేసి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులేవైతే ఉన్నాయో వాటి నుండి ప్రతి రూపాయి కూడా దేనికైతే ఉద్దేశించబడ్డాయో దానికి ఖర్చు పెట్టడానికి మేము ప్రయత్నిస్తున్నాము. గౌరవ సభ్యులు ఏ ప్రశ్న అడిగినా గతంలో ప్రభుత్వం చేసినవి కూడా చెప్పాల్సిన అవసరముంది.

MR. CHAIRMAN: We will have a separate debate on this. We are concerned with the present issue. You answer the issue. I know your feelings. I know their feelings. Now, go into the subject, answer that point, then we will have. What is there! Nothing wrong. They need to be cool and you need to be cool.

శ్రీ రావెల కిషోర్ బాబు ః వ్యవస్థలన్నీ కూలిపోయాయి. వాటన్నింటినీ పునర్నిర్మించాలి. సమయం పడుతుంది. గట్టిగా పునాదులు వేస్తున్నాము. తప్పకుండా ఈ నిధులు వేటికైతే వచ్చాయో వాటికే ఉపయోగించి ఫలితాలు సాధిస్తాము.

ఉ.11.10

## పాలిటెక్నిక్ కళాశాలల్లో బోధనా సిబ్బంది

ప్రశ్న నెం.7261(46)
శ్రీ బి. చంగల్ రాయుడు, ఎమ్.ఎల్.సి.

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న ఒప్పందం ఉపాధ్యాయుల విషయంలో సీనియర్లను కొనసాగిస్తూ, జూనియర్లను తీసివేసే విధానాన్ని పాటిస్తున్నారా?
ఆ) అయినచో, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఈ విధానాన్నే పాటిస్తున్నారా?
ఇ) లేనట్లయితే, అందుకు గల కారణములేమి?

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు):

అ) అవునండి, కాంట్రాక్టు లెక్చరర్లకు మాత్రమే అనుసరించడమవుతున్నది.
అ) అవునండి.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

MR.CHAIRMAN: I am going with the listed names only.

శ్రీ బి. చంగల్ రాయుడుః అధ్యక్షా, ఈ విద్యాశాఖలో లీలలు ఎక్కువగా వుంటాయి. మంత్రి గారు అధ్యయనం చేయాలి. గౌరవనీయులైన శ్రీ రామిరెడ్డి గారు వేసిన ప్రశ్నకు నేను కమిటీ ఛైర్మె న్‌గా అధ్యయనం చేసి ఇచ్చిన రిపోర్టు కూడా మీకు సమర్పించాను. ఒక స్కూల్ లో ఇద్దరు ఉపాధ్యాయులుకు మంజూరు జరిగితే 52 మందికి అపాయింట్‌మెంట్ అర్డర్స్ ఇచ్చారు. ఆ 52 మంది కూడా చేరలేదు. ఒకళ్లు వస్తారని మరొకరు ఎవ్వరూ చేరలేదు. కాబట్టి ఎడ్యుకేషన్ విషయంలో మంత్రిగారు లోతుగా అధ్యయనం చేస్తారని, నాకున్న అనుభవం దృష్ట్యా, మంచి ఫలితాలు రావాలని కోరుకుంటున్నాను. మీకు ఎక్కువ నిధులు కూడా మంజూరయ్యాయి. You got highest quantum of money from the Government, for which I am congratulating you. ఇప్పుడు మొదటి, రెండు జోన్లలో Sir, it is pertaining to contract lecturers, no doubt about it. ఇక్కడ ఎ.పి.పి.ఎస్.సి ఉద్యోగాలను భర్తీ చేసింది. భర్తీ చేయగా మిగిలిన ఉద్యోగాలను కాంట్రాక్టు పద్ధతిలో నియమించడం జరుగుతుంది. కాంట్రాక్టు లెక్చరర్స్‌ని First come first serve or last come first go అనే దానితో, మీరు ఇచ్చిన జీ.వోలో last come first go అన్నారు. మాభాషలో it is first come first serve. ఏదైమైనప్పటకీ మన legislature భాషలో అర్థం ఒకటే కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకుని మీరు మొదటి, రెండు జోన్స్‌లో అమలుపరిచారు. అమలు పరిచినట్లు ప్రొసిడింగ్స్ నెంబర్ మా దగ్గర వుంది. శ్రీ వెంకటేశ్వరా యూనివర్సిటీ పరిధిలో ఇది జరగలేదు. జరిగినట్లు ఏవైనా ఆధారాలు వుంటే చెప్పండి. నేను నోరు మూసుకుని కూర్చుంటాను. ఇక్కడ ఏం జరిగిందంటే ఎ.పి.పి.ఎస్.సి భర్తీ చేసిన తరువాత 273 మంది కావాల్సి వుంటే 352 మంది పని చేస్తున్నారు. సీనియారిటీ తీసుకోలేదు. జూనియర్స్ తోనే

కంటిన్యూ చేయిస్తున్నారు. గవర్నర్ గారు ఇచ్చిన ఉత్తర్వులను సాకుగా చూపి అధికారులు దానిని నడుపుతున్నారు. ఆ ఆర్డర్ ఏమిటంటే, జీ.వో.ఎం.ఎస్.నెం. 84 ఆర్డర్స్‌లో గవర్నర్ గారు స్పష్టంగా చెప్పారు. "These orders do not confer any right on any functioning for continuance after bifurcation of the State on June 2nd, 2014." అంటే దీనితోనే ఆ ఆర్డర్స్ ముగిసిపోయాయి. మరొకటి జీ.వో. ఆర్.టి నెం. 286 వుంది సార్. దానిని 252 మంది జూనియర్స్‌తో మీరు కంటిన్యూ చేస్తున్నారు. కాంట్రాక్టు లెక్చరర్స్‌ని తీసుకునేది పిల్లలు చేరినప్పుడు, తిరిగి పిల్లలు వెళ్లిపోయేటప్పుడు అంటే పది నెలలకు తీసుకుంటారు.

మిస్టర్ ఛైర్మన్ః చెంగల్ రాయుడు గారు మీ సప్లమెంటరీ ఏమైనా వుంటే పెట్టండి.

శ్రీ బి. చంగల్ రాయుడుః సప్లిమెంటరీయే పెడుతున్నాను సార్, యస్ అన్నారు కాబట్టే నా ఆవేదన అంతా. నో అంటే నా ఆవేదన ఏమీ లేదు. కాబట్టి మీరు ప్రతి సంవత్సరం కాంట్రాక్టు లెక్చరర్ల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించాలి. దానిలో కొత్త వాళ్లు, పాతవాళ్లు వస్తారు. దాని కోసం ఒక కమిటీని పెట్టారు. అది జరగలేదు కాబట్టి జీ.వో. ఆర్.టి నెం. 286 ను తక్షణం రద్దుచేసి, ఇంకా 2013-14 అడ్మిషన్స్ జరగలేదు కాబట్టి జరిగినటువంటి అన్యాయాన్ని రెక్టిఫై చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః అవకాశం ఇస్తే ఏమి జరిగిందో చెప్పగలం సార్.

మిస్టర్ ఛైర్మన్ః ఇప్పటికే సమయం గం. 11.50 నిమిషాలు అయ్యింది, ఇంకా రెండు,మూడు ప్రశ్నలు చర్చించవలసివుంది.

శ్రీ గంటా శ్రీనివాసరావుః అధ్యక్షా, కమిటీ సభ్యులు ఇచ్చిన రిపోర్ట్ ఒకసారి ఆధ్యయనం చేస్తాము. మా వద్ద వున్న సమాచారం ప్రకారం last come first to go ప్రకారం అమలుపరిచాము. శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీలో కూడా మొత్తం no of…. 531. అలాగే ఎ.పి.పి.ఎస్.సి ద్వారా నియమించబడిన వారు 449. Number of contract lecturers appointed during 2013-14 is 531, APPSC candidates recruited 449, Balance contract lecturers to be available 82, actually available due to adjustment in other vacancies 242, number of contract lecturers actually displaced for want of vacancies 202. దీనిలో ఏదైనా డీవియేషన్ వుంటే చెప్పండి, తప్పకుండా పరిశీలిస్తాం. ప్రభుత్వం ఏదైనా జీ.వో ఇచ్చినప్పుడు దానిని డీవియెట్ చేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. దీని కన్నా మంచి సలహ ఇస్తే definitely we will look into it.

## ట్రౌమా కేర్ సెంటర్లు

ప్రశ్న నెం. 7447(48)
శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి. ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఎన్ఆర్‌హెచ్ఎం క్రింద రాష్ట్రంలో మంజూరు చేసిన ట్రూమా కేర్ సెంటర్ల వివరాలేమిటి?

ఆ) కృష్ణా జిల్లాలోని జగ్గయ్యపేట వద్ద ట్రూమా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఇ) అయితే, వాటి వివరాలేమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు (డా. కామినేని శ్రీనివాస్):

అ) లేదండి

ఆ) లేదండి

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె.వి.వి. సత్యనారాయణరాజు (ఉపాధ్యాయుల నియోజకవర్గం, తూర్పుగోదావరి మరియు పశ్చిమగోదావరి)ః అధ్యక్షా, దేశంలో రూరల్ హెల్త్ మిషన్ క్రింద రాష్ట్రంలో పది హాస్పిటల్స్ ప్రభుత్వ మరియు వైద్య విధాన పరిషత్తు అధ్వర్యంలో పనిచేస్తున్నాయి. అందులో 580 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వారికి దాదాపు 11 నెలలుగా జీతాలు రావడం లేదు. దానికి సంబంధించి 45 రోజులుగా వారు సమ్మె చేస్తున్నారు. రాజమండ్రిలో గత వారం గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ మంత్రి డా. కామినేని శ్రీనివాస్ గారు వచ్చినప్పుడు ఇచ్చిన హామీ మేరకు వేతనాలను వెంటనే ఇప్పించి, వారి సమ్మెను విర మింప చేస్తే, ప్రజలందరికీ కూడా ఉపయోగంగా వుంటుందని మంత్రిగారిని కోరుతున్నాను.

డా. కామినేని శ్రీనివాస్ః అధ్యక్షా, కార్యాచరణ క్రింద ఈ ట్రామా కేర్ సెంటర్లు స్థాపించలేదు. కాకపోతే ఈ దేశంలో అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి కేంద్రప్రభుత్వం సహాయంతో 13 ట్రామా కేర్ సెంటర్లను జాతీయ రహదారులైన NH 5 and 7 మీద స్థాపించారు. ఇవి శ్రీకాకుళం, టెక్కలి, విశాఖపట్టణం, తుని, రాజమండ్రి, ఏలూరు, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, నాయుడుపేట, కర్నూలు,పెనుగొండ మరియు అనంతపూర్ లలో స్థాపించారు. ఇందులో మూడు విభాగాలు అవి బిల్డింగ్, ఎక్విప్‌మెంట్, మరియు మాన్‌పవర్. వీటిలో 11 కట్టారు కాని రెండు మాత్రం పెండింగ్‌లో వున్నాయి. అవి పెనుగొండ మరియు నాయుడుపేట. ఇందులో ఆరు ఎపివివిఐపి, మరో ఆరు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ కింద వున్నాయి. పదకొండు నెలల నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్రప్రభుత్వానికి మధ్య కొన్ని ఆడిట్ అభ్యంతరాలు వుండుట వల్ల జీతాలు ఇవ్వలేదు. మొన్నే రెండు కోట్ల డెభై లక్షలు రిలీజ్ చేసి జీతాలు ఇవ్వడం జరిగింది. వాళ్ళ సమ్మె కూడా విరమించారు. అలాగే గౌరవ సభ్యులు అడిగిన ఫాలో అప్ యాక్షన్ కూడా స్విమ్స్ ఇనిస్టిట్యూట్‌ది కూడా మీరు అడిగారు అది కూడా కొత్తగా కట్టిన ఒక బిల్డింగు కూడా మెటర్నటీ హాస్పిటల్‌కి ఇవ్వడానికి కూడా నిర్ణయం తీసుకున్నాం. త్వరలోనే దానికి జీ.వో. ఇస్తాము.

శ్రీ బి. చంగల్ రాయుడు ః సార్, మంత్రిగారు వెంటనే స్పందించారు, వారికి ఈ సభ తరపున ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలుపుతున్నాము. ఈ 50 రోజుల గవర్నమెంటులో మంచి నిర్ణయం తీసుకున్నారు.

శ్రీ పి.జె. చంద్ర శేఖర రావు : ట్రామా కేర్ సెంటర్స్ యొక్క స్కీమ్ కేంద్రప్రభుత్వం గడువు పూర్తయిన నేపథ్యంలో వాటిని రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తుందా లేక ప్రత్యేకమైనటువంటి ఇతర ఏర్పాట్లు చేస్తోందా అన్న విషయాన్ని పరిశీలిస్తున్నారా?

డా. కామినేని శ్రీనివాస్ః ట్రామా కేర్ సెంటర్స్‌లో కొన్ని స్పెషలిస్టులు లేరు. అలా లేని దానిలో పిపిపి మోడలులో ఆలోచించి ఎవరికైనా పబ్లిక్, ప్రయివేటు పార్టనర్ షిప్‌లో ఇవ్వాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

ఉ.11.20

## గుంటూరులోని వ్యవసాయ మార్కెట్‌యార్డ్

ప్రశ్న నెం.7489 (49)
శ్రీమతి నన్నపనేని రాజకుమారి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) గుంటూరులో వ్యవసాయ మార్కెటు యార్డులో సంభవించిన అగ్ని ప్రమాదం విషయంలో నష్టపరిహారం చెల్లింపులో అనేక అవకతవకలు జరిగాయన్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఆ వివరాలేమిటి, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి ( శ్రీ పత్తిపాటి పుల్లారావు):

అ) అవునండీ.
ఆ) గుంటూరు జిల్లా కలెక్టరు మరియు ఇందు నిమిత్తం 39 మంది తహసీల్దారుల అధ్యక్షతన ఏర్పాటయిన రెవెన్యూ శాఖ మార్కెటు కమిటీల అధికారుల బృందం ద్వారా 8 జిల్లాలలోని 1677 మంది బాధిత రైతులకు రూ.11.06 కోట్ల నష్టపరిహారాన్ని పంపిణీ చేయడం జరిగింది. గుంటూరు జిల్లా, బొల్లపల్లి మండలంలోని రైతులకు రూ.54.48 లక్షల పంపిణీలో అవకతవకలకు సంబంధించి నివేదించబడింది. సంబంధిత తహసీల్దారు, ఇతర రెవిన్యూ అధికారులపై రెవెన్యూ శాఖ అవసరమైన క్రమశిక్షణ చర్యను తీసుకుంది. అంతేగాక, రెవెన్యూ రికవరీ చట్టంలోని నిబంధనల క్రింద రైతులకు అక్రమంగా పంపిణీ చేసిన మొత్తాన్ని రికవరీ చేయాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ రైతులు హైకోర్టును ఆశ్రయించి, ఈ రికవరీపై మధ్యంతరం ఉత్తరువులు పొందారు. ఈ విషయం గౌరవ హైకోర్టులో పెండింగులో ఉన్నది. దరిమిలా, ఈ విషయంలో 2013 లో ఒక ఫిర్యాదు అందింది. ప్రభుత్వ మార్కెటింగ్ శాఖ ఈ విషయంలో సవివరమైన విచారణను నిర్వహించడానికి రైతుబజార్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారిని నియమించింది. ఇది పురోగతిలో ఉంది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, 2008 మే 2 వ తారీకున ఈ సంఘటన జరిగింది. అంటే దాదాపుగా 6 సంవత్సరాలు కావొస్తోంది. ఈ గుంటూరు మార్కెట్ యార్డు ఆసియాలో కెల్లా అతి పెద్దది. లక్షలాది మంది రైతులు దాని మీద ఆధారపడి బ్రతికే పరిస్థితి.

ప్రపంచంలోనే మిర్చికి ఒక ప్రత్యేకత ఉంది. అందులో కూడా గుంటూరు జిల్లా మిర్చికి మరింత ప్రత్యేకత ఉందనే విషయం మనకందరికీ తెలుసు. మీక్కూడా తెలుసు. ఒక యార్డులో సన్న, చిన్న కారు రైతులే కాకుండా, కౌలు రైతుల దగ్గర నుండి ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టేది మిర్చి పొలాలకు. జనరల్‌గా పొగాకుకు పెడతారు. పొగాకు పంట వేయడం తగ్గిపోయిన తరువాత, మిర్చికి ఎక్కువ పెట్టుబడి పెడతారు. మిర్చిని కోసిన తరువాత, పేదవారు ఇళ్లలో పెట్టుకోలేక, వర్షానికి తడిసిపోయి, ఎండకు ఎండిపోతుందేమోనన్న ఉద్దేశంతో మిర్చి యార్డులోకి తీసుకువచ్చి పెట్టుకుంటారు. కమీషన్ వ్యాపారస్తులు వాళ్ల కమీషన్ తీసుకుని దీన్ని అమ్మిపెట్టడం చేస్తుంటారు. ఆ రోజు జరిగిన సంఘటనలో పుల్లారావు గారు గాని, మేం గానీ జిల్లాలోనే ఉన్నాము. చిలకలూరిపేట నుండి పుల్లారావు గారు వచ్చే వరకు, తెనాలి నుండి నేను, ఇంకొంతమంది వెళ్లే వరకు ఫైర్ ఇంజిన్లు మార్కెట్ యార్డుకు రాలేదు. చివరకు ప్రకాశం, గుంటూరు, బెజవాడల నుండి ఫైర్ ఇంజిన్లు సేకరించి అవి వచ్చే లోపు అక్కడున్న సరుకు మొత్తం తగులబడిపోయింది. అధ్యక్షా, ఇప్పుడు మంత్రి గారు చెప్పిన సమాధానం చూస్తే.. కొత్తగా ప్రభుత్వం వచ్చింది. మంత్రి గారు వచ్చి, వారికి తెలిసిన సమాచారాన్నిచ్చారు. కానీ, మాకైతే ఇది సంతృప్తికరంగా లేదు. ఎందుకనంటే, ఇక్కడ..

మిస్టర్ ఛైర్మన్ః సప్లిమెంటరీ అడగండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః సప్లిమెంటరీ కాదు అధ్యక్షా. ఒక మహిళగా మీరు చెంగల్‌రాయుడు గారికిచ్చిన టైంలో కొంచెమైనా మాకివ్వండి. మా మీద దయ చూపండి. మావంక చూడండి. ఎందుకంటే అధ్యక్షా, ఇది చాలా చాలా హృదయ విదారక దృశ్యం. మీరు చూడండి. 2008లో జరిగిందంటే ప్రస్తుతం 2014 సంవత్సరంలో ఉన్నాము. అంటే 6 సంవత్సరాలైపోయింది. ఈ లోపు ఎంత మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారనే గణాంకాలు కూడా ఇస్తాను. గవర్నమెంట్‌లో అంచనా కూడా తప్పుగా వేయడం జరిగింది. అందువల్ల కోట్ల రూపాయల్లో రైతులు ఎంత నష్టపోయారో మన మంత్రి గారు వివరంగా చెప్పాలి. ఎంత నష్టపరిహారం ఇచ్చారో కూడా చెప్పాలి. మరింత వివరంగా సమాధానం చెప్పాల్సిన అవసరం కూడా ఉంది. మీకీ విషయాలు ఎందుకు చెబుతున్నానంటే – అక్కడ మార్కెట్ యార్డులో సరుకు తగులబడేటప్పుడు రైతులంతా పల్లెటూళ్ల నుండి వచ్చి, కిందపడి జుట్టు పీక్కుంటూ, గుండెలు బాదుకుంటూ ఏడుస్తుంటే ఆ హృదయ విదారకమైన దృశ్యాన్ని మేము ఈనాటికీ మర్చిపోలేకపోతున్నాము. కానీ, వాళ్లకి ఏవిధమైన నష్టపరిహారం ఇవ్వకపోగా, అటు కొంతమంది అధికారులు, ఇటు కొంతమంది కమీషన్ వ్యాపారస్తులు గోల్‌మాల్ చేసి, దాదాపు రూ.5 కోట్లకు పైగా డబ్బుని, చెక్కుల రూపంలో రైతులకిచ్చి, మళ్లీ ఆ చెక్కులని చించివేసి, వాళ్లు స్వాహా చేశారనే సంగతి మీ దృష్టికి వచ్చింది కదా అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్ః ఎంక్వైరీ చేయిస్తామన్నారు కదా?

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అది కాదు అధ్యక్షా. ఇన్ని సంవత్సరాలు అయిపోయింది. ఎవరిది ఈ పాపం. పగలనక, ఎండనక, వాననక రక్తాన్ని చెమటగా మార్చి పంటలు పండించిన రైతులు, పెళ్లాం మెడలో పుస్తెలు మొదలుకుని నగలు తాకట్టు పెట్టుకున్న రైతులు, తినీ, తినక పొట్టమాడ్చుకుని ఉన్నటువంటి రైతులు వాళ్లు. హలమేపట్టి, పొలమే దున్ని, కలం పట్టడం చేతగాని హాలికునింట్లో చావులు చూశాను అని ఒకసారి రాసుకున్నాను. అధ్యక్షా, ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే– నేను కూడా ఒక రైతు బిడ్డగా మాట్లాడుతున్నాను. రాజకీయ నాయకురాలిగా

కాదు. మిర్చి అంటే ఏమిటి, ఆ మిర్చి పంట వేయడం వల్ల వచ్చే నష్టమేమిటో నాకు తెలుసు. ఒక్కోసారి బాగా రేటు ఉంటుంది. ఒక్కోసారి రేటు ఉండదు. సొంతం పడిపోతుంది. రైతులు ఎకరాకు రూ.25,000 నుండి రూ.50,000 వరకు పెట్టుబడి పెడతారు. కాబట్టి, ఇవాళ ప్రపంచంలో ప్రతిచోటా మిర్చి వాడకం ఎక్కువైన పరిస్థితులున్నప్పటికీ, పండించిన రైతుకు గిట్టుబాటు ధర రాక, అదే కాలిపోయినప్పుడు, నష్ట పరిహారం ఇవ్వకుండా వేధించినప్పుడు, వేధించడమే కాకుండా వచ్చింది కూడా స్వాహా చేసినప్పుడు, దాని గురించి పట్టించుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపైన ఉంది. కాబట్టి, ఆ రైతాంగం యొక్క సమస్యలను అప్పుడు కె.ఎస్. లక్షణరావు గారు, మేమందరం వెళ్లి ప్రత్యక్షంగా చూశాం.

MR.CHAIRMAN: It is already 11.30 AM.

శ్రీ మతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, ఇది చాలా బాధకరమైన సంఘటన. మర్చిపోయే సంఘటన కాదు. ఆ రైతాంగానికి ఇప్పటికైనా న్యాయం చేయండి. (మైకు కట్ చేయబడింది.)

మిస్టర్ ఛైర్మన్ః ఏం చెప్పాలండీ. ఉపన్యాసాలిస్తుంటే..... I am not allowing anybody.

MR.RUDRARAJU PADMA RAJU: Sir, kindly give me an opportunity. It is very important, çÜnly small supplement.

(INTERRUPTIONS)

MR.CHAIRMAN: I am not allowing anybody. ఇప్పటికే 11.30 అయ్యింది.

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావుః అధ్యక్షా, ఒక్క నిమిషం..

(INTERRUPTIONS)

MR.CHAIRMAN: I am not allowing anybody.

శ్రీ రుద్రరాజు పద్మరాజు ః జరిగింది చెబుతాము సార్. అక్కడ మిస్చీఫ్ జరిగింది.

శ్రీ బి. చంగల్ రాయుడుః అక్కడ మిస్చీఫ్ జరిగింది సార్. రైతులు సరుకును తగుల బెట్టలేదు. కరెంటు షాక్‌తో కాదు. కమీషన్ ఏజెంట్లు తగులబెట్టారు సార్.

శ్రీ రుద్రరాజు పద్మరాజుః గుంటూరు మార్కెట్ యార్డులో మిర్చి ఈ విధంగా ఎప్పుడూ తగులబడిపోతుంటుంది. దాని మీద వాచ్ అండ్ వార్డ్ గాని, విజిలెన్స్ గానీ లేకపోవడం వల్ల ఆ విధంగా జరుగుతుంది. అక్కడ కొంతమంది వ్యక్తులు ముందే మిర్చిని తరలించి, తరువాత ఇటువంటి కార్యక్రమాలు చేస్తారని పత్రికల్లో అనేకసార్లు చూశాము. దీనికి సంబంధించి తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. ఆరు గాలం కష్టించి పనిచేసి, రైతు కూడబెట్టుకున్నటువంటి పంటని అగ్నికి ఆహుతి చేసినటువంటి పరిస్థితిని ఖచ్చితంగా కంట్రోల్ చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, ఇది ఏ ప్రభుత్వంలో జరిగింది.

శ్రీ రుద్రరాజు పద్మరాజుః గవర్నమెంట్ ఏది ఉందనేది కాదు. Government is a continuous process. Whether we may be in the Government, or they may be in the Government.

MR.CHAIRMAN: Nothing will go on record. I am not allowing you. Please resume your seats. చాలా టైమిచ్చానమ్మా.. దయచేసి కూర్చోండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, వాళ్లు ఈ సభను తప్పుదోవ పట్టించాలనుకున్నప్పుడు, అవాస్తవాలు మాట్లాడుతున్నప్పుడు, మసిపూసి మారేడుకాయ చేయాలనుకుంటున్నప్పుడు మేం సమాధానం చెప్పకపోతే ఎట్లా? మేం మాట్లాడుతున్నదేమిటి, వాళ్లు మాట్లాడుతున్నదేమిటి?

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ః మంత్రి గారూ..

శ్రీ కె.ఎస్.లక్ష్మణ రావు (ఉపాధ్యాయుల నియోజకవర్గం, కృష్ణ మరియు గుంటూరు)ః అధ్యక్షా, ఒక్క నిమిషం.

మిస్టర్ ఛైర్మన్ః ఏం చెబుతారండీ?

శ్రీ కె.ఎస్.లక్ష్మణరావుః అధ్యక్షా, ఒక్క నిమిషం... వాస్తవంగా మంత్రి గారు రైతులకు రూ.11 కోట్ల మేర నష్ట పరిహారం చెల్లించారని చెప్పారు. ఇప్పటికీ ఆ రోజు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందక రైతులు అధికారుల చుట్టూ తిరుగుతూనే వున్నారు. అందుచేత అది రూ.11 కోట్లు కాదు. వాస్తవంగా రూ.80 కోట్లు నష్టం జరిగింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో మిగిలిన రైతులకు నష్టపరిహారం ఎప్పుడు చెల్లిస్తారు? ఇకముందు ఎప్పుడూ అగ్ని ప్రమాదాలు జరగకుండా మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? వాస్తవంగా వారు (సభ్యులు శ్రీ రుద్రరాజు పద్మరాజు, శ్రీ బి. చంగల్ రాయుడు) చెప్పినట్లు అక్కడ జరిగింది అగ్ని ప్రమాదం కాదు, అగ్గిపెట్టబడటం జరిగింది. అందువల్ల అక్కడ ఫైర్ ఇంజిన్లు ఏర్పాటు చేయడం గానీ, ఇతరత్రా ఏం చర్యలు తీసుకున్నారనేది సభకు తెలియజేయండి.

మిస్టర్ ఛైర్మన్ః ఎంక్వైరీ స్పీడప్ చేయండి. Please take up immediate measures also.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా... ఒక్క నిమిషం.

MR.CHAIRMAN: Rajakumari garu.. please resume your seat….

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, ప్రశ్న వేసింది మేము. ఎందుకు మమ్మల్ని అలా కోప్పడతారు.

మిస్టర్ ఛైర్మన్ః ఏం చెబుతారు. మంత్రి గారు సమాధానం చెబుతున్నారు...

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అది కాదు అధ్యక్షా. గుంటూరు జిల్లాలో ఒక రైతు బిడ్డగా నేను అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః మరి ఇంత లేట్‌గా అడుగుతున్నారు!

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః మధ్యలో నన్ను మాట్లాడనివ్వకుండా వాళ్లంతా అడ్డుతగులుతుంటే ఏం చేయమంటారు. వాళ్లనేం ఆపారు మీరు? వాళ్లకెందుకు మైకిచ్చారు, వాళ్లనెందుకు మాట్లాడనిచ్చారు? నేను మొట్టమొదటి నుండి అడుగుతున్నది అదే. ఆరు సంవత్సరాల నుండి ఇప్పటి వరకు నష్ట పరిహారం ఇవ్వకపోవడానికి కారణమేమిటి? నష్టాన్ని అంచనా వేయడంలో తప్పెందుకు జరిగింది? ఇన్సూరెన్స్ క్రింద రావాల్సిన డబ్బు రైతులకు రాకుండా తిన్న వారిపైన, కొంతమంది కమీషన్ వ్యాపారులపైన మీరు ఏవిధమైన చర్యలు తీసుకున్నారో చెప్పండి.

రెండవది, ఫైర్ ఇంజిన్లు అక్కడ లేవు. ఇప్పటికైనా వాటిని అక్కడ ఏర్పాటు చేశారా, లేదా? ఇతరత్రా సదుపాయాలు ఏర్పాటు చేశారా, లేదా? వాళ్లకి భద్రత కల్పించారా, లేదా? ఆ రైతులకు ఇప్పటికైనా నష్ట పరిహారం ఇవ్వడానికి అవకాశం ఉందా? లేదా, ఆ కేసులను కొట్టేశారా? అని అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః మంత్రి గారూ.. మీరు కూడా party wise, please sit with the Members and talk to them. రెండు రోజులు మనం ట్రైనింగ్ ఇచ్చాము. దాని తరువాత ఫాలో అప్ యాక్షన్ తీసుకోమని సీఎం గారికి చెప్పండి. I will tell to other floor leaders also. How to have discussion and how to have management of the Business in the House. దాని గురించి పార్టీవైజ్ మాట్లాడుకుని చేయండి. అందరూ తెలిసిన వాళ్లే కదా. దాంట్లో ఏముంది? అదంటే ప్రాబ్లం సీరియస్‌గా ఉంది. చాలా రోజుల నుండి పెండింగులో ఉంది. ఇంకొకళ్లు చెప్పినా, మరొకళ్లు చెప్పినా... మినిస్టర్ గారు ప్రత్యేకంగా అదే ప్రాంతం వారు కాబట్టి వారికి తెలుసు. So, Speed up the enquiry. Take expeditious action. రైతులకివ్వాల్సిన నష్టపరిహారాన్ని త్వరగా వారికి అందజేయండి. That is the direction from the Chair.

SRI. P. PULLARAO: O.K. Sir.

ఉ.11.30

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు ః గౌరవసభ్యులు శ్రీమతి నన్నపనేని రాజకుమారిగారు అడిగినట్లు తేదిః 5.5.2008న హైలెవల్ కమిటీని రాష్ట్రప్రభుత్వం నియమించడం జరిగింది. జిల్లా కలెక్టరు, జె.డి. మార్కెటింగ్, కమీషనర్, ఎస్.పి, అడిషనల్ డైరెక్టర్ ఫైర్ సర్వీసెస్ ఆ కమిటీలో ఉంటారు. గౌరవసభ్యులు చెప్పిన విషయాలను దృష్టిలో ఉంచుకుని వీలైనంత త్వరగా మేము విచారణ పూర్తిచేస్తాము. నష్టపరిహారం ఇంకా కొంత పెండింగ్ ఉన్నది. దానిని కూడా ఇవ్వడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

రెండవ విషయం ఏమిటంటే – ఈ కమిటీ నివేదికలో అగ్నిప్రమాదంపై వివరాలను సబ్మిట్ చేయడం జరిగింది. ఇందులో 2,863మంది రైతులు నష్టపోయారు. 2,51,746 బ్యాగ్స్ తగులబడిపోయాయి. అందులో రైతులు అమ్ముకోనటువంటివి 92,370బ్యాగ్స్, అమ్ముకుని ట్రేడర్స్ దగ్గర ఉన్నటువంటివి 1,59,376బ్యాగ్స్ ఉన్నాయి. గుంటూరు జిల్లాకు సంబంధించి 490 గ్రామాలు, కృష్ణా, ప్రకాశం, నల్గొండ, ఖమ్మం కర్నూలు, పశ్చిమగోదావరి మరియు వరంగల్ జిల్లాలలో 163 గ్రామాలు ఉన్నాయి. ఇంకా అమ్ముకోని రైతులకు రూ.11.08కోట్లు 39 మంది తహశీల్దారులద్వారా ఇవ్వడం జరిగింది. అదే విధంగా 8 జిల్లాల వివరాలు ఉన్నాయి. గుంటూరు జిల్లావరకు అయితే 9కోట్ల 28లక్షల15వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. 16,666బ్యాగ్స్ వరకూ నష్టపరిహారం రాని రైతులు ఉన్నారు. రెండుకోట్ల రూపాయలు కాంపెన్సేషన్ కావాలని అడిగారు. విచారణ పూర్తయితే వారికి కూడా చెల్లించాలనే ఉద్దేశ్యంతో ఉన్నారు. ఈ ప్రశ్న వచ్చిన వెంటనే ప్రభుత్వపరంగా తగు చర్యలు తీసుకోవడానికి మరియు సెప్టెంబరులోగా విచారణ పూర్తిచేసి నష్టపరిహారం రైతులకు అందివ్వాలని ఆదేశించడం జరిగింది. గౌరవసభ్యులు శ్రీమతి నన్నపనేని రాజకుమారి గారు ఫైర్ ఇంజన్ గురించి అడిగారు. ఇప్పటికి 59 ఫైర్ గన్స్ ఉన్నాయి. ఫైర్ఇంజన్ కోసం రూ.40లక్షలు డిపార్ట్‌మెంట్ పే చేసింది కానీ, ఇంకా ఫైర్ఇంజన్ వెహికిల్ రాలేదు. వీలైనంత త్వరగా దానిని తీసుకువచ్చి మిర్చియార్డులో అందుబాటులో ఉంచడం జరుగుతుందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

MR. CHAIRMAN: Next Question No. 7420 (50) has been postponed at the request of the Member.

Now, the House is adjourned for 15 minutes forTea Break.

(Then, the House adjourned for Tea Break at 11-34 a.m.)

* * *

మ. 12.00

(AFTER TEA BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 12.09 P.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

## నియమం.70 క్రింద అత్యవసర ప్రజా ప్రాముఖ్యంగల విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చుట – రాష్ట్రంలో కరువు పరిస్థితిపై చర్చ

MR. CHAIRMAN: Item-II - Calling attention to matter of urgent Public Importance. Deputy Chief Minister (Home & Disaster Management) will make a statement on drought condition in the State.

70వ నియమం క్రింద శాసన పరిషత్తు సభ్యులు శ్రీ ఎస్. వెంకట సతీష్ కుమార్ రెడ్డి, శ్రీ ఎం.వి.ఎస్.శర్మ, శ్రీ సి.రామచంద్రయ్య గార్లు ఇచ్చిన నెం. 212 వాయిదా తీర్మానం నోటీసుకు ఉపముఖ్యమంత్రి (హోం, విపత్తు నిర్వహణ శాఖమంత్రి) శ్రీ ఎన్.చిన రాజప్ప గారి వివరణ.

### రాష్ట్రంలో కరువు పరిస్థితి

2008-2014 నాటికి నైరుతి రుతుపవన కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 350.0 ఎం.ఎం. సాధారణ వర్షపాతానికి గాను -43.0 శాతం లోటుతో 199.4 ఎం.ఎం. వర్షపాతం నమోదు అయింది.

శ్రీకాకుళం జిల్లా మాత్రమే సాధారణ కేటగిరీలో ఉంది. తత్సమాన సాధారణ వర్షపాతంలో పోల్చినపుడు -19 శాతం నుండి +19 శాతం కంటే తక్కువ వర్షపాతం నమోదయింది. కాగా, 12 జిల్లాలు -19 శాతం నుండి -59 శాతం మధ్య వ్యత్యాసాలతో లోటు కేటగిరీలో ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లోని 664 మండలాలకు గాను, 11 మండలాలను 'అధిక' వర్షపాతంగా, 63 మండలాలకు "సాధారణం" గా, 425 మండలాలను "లోటు"గా, 165 మండలాలను అత్యల్ప వర్షపాతంగా వర్గీకరించడమయింది.

580 మండలాల (లోటు: 425, అత్యల్ప: 165) లో లోటు వర్షపాతం దృష్ట్యా ఈ తేదీ వరకు 28.65 లక్షల హెక్టార్లకుగాను 25.7 లక్షల హెక్టార్ల (90 శాతం) విస్తీర్ణంలో నాట్లు వేయడమయింది. వర్షపాతం పరంగా 13 జిల్లాలన్నింటిలో ప్రతికూల రుతుపవన పరిస్థితులు నెలకొని ఉన్నాయి.

ప్రతికూల రుతుపవన పరిస్థితులను జాగ్రత్తగా పరిశీలించిన మీదట, అవసరమైన చర్యలు చేపట్టడమవుతున్నది.

మ.12.10

### చేపట్టిన చర్యలుః

**1 .వ్యవసాయంః**

దాదాపు అన్ని జిల్లలలోని లోటు వర్షపాతం దృష్ట్యా, వ్యవసాయ శాఖ ఖరీఫ్–2014 సీజనులో ఆగంతుక ప్రణాళికను రుపొందించి, మొక్కజొన్న, కందులు, ఉలవ, జొన్న,

శనగలు, పెసలు, మినుములు, కొర్రలు, సజ్జలు, ఆముదం, నువ్వులు, వేరుశనగ, ధాన్యం (స్వల్ప కాలావధి) రాగి, రాజ్మ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయవలసిందిగా రైతులకు సూచించింది.

**ఆగంతుక ప్రణాళిక :**

వాతావరణ పరిస్థితుల యొక్క అస్థిరత ప్రభావాన్ని కనిష్టతరం చేసే లక్ష్యంతో ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్ర వేత్తలను సంప్రదించి వ్యవసాయ శాక సంయుక్త సంచాలకున నుండి అందిన జిల్లా ఆగంతుక ప్రణాళికల ఆధారంగా, అవసరమయిన ప్రత్యామ్నయ పంటల విత్తనాలను సకాలంలో సరఫరా చేసే ఏర్పాటు కోసం 2014 కరీఫ్ కాలానికి ఆగంతుక ప్రణాళికను రుపొందించడమయింది.

2014, ఆగష్టు 31 నాటికి వానలు రానట్లయితే, ఆంధ్రప్రదేశ్‌లోని 8 జిల్లలలో అంటే అనంతపురము, వై.ఎస్.ఆర్. కడప, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, చిత్తూరు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలో 13.76 కోట్లు (ప్రస్తుతం ఉన్న సబ్సిడీ నమ్ము ప్రకారం) విత్తన సబ్సిడీతో మొత్తం 0.644 లక్షల క్వింటాళ్ల అవసరతతో, 2.89 లక్షల హెక్టార్ల విస్తీర్ణం కోసం ప్రత్యామ్నయ పంటలతో ఆగంతుక ప్రణాళికను ప్రతిపాదించడమయుంది.

**2. ఉద్యానవన పంటలు :**

2013వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాధారణంగా 81476 హెక్టార్ల విస్తీర్ణంలో నాట్లు వేసిన దానికి ప్రతికూలంగా, వర్షాలు రావడంలో ఆలస్యం కారణంగా 2014, కరీఫ్ కాలంలో 20-08-2014 నాటికి 78,274 హెక్టార్ల విస్తీర్ణంలో కూరగాయలను వేయడమయింది. వర్షపాతం తక్కువగా ఉండటం కారణంగా, గత సంవత్సరంతో పోల్చినపుడు నాట్లు వేసిన ప్రాంతం తక్కువగా ఉన్నది. అయినప్పటికీ, నర్సరీలను పెంచడమయుంది. పంటలు నర్సరీ దశలో ఉన్నాయు. విపత్తు ఆగంతుక ప్రణాళికా చర్యగా ఒక లక్ష కూరగాయల మినికిట్‌లను పంపిణీ చేసే ప్రక్రియ జరుగుతున్నది.

**త్రాగునీరుః**

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో త్రాగునీరు స్థితిని విశితంగా పర్యవేక్షించడం జరుగుతున్నది. తదానుసారంగా జిల్లలలో త్రాగునీటి సమస్యను తగ్గించడానికి చర్యలను తీసుకోవడమయుంది.

**ఎ) గ్రామీణ నీటి సరఫరాః**

గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సమస్యను తగ్గించే క్రమంలో రాష్ట్రంలోని 13 జిల్లలకుగాను 8 జిల్లాలలోని 1646 జనావాసాలకు తాగ్రునీటిని సరఫరా చేయడం జరుగుతున్నది (అనంతపురము – 200 జనావాసాలు, చిత్తురు – 1093, కడప – 105, ప్రకాశం – 132, నెల్లురు – 45, గుంటూరు–40, కర్నూలు–30, కృష్ణా–1) ఇంకను 188 జనావాసాలలో త్రాగునీటిని సరఫరా చేయడం కోసం 189 ప్రయువేటు బోర్‌వెల్స్‌ను కూడా అద్దెకు తీసుకోవడమయింది. (అనంతపురము–7, చిత్తురు–108, కడప–70, ప్రకాశం–2, కర్నులు –1)

త్రాగునీటి పద్దడిని తగ్గించడానికి, 16-05-2014వ తేదీ గల రెవెన్యూ (డి.ఎం.II) శాఖ, జి.ఓ.ఆర్.టి.నెం.143 ద్వారా జిల్లా కలెక్టర్లకు రూ.17.55 కోట్లను విడుదల చేయడమయింది.

**బి) పట్టణ నీటి సరఫరా** ః

ప్రతికూల రుతుపవన పరిస్థితులను అనుసరించి, పట్టణ నీటి సరఫరా శాఖ ఈ క్రింద వివరించినట్లుగా త్రాగునీటిని సమకూర్చడమవుతున్నది ః

111 యుఎల్‌బి లన్నింటిలో నీటి సరఫరాను అందించే కాల వ్యవధి ఈ క్రింది విధంగా ఉంది ః

| | | |
|---|---|---|
| రోజుకు ఒకసారి | ః | 67 యుఎల్‌బిలు |
| రెండు రోజులకొకసారి | ః | 36 యుఎల్‌బిలు |
| మూడురోజులకొకసారి | ః | 4 యుఎల్‌బిలు |
| నాలుగు రోజులకొకసారి | ః | 3 యుఎల్‌బిలు |
| ఐదురోజులకొకసారి | ః | 1 యుఎల్‌బి |

111 యుఎల్‌బిలో పనిచేస్తున్న మొత్తం బోరుబావులు ః 28669

111 యుఎల్‌బిలలో ట్యాంకర్లు ః రోజుకు 3297 ట్రిప్పులతో 503 పట్టణ స్థానిక సంస్థలలో త్రాగునీటి కొరతను తగ్గించడానికి 16-05-2014 తేదీగల రెవెన్యూ (డి.ఎం.II) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.144 ద్వారా జిల్లా కలెక్టర్లకు రూ.17.34 కోట్లను విడుదల చేయడమయింది

**4 ) 75 తం సబ్సిడీపై పశుగ్రాస విత్తనం సరఫరా – పశుసంవర్థక శాఖ** ః

నైరుతి రుతుపవనాలలో లోటు వర్షపాతం కారణంగా, పంట విత్తన విస్తీర్ణం గణనీయంగా తగ్గినప్పటికీ పశుగణానికి పశుగ్రాసం లభ్యతపై ప్రభావం పడింది.

75 శాతం సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలను సరఫరా చేయడం ద్వారా వ్యక్తిగత రైతుల ద్వారా పశుగ్రాస సాగును పెద్ద పత్తున ప్రోత్సహించడం, అంతేగాక, 100 శాతం సబ్సిడీపై చెరువుగట్లు వంటి సామాజిక భూములలో పశుగ్రాస సాగును ప్రోత్సహించడం ద్వారా పశుగ్రాస సాగును పెంపొందించడానికి ప్రభత్వం చర్య తీసుకుంది.

**సహాయక చర్యలు ః**

చిన్న & సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికులకు 75 తం సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలను సరఫరా చేయడమయింది. పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేయడానికి ఇప్పటి వరకు రు. 6.30 కోట్ల మెత్తాన్ని కర్చు చేయడమయింది.

వ్యక్తిగత రైతుల ద్వారా పశుగ్రాస సాగు క్రింద 35000 హెక్టార్లకు వర్తింపచేస్తూ (17500 క్వింటాళ్లు) పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేయడమయింది.

రాబోయే 3-4 నెలల్లో డిఎం ప్రాతిపదికపై అంచనా వేసిన పశుగ్రాస దిగుబడి 3.50 ఎల్ఎంటీలు ఉండవచ్చని ఆశించడమయింది.

3600 పశుగ్రాస విత్తనాలను ఆపద్ధర్మ నిల్వగా పశు వైద్య సంస్థ వద్ద ఉంచడమయింది.

పశుగ్రాస వృధాను కనిష్టతరం చేయడానికి రూ.1.43 కోట్ల వ్యయంతో 50 శాతం సబ్సిడీపై రైతులకు (525) విద్యుత్తుతో పనిచేసే చా ఫ్ కట్టర్ల (2 హెచ్‌పి )ను పంపిణీ చేయడమయింది.

జిల్లా యంత్రాంగం సహాయంతో పశుగణానికి రక్షిత త్రాగునీటిని సమకూర్చడానికి గ్రామాలలో ప్రస్తుతమున్న త్రాగునీటి తొట్టెలను వినియోగించాలని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్లను ఆదేశించడమయింది.

**పశుగ్రాస కొరతను తీర్చడానికి కార్యాచరణ ప్రణాళిక ః**

పశుగ్రాస అభివృద్ధి క్రింద 1,25,000 ఎకరాలకు వర్తింపచేయడానికి వివిధ పథకాల క్రింద సబ్సిడీపై 20000 క్వింటాళ్ల పశుగ్రాస విత్తనాలను సరఫరా చేయాలని ప్రణాళికను రూపొందించడమయింది. ఇది అంచనా వేసిన పశుగ్రాస దిగుబడి 5.00 ఎల్ఎంటీలు ఉండవచ్చని ఆశించడమయింది.

పశు శిబిరాలను నిర్వహించడం కోసం అనువైన ప్రాంతాలను కూడా గుర్తించడమయింది.

2014-15 ఆర్‌కెవివై క్రింద పశుగ్రాస అభివృద్ధికోసం రూ.3.00 కోట్లను ప్రత్యేకించడమయింది.

పశుగ్రాసం మిగులు ఉన్న జిల్లాలలో నిరుద్యోగ యువత ప్రమేయంతో మిగులు ప్రాంతాల నుండి లోటు ప్రాంతాలకు పశుగ్రాసం రవాణా చేసే కార్యకలాపాన్ని ప్రోత్సహించాలని ప్రణాళికను రూపొందించడమయింది.

మ 12.20

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి ః అధ్యక్షా, రాష్ట్రంలో తీవ్రమైన కరువు పరిస్థితులు స్పష్టంగా కనబడుతున్నాయి. ఈ సీజన్‌లో ఇప్పటివరకూ 358.6 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతాన్ని మనం లెక్క వేసుకుంటాము. కానీ ఇప్పటివరకూ 205.8 మిల్లీ మీటర్లు మాత్రమే వర్షం కురిసింది. దీనివల్ల ఈ సంవత్సరం రాష్ట్రం మొత్తం మీద 42.6 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. మా కడప జిల్లాలో ఇప్పటివరకూ 100.6 మిల్లీ మీటర్లు మాత్రమే వర్షంపాతం నమోదైంది. అంటే ఇది సాధారణ వర్షపాతంకన్నా 58.9 శాతం తక్కువ. ఈ తీవ్రమైన వర్షాభావ పరిస్థితులవల్ల ఇప్పటివరకూ అనేక ఇబ్బందులు వస్తున్నాయి. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమలో సాధారణంగా వేరుసెనగ, పత్తి వేసుకుంటారు. జూలై నెలలోనే విత్తనం నాటితే తప్ప తరువాత వేసినా కూడా పంట రాని పరిస్థితి ఉంది. ఆల్‌రెడీ ఆగస్టులో ఉన్నాము కనుక సాంప్రదాయకంగా వేసే పత్తి, వేరుసెనగ పంటలు పండే పరిస్థితి లేదు. రబీలో ఈ సెప్టెంబర్ నుంచి వచ్చే వర్షపాతాన్ని ఆధారంగా చేసుకుని బెంగాల్ గ్రామ్ అంటే బుడ్డ శెనగలు కానీ, ధనియాలు కానీ, ప్రొద్దు తిరుగుడు కానీ ఇలా ఈ మూడు పంటలను మాత్రమే ప్రత్యామ్నాయంగా వేసుకోవడానికి అవకాశముంది. ఈ పరిస్థితుల్లో సబ్సిడీ కింద కాకుండా

వెనుకబడిన ప్రాంత రైతులను ఆదుకోవడానికి ఉచితంగా విత్తనాలను ఇవ్వడానికి ఏర్పాటు చేయాల్సిందిగా గౌరవ మంత్రివర్యులవారిని కోరుతున్నాను.

అన్ని గ్రామీణ ప్రాంతాలలో త్రాగడానికి నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. ప్రతక్షంగా కడప జిల్లాలో అయితే త్రాగునీటి కోసం కిలోమీటర్ల దూరం వెళ్ళి నీళ్ళు తెచ్చుకునే పరిస్థితి ఉంది. ఎక్కడైనా కొన్ని గ్రామాలలోని కొన్ని సెంటర్లలో ఒక నిర్దిష్టమైన సమయంలోనే ఏడు గంటలు మాత్రమే విద్యుత్తును ఇవ్వడం జరుగుదతోంది. ఆ సమయంలోనే త్రాగునీటికి కూడా వాడుకోవడానికి అవకాశముంటుంది. కరెంటు లేకపోవడంవల్ల ఈ బోర్లలో నీరున్నా కూడా వాడుకోలేని పరిస్థితి. కాబట్టి ప్రతి ఒక్క గ్రామంలో కూడా హ్యాండ్‌బోరు వేస్తేనే ఉపయోగముంటుందని మీ ద్వారా మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇకపోతే వాటర్ ట్రాన్స్‌పోర్టేషన్ అంటున్నారు. ప్రభుత్వం వారు ఇచ్చేటటువంటి డబ్బులతో నీటిని సరఫరా చేయడానికి అక్కడున్న ట్యాంకర్స్ యజమానులు ఒప్పుకోవడంలేదు. బోర్‌వెల్స్‌కు ఉన్నటువంటి కరెంటు సమయం మాత్రం రోజుకు 7 గంటలే. ఏడు గంటలలో తీసిన నీటిని మాత్రమే ట్యాంకర్ల యజమానులు సరఫరా చేయగలుగుతారు. 24 గంటలూ సరఫరా చేయడానికి వీలులేకుండా పోతోంది. రోజుకు ఒకటి, రెండు ట్రిప్పులు మాత్రమే వాళ్ళు వేయగలరు. కాబట్టి రేటు పెంచే విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలి. అలాగే ఎక్కడైతే నీటి లభ్యత ఉందో ఆ బోర్లకు 24 గంటలూ కరెంటు ఇస్తేనే లాభసాటిగా ఉంటుంది.

అలాగే ఉద్యాన పంటలైన చీనీ, అరటి రైతులు ఎంతో పెట్టుబడి పెట్టి కొన్ని సంవత్సరాల నుండి సాగుచేస్తున్నారు. ముఖ్యంగా ఈ చీనీ తోటలు, సన్న నిమ్మ తోటలు, మామిడి తోటలన్నీ ఎండిపోయే పరిస్థితి ఉంది. గతంలో ఒకసారి మన ప్రభుత్వంలోనే చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సింహాద్రిపురం మండలంలో నీళ్ళు తక్కువై ఆ చీనీ తోటలన్నీ ఎండిపోతుంటే ప్రత్యేక నిధులను కేటాయించి అక్కడున్నటువంటి ఉద్యానవన పంటలను కాపాడారు. Because, that is the wealth of the Nation and that is the wealth of the State. ఈరోజు ఆ పంటలకు నీళ్ళు లేకుండా కాపాడుకోలేకపోతే పది సంవత్సరాలపాటు రైతులు కష్టపడి పెంచిన చెట్లన్నీ కూడా చనిపోయే పరిస్థితి ఉంది. గతంలో చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా చీనీ, చిన్న నిమ్మ తోటలకు వాటర్ ట్రాన్స్‌పోర్టేషన్ చేయించారు. అటువంటి ప్రణాళిక ఇప్పుడు కూడా సిద్ధం చేయాల్సిన అవసరముంది. ఎందుకంటే ఒక పంట పోతే పెద్దగా నష్టమేమీ ఉండదు. ఈ రోజు పంటపోతే ఇన్స్యూరెన్స్ ఎంతోకొంత వస్తుందనుకుంటాము. కానీ ఒక పది సంవత్సరాల కష్టం, అన్ని సంవత్సరాలపాటు చిన్నపిల్లలకన్నా ఎక్కువగా చూసుకున్న ఆ చెట్లు ఎండిపోతే రైతుల సంపదే కాదు ఈ రాష్ట్ర సంపదంతా కూడా పోయే అవకాశముంది కాబట్టి ప్రత్యేకమైన చర్య తీసుకుని ఆ పంటలను కాపాడాల్సిన అవసరముంది. ఏ ప్రాంతంలోనైనా కొత్తగా బోర్లు వేయాలనే ప్రతిపాదన చేసినప్పుడు కొత్త బోర్లు వేయడానికి అవకాశంలేదు కావాలంటే వాటర్ ట్రాన్స్‌పోర్టు చేసుకోమంటున్నారు. వాటర్ ట్రాన్స్‌పోర్టు కంటే కూడా మంచి జియాలజిస్టులచేత ఎక్కడ నీటి లభ్యత ఉందో పరిశీలించే విధంగా చర్యలు తీసుకోమని కోరుతున్నాము. మాట్లాడడానికి అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం.వి.యస్ శర్మ (పట్టభద్రుల నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్నం)ః అధ్యక్షా, రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులమీద ప్రభుత్వం స్పందించినందుకు ముందుగా వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. పరిస్థితి చాలా సీరియస్‌గా ఉందనే విషయం ఈ నివేదిక బట్టి కూడా అర్థమవుతోంది. మొత్తం 664 మండలాల్లోకి 580 మండలాలు అంటే దాదాపు 90 శాతం కరువు వాత పడినట్లు ప్రభుత్వం గుర్తించింది. రేపు ఈశాన్య రుతుపవనాల ఇబ్బంది కూడా వచ్చే ప్రమాదముంది. వెదర్ రిపోర్టులన్నీ కూడా సౌత్ వెస్ట్ దెబ్బతిన్నట్లే నార్త్ ఈస్ట్ దెబ్బతినే ప్రమాదముంది అని చెప్తున్నారు. అలా అయితే మార్చి ఏప్రిల్ నాటికి ఈ పరిస్థితి ప్రాణాంతకమయ్యే అవకాశముంది. ఆ కంటింజెన్సీని ఈ నివేదికలో ఎక్కడా ప్రస్తావించలేదు. ఈ కరువు మాన్యువల్ లెక్కలో సెప్టెంబర్ 30 చివరి తేదీగా ఉంటుంది. ఆ టైములోని వర్షపాతాన్ని లెక్కలేసుకుని దాని ప్రకారం నిర్ణయించి మనం ప్రొసీడ్ అయితే ఇంకా ఆలస్యమవుతుందని భావిస్తున్నాను. రాబోయే ప్రమాదం ఇంకా తీవ్రంగా ఉంటుంది. ఇప్పటికే సగం పట్టణాలలో రోజూ మంచినీరు ఇవ్వలేని పరిస్థితి ఉందనేది నివేదికలను బట్టి అర్థమవుతోంది. ఇది ఇంకా తీవ్రమయ్యే ప్రమాదముంది కాబట్టి దానికి సంబంధించిన కంటింజెన్సీ ప్లాన్‌ను ఏమైనా రూపొందిస్తున్నారా అనేది క్లారిఫై చేయగలరు.

అలాగే రాయలసీమ మనకు నిత్యం కరువువాత పడుతున్నటువంటి ప్రాంతం కనుక దానికి సంబంధించిన లాంగ్‌టర్మ్ స్ట్రాటజీ ఏమైనా కొత్త ప్రభుత్వం వర్కవుట్ చేస్తున్నారా? ప్రతీసారీ కరువు రావడం, ఆ ప్రాంతంవాళ్ళు ఎంతో ఇబ్బంది పడుతుండడం, తరువాత ఏదో సహాయం చేయడం అనే పద్ధతి కాకుండా ఒక లాంగ్ టర్మ్ స్ట్రాటజీని ఏర్పాటు చేయాలి. సతీష్‌కుమార్‌గారు చెప్పినట్లు ఉద్యానపంటలకు లాంగ్ స్ట్రాటజీ లేకపోతే వాటిని కాపాడలేని పరిస్థితి ఉంటుంది. రాయలసీమకు సంబంధించి ప్రభుత్వం యొక్క దీర్ఘకాలిక ప్రత్యామ్నాయ ప్రణాళిక ఏమిటనేది ప్రత్యేకంగా రూపొందించవచ్చు.

ఈ కరువు కాలంలో పనులు దొరకక వలసపోయే వాళ్ళ సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఆ ప్రభావం వాళ్ళ పిల్లల చదువుల మీద కూడా ఉంటుంది. ఈ వలసల్ని నివారించడానికి ఉపాధి హామీలాంటి ఇతర కార్యక్రమాలు ఇప్పటి నుంచే ప్రత్యేకంగా ప్రారంభించడానికి ప్రణాళికలను కూడా నివేదికలో ఎక్కడా పేర్కొనలేదు. కనుక దానికి సంబంధించి కూడా ప్రభుత్వ ఆలోచనలను తెలియజేయాలని కోరుతున్నాను.

అనంతపూర్‌లో కరువు వచ్చిన తరువాత వేరుసెనగ విత్తనాలు, ఇతర విత్తనాలు ఇచ్చారు. జిల్లాలో కొంతమంది వెయ్యలేదు. ఎందుకంటే వేసినా దానివల్ల ఉపయోగంలేదు. కొంతమంది దానిని అమ్ముకున్నారు, కొంతమంది దానిని తిరిగిచ్చేస్తామనే పరిస్థితి ఉంది. రెండవసారి ప్రత్యామ్నాయ విత్తనాలను ఇవ్వడమనేది ఏదైతే ఉందో అది రైతులకు ఉపయోగకరంగా లేదనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా అని అడుగుతున్నాను.

శ్రీ సి.రామచంద్రయ్య ః ప్రభుత్వం ఏ పద్ధతులను పాటిస్తుందనేది మంత్రిగారి స్టేట్‌మెంట్‌లో చెప్పారు. సార్ ఇది ఒక రిచ్యువల్‌గా వచ్చేటటువంటిది. ఇంతకుముందు మెటీరియో డిపార్టుమెంట్ ఫ్రీక్వెన్సీగా వస్తుందని చెప్పేవారు. కానీ ఇప్పుడు ఆ ఫ్రీక్వెన్సీ పెరిగిపోయింది. వాతావరణంలో అసమతౌల్యం వల్ల ఇది పెరిగిపోతోంది. మా చిన్నతనంలో రుతుపవనాలు జూన్ ఫస్ట్ కల్లా మలబార్ దీవులకు వచ్చేవనీ, జూన్ 7, 8వ తేదీకల్లా నెల్లూరుకు వచ్చేదని ఇంతకుముందు మా పెద్దవాళ్ళు చెప్పేవాళ్ళు.

మ.12.30

కాబట్టి, ఎప్పుడు నారు వేసుకోవాలి. ఎప్పుడు నాట్లు వేయాలి. పొలం ఎప్పుడు దున్నాలి, హార్వెస్ట్ ఎప్పుడు చేయాలి మొదలైనవన్నీ టైం టేబుల్ తయారు చేసుకుని దాని ప్రకారం తమ ఇళ్లలో శుభకార్యాలు నడిపేవారు. ఇంట్లో పెళ్లిళ్లు చేయాలన్నా, ఇళ్లు కట్టుకోవాలన్నా క్యాలెండర్ ఫిక్స్ చేసుకునే వాళ్లు. ఆ విధంగా మాన్‌సూన్ ఉండేది. కానీ, విచ్చల విడిగా చెట్లు నరకడమో, ఇంకొకటో జరిగిపోయింది. ముఖ్యంగా మా కడప జిల్లాలో పరిస్థితి ఎలా ఉందంటే, మొత్తం భూమిలో మూడవ వంతు భూమి మాత్రమే సాగులో ఉంది. ఆ మొత్తంలో కూడా ట్యూబ్‌వెల్స్ క్రింద 33 వేల హెక్టార్ల భూములున్నాయి. డెయిలీ వాటర్ టేబుల్ క్రిందకి వెళ్లిపోతోంది. నార్లేమో వేశారు గానీ, ఆ నారు నిలబడుతుంది, పంట చేతికి వస్తుందనే నమ్మకం ఏమాత్రం లేదు. కానీ, ఏదో ఒక ఆశ. వర్షం రాకపోతుందా అన్న ఆలోచనతో అప్పులు తెచ్చుకున్నారు.

మరొక దౌర్భాగ్యమేమంటే – అగ్రికల్చర్ క్రెడిట్ ఆగిపోయింది. బ్యాంకర్లు అప్పులు ఇవ్వడం లేదు. ప్రభుత్వమేమో వాళ్లకు ఆశ చూపించింది. రైతులను అప్పులు తిరిగి కట్టనివ్వకుండా చేశారు. వాళ్లేదో అప్పులు, గిప్పులు తెచ్చుకుని కొంత మందన్నా తిరిగి లోన్లు కట్టేవాళ్లు. మరి కొంతమంది సొంత డబ్బులుతో అప్పులు కట్టుకునే వాళ్లు. ప్రభుత్వం చూపిన ఆశతో ఇప్పుడు అప్పుల్లేక, పంటలు లేకుండా పోయింది. నేనేమీ క్రిటిసైజ్ చేయడం లేదు. వాస్తవంగా ఉండే పరిస్థితినే చెబుతున్నాను. దేవుడక్కడ శాపం పెడితే, మీరూ మాకు శాపం పెడుతున్నారు. నేచర్ మాకు శాపం పెడితే, మీరూ శాపం పెట్టితిరి. ఎట్లా ప్రజలుండేది? ఈ పొద్దు కూడా...

(ఈ దశలో కొందరు అధికార పక్ష సభ్యులు – మేమొచ్చి రెండు నెలలే కదా అయ్యింది. మేం శాపాలు పెడుతున్నామంటారేమిటి? అని అన్నారు)

శ్రీ సి. రామచంద్రయ్యః పొద్దున్నుంచి రాత్రి వరకు ఐదేళ్లు, రెండు నెలలు, మూణ్ణెళ్లు అనుకుంటుంటారా? లేదంటే, కాంగ్రెస్ పార్టీ చేసిందనుకుంటుంటారా? ఇదేదో ఆంజనేయ దండకం చదివినట్టుంది. ఒకటే దండకమా! మేం చేయలేదు కాబట్టే ప్రజలు మమ్మల్ని ఈడ కూర్చోబెట్టారు, మిమ్మల్ని ఆడ కూర్చోబెట్టారు. ఇంక ఆపండి. మంత్రుల దగ్గర నుండి, ఎమ్మెల్యేల దగ్గర నుండి అందరూ దండకం మొదలుపెట్టారేమిటి? ఇదే జవాబు మాకు చెబుతారా? ప్రజలక్కూడా ఇదే చెబుతారా? ప్రజలు అల్లాడిపోయి, పశువుల కళేబరాలు పొలాల్లో తేలుతున్నాయి. దాణా పెట్టలేక వాటిని స్లాటర్ హౌసెస్‌కు తరలిస్తున్నారు. ఈ విషయాలన్నీ మీ దృష్టికి తీసుకువస్తుంటే, దాన్ని వినే టాలరెన్స్ కూడా మీకు లేకపోతే మీరింకేం చేయగలుగుతారు? మీరు ఫెయిల్ అయితే మాకు చాలా సంతోషం. మీరు ఫెయిల్ అయితే చాలా సంతోషపడే వాళ్లం మేము. మీరు ఫెయిల్ కావాలని కోరుకునే వాళ్లం మేము. ఆ దిశలో మీరు నడుస్తున్నారు. ఏ మాత్రం మీలో మార్పు లేదు. మీరు ఇంకేమన్నా అనుకుంటున్నారేమో? 14 ఎయిర్‌పోర్టులు, టచ్ స్క్రీన్ ఆప్షన్ల పైనే మీరు పోతున్నారు. ఇక్కడ ప్రజల సమస్యలేమిటి, రైతాంగ సమస్యలేమిటి అన్న విషయాలను మీరు దృష్టిలో పెట్టుకోవడం లేదు. కాబట్టి, ఆ superfluous డెవలప్‌మెంట్ మాత్రమే మీ కళ్లకు కనిపిస్తుంది గానీ, ప్రజలకు అవసరమైనది మాత్రం మీరు చేయరు. నేను క్రిటిసైజ్ చేయాలని ఇవన్నీ చెప్పడం లేదు. ఆనెస్ట్‌గా చెబుతున్నాను. ప్రతిపక్షాలు సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినప్పుడు, ప్రభుత్వాలు కూడా వెంటనే దాని పైన రియాక్ట్ కావాలి. ఆ విధంగా రియాక్ట్ అయినప్పుడే మీరు కూడా ప్రజల మన్ననల్ని పొందుతారు.

ఈ దినం రాయలసీమలో పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. మాకు ముందుగానే యావరేజ్ రెయిన్ ఫాల్ తక్కువ. ఆ విషయం మీక్కూడా తెలుసు. మన యావరేజ్ రెయిన్ ఫాల్ క్యాలిక్యులేషనే

తక్కువ. ఎందుకంటే, రాయలసీమలో ఎప్పుడూ వర్షాలు తక్కువగా ఉంటాయి. ఆ యావరేజీ రెయిన్ ఫాల్ కూడా రాకుండా ఉంటే, ఇంక పంటలేం వేసుకుంటారు. మా ప్రాంతాల్లో ఈ మధ్యనే కొంచెం వైలెన్స్ తగ్గింది. మేం ఫ్యాక్షన్ రిడెన్ ఏరియా నుండి వచ్చాము. కేవలం 35 రూపాయలకే ఏ పనైనా చేసేటటువంటి మనుషులుండే ప్రాంతాలు మావి. ఈ దినం మేం చాలా సంతోషంగా ఉన్నాము. పిల్లలు కూడా కొద్దిగా చదువుకునే వాతావరణమొచ్చింది. మన సభ్యులు సతీష్ కుమార్ రెడ్డి గారు చెప్పినట్లు పండ్ల తోటలు మా ప్రాంతంలో ఎక్కువగా వేశారు. పులివెందుల ఏరియాలో కూడా మంచి పండ్ల తోటలు వేశారు. అలాంటి పరిస్థితి ప్రస్తుతం ఉంది. మళ్లీ పాత పరిస్థితులు పునరావృతమైతే, మళ్లీ ప్రజలు ఫ్యాక్షన్ వాతావరణంలోకి వెళ్లిపోతారు. ఎందుకంటే – వాడు బతకాలి. వాడు బతకాలంటే వాడేం పని చేస్తున్నాడన్నది వాడు ఆలోచించడు. వాడు బతికేందుకే చూసుకుంటాడు. కాబట్టి, నాగరిక జీవితంలో ప్రతి ఒక్కడు మంచిగా బతకాలనే చూస్తాడే తప్ప, తప్పు చేయాలని కోరుకోడు, అవమానాన్ని కోరుకోడు. కానీ ఆ పరిస్థితి రానప్పుడు వాడు తప్పుదారి పడతాడు. దయచేసి, మా ప్రాంతాల్ని కొంచెం గుర్తు పెట్టుకోండి.

రాయలసీమలో ఈ దినమైనా ఎకనామిక్ యాక్టివిటీ డెవలప్ చేయకపోతే, మాకు ఎటూ ఈ ప్రకృతి శాపమన్నది పూర్తి స్థాయిలో ఉంది. పాలకవర్గాలు ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ ఏమన్నా కట్టి నీళ్లిస్తారా అంటే అది కూడా అంతంత మాత్రంగానే ఉంది. మాకు ఇప్పటికీ వాటర్ అలొకేషన్ చేయని ప్రాజెక్టులు చాలా ఉన్నాయి. నిన్న మంత్రి గారిని అడిగాము. అయ్యా, పోలవరం ప్రాజెక్టు క్రింద 45 టిఎంసీల నీళ్లు ఆంధ్రాకు వస్తాయి. ఆ 45 టిఎంసీలకు గాలేరు–నగరి, హంద్రీనీవాలో వాటర్ అలొకేషన్ లేదు. వాటికి నీళ్లివ్వండి. మేం ప్రాజెక్టుని తొందరగా కంప్లీట్ చేసుకుని, ఆయకట్టు డెవలప్ చేసుకుంటామని అడిగాము. దానికి వారి నుండి జవాబు రాలేదు. మరి ఆయన ఆలోచన ఎట్లాగుందో మాకైతే అర్థం కావడం లేదు. ఇవన్నీ నేను ఎందుకు చెబుతున్నానంటే, గవర్నమెంట్‌కు చిత్తశుద్ధి, సిన్సియర్ ఇంటెన్షన్స్ ఉండాలి. ఆ విధంగా ఉంటే ఇవి చేయడానికి ఇబ్బంది లేదు. ఈ పొద్దు కడపలో 59 శాతం డెఫిసిట్ ఉంది. ఏం చేయాలి? ఎన్ని గ్రామాలకు వాటర్ ట్రాన్స్‌పోర్టేషన్ పెట్టారో తెలుసా? రోజురోజుకీ బోర్‌వెల్స్ డ్రై అయిపోతున్నాయి. ఇప్పుడు వేసిన నార్లు కూడా పంటలు వస్తాయన్న ఆశ లేదు. కానీ, ఏదో ఆశతో రైతులు తిరుగుతున్నారు. There are 509 rainfall deficit mandals out of 664 mandals in the entire State. మంత్రి గారిచ్చిన స్టేట్‌మెంట్ కన్నా సిట్యువేషన్ ఇంకా సీరియస్‌గా ఉంది. మరి దాన్ని ఏవిధంగా సరి చేస్తారో నాకర్థం కావడం లేదు.

ఇప్పుడు ఫాడర్ సమస్య కూడా ఉంది. మీరు ఇమ్మీడియట్‌గా వార్ ఫూటింగ్‌లో చర్యలు తీసుకోకపోతే, మా ప్రాంతాల్లోని పశువులను స్లాటర్ హౌసెస్‌కు తరలించే పరిస్థితి ఉంది. ఇది ఎగ్జాజరేషన్ కాదు. మీక్కూడా తెలుసు. మా ఇళ్లలోకి ఎంటరౌతూనే పశువులు ఉంటాయి. దాని తరువాత మేముంటాము. రాత్రిళ్లు లేచి దానికి గడ్డి, నీళ్లు పెట్టేందుకు ఇబ్బందిగా ఉంటుందని, రైతు వాటిని ఇంట్లోనే కట్టేసుకుంటాడు. అంత పవిత్రంగా చూసుకునే పశువుల్ని ఈ పొద్దు కళేబరాలకు పంపించే పరిస్థితి వస్తోంది. ఎందుకంటే, వాడు బ్రతికేదే కష్టంగా ఉంది. ఇంక పశువుల్ని ఏం పోషిస్తాడు? అందువల్ల నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే, ఈ విషయాల్ని సీరియస్‌గా తీసుకోండి.

ముఖ్యంగా సోదరుడు సతీష్ కుమార్ రెడ్డి రాయలసీమ గురించి చెప్పారు. మాకందరికీ సానుభూతి ఉంది గానీ, పాలకవర్గాలకు లేదు. అదే మాకు బాధ. ఈ దినం మీరు రాష్ట్ర పునర్నిర్మాణం అన్నారు. అందులో భాగంగా మీరు రాయలసీమకు ఇస్తున్నదేమిటి? మొత్తం తీసుకుపోయి విజయవాడ క్లస్టరు, విశాఖపట్నం క్లస్టర్లలో పెడుతున్నారు. రాయలసీమని ఏ క్లస్టర్‌లో పెట్టారు, ఏమిస్తారు? నేను మొన్న మీ సీఎం గార్ని కూడా అడిగాను. " మీరేమన్నా రాయలసీమకు ఫేవర్ చేస్తే, రాయలసీమ వాడు కాబట్టి రాయలసీమకు చేస్తున్నాడని ఎవరైనా అనుకుంటారని ఏమన్నా భయపడుతున్నారా! " అని మీ సమక్షంలోనే అడిగాను. ఏముంది సార్ ఇక్కడ ! అనంతపురం, కడప ఎలా ఉన్నాయి? మెట్ట ప్రాంతాలివి.

మిస్టర్ ఛైర్మన్: ఇండస్ట్రియల్ కారిడార్...

శ్రీ సి. రామచంద్రయ్య : అదే అడుగుతున్నాను. ఇండస్ట్రీలు పెట్టండి. ఎకనామిక్ యాక్టివిటీలు ఉండేలా చూడండి. అన్నింటికీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు, అది లేదు, ఇది లేదు అనంటారు. రైల్వే జోనల్ ఆఫీస్ పెట్టేందుకు రాయలసీమలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదా? ఏం గుంతకల్ లేదా? గుంతకల్లులో నీళ్లు లేవా, స్థలాల్లేవా, బిల్డింగులు లేవా? మరి ఎందుకు వైజాగ్‌లో రైల్వే జోన్ పెట్టాలనే ఆలోచన మీకు వస్తుంది. అంటే రాయలసీమని నెగ్లెక్ట్ చేస్తారా? ఈ దినం చెబుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో కాదు, రాయలసీమలో గాని ఉద్యమాలు మొదలైతే ఏ ప్రభుత్వాలూ కంట్రోల్ చేయలేవు. నేను ఓపెన్‌గా చెబుతున్నాను. నేను గవర్నమెంట్‌కు హెచ్చరిక చేస్తున్నాను. Again don't try to demolish the august functioning of the State. Once again don't create such an atmosphere. అటువంటి వాతావరణం రాయలసీమలో తీసుకురాకండి.

ఒకసారి రమణా రెడ్డి గారు ఉద్యమం చేసినప్పుడు, ఎన్టీ రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉండి చాలా భయపడిపోయారు. ఆనాడు రాయలసీమకు నన్నే పంపించారు. ఆ దినం రాత్రి నుండి బంద్ కాల్ ఇస్తే.. ఆ రోజున శ్రీకాకుళంకు చెందిన హెచ్.జె.దొర గారు డిజిపిగా ఉన్నారు. సార్, రాయలసీమ కాలిపోతోందని అన్నారు. ఉద్యమం మా ప్రాంతంలో అంత తీవ్రంగా ఉంటుంది. కాబట్టి, నేను కరువుపైన చర్చ సందర్భంగా చెబుతున్నాను. రాయలసీమను పొరపాటున కూడా మీరు నెగ్లెక్ట్ చేయకండి. ఈ పొద్దు రాయలసీమకు ఇచ్చిందేమిటండీ? మీకు ఆ జిల్లాలో ఎమ్మెల్యేలు లేనంత మాత్రాన కడపను నెగ్లెక్ట్ చేస్తారా? పొలిటికల్‌గా అనుకూలంగా లేనంత మాత్రాన నెగ్లెక్ట్ చేస్తారా? సహజంగా ఎక్కడైనా ఓట్లు రాకుంటే, ఓట్లు సంపాదించుకునేందుకు ప్రయత్నం చేసి పార్టీలు ప్రజాభిమానాన్ని సంపాదించుకోవాలి. ప్రభుత్వమంటూ వచ్చాక అది అందరిదీ. పార్టీ కొద్ది ప్రాంతాలకు ఉండొచ్చు. ప్రభుత్వం మాత్రం అందరిదీ. ఈ విషయంలో సతీష్ కుమార్ రెడ్డి గారిని కూడా ఎంకరేజ్ చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారిని మీరు గట్టిగా అడగండి. ఇబ్బందేం లేదు. కనీసం మిమల్ని మంత్రిని చేసినా సరిపోతుంది. మిమ్మల్ని పట్టుకునైనా పోరాడతాం. మా ప్రాంతంలో ఏ ఒక్కటీ లేదు. ఈ పొద్దు కడపలో...

మిస్టర్ ఛైర్మన్: మీరు మాట్లాడితే వారికి మైనస్ అవుతుందేమో?

శ్రీ సి. రామచంద్రయ్య: ఏం మైనస్ కాదు సార్. కావాలంటే చంద్రబాబు నాయుడు గారితో నేనే మాట్లాడతాను. ఈ దినం చట్టంలో కడపలో స్టీల్ ప్లాంట్ పెడతామంటే, దానిక్కూడా నీలి నీడలు

కమ్మాయి. అప్పుడే రూమర్స్ వచ్చేశాయి. అనంతపురంలో పెడతారంట, అక్కడ పెడతారంట, ఇక్కడ పెడతారంటా అని రూమర్స్ వచ్చేశాయి.

శ్రీ జి. తిప్పేస్వామి (శాసనసభ నియోజకవర్గం)ః అనంతపురంలో పెట్టినా మంచిదే కదన్నా.

శ్రీ సి. రామచంద్రయ్యః మీరు పార్టీ మారారనా? అందువల్ల నేను అనంతపురం.....

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః సార్, ఇక్కడ కరువు పైన చర్చ జరుగుతోందో, రాజధానిపైన చర్చ జరుగుతోందో తెలియడం లేదు సార్. రామచంద్రయ్య గారు ఎటో పోతున్నారు.

శ్రీ సి. రామచంద్రయ్యః నేను ఎక్కడికీ వెళ్లడం లేదమ్మా. ఇక్కడే ఉన్నాను. మిమ్మల్ని కూడా అక్కడే ఉండమని కోరుతున్నాను. కానీ, మీరుండే పరిస్థితి లేదు. తొందరగా వెళ్లిపోవాలనుకుంటున్నారు మీరు. వద్దు...మీరు పోకండి... ఇంకా నాలుగేళ్లు ఉండండి. మధ్యలో ఏదన్నా ముసలం పుట్టి...

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా....

శ్రీ సి. రామచంద్రయ్యః అయిపోయిందమ్మా.. రెండు నిమిషాలు.. మళ్లా మీరు మాట్లాడండి...

మ.12.40

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అధ్యక్షా, ఇప్పుడు కరవు మీద చర్చ జరుగుతోంది. కరవు గురించి సతీష్ కుమార్ రెడ్డి గారు చెప్పారు. రామచంద్రయ్య గారు కూడా కరవు గురించి చెబుతూ, చెబుతూ ఎన్.టి. రామారావు గారి టైంలో రమణారెడ్డి గారు రాయలసీమలో ఉద్యమాన్ని తీసుకువచ్చారని చెప్పడం అనేది బ్లాక్‌మెయిల్ చేసే ధోరణిలో ఉంది. ఈ చర్చ ఎటో వెళ్లిపోతుంది. రాజధాని మీద అంశం వచ్చినప్పుడు కచ్చితంగా అందరం కలిసి చర్చించుకుందాం. కాని, ఇప్పుడు ఆ సబ్జెక్ట్‌ను తీసుకురావడం మంచి పద్ధతి కాదు.

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా, నేను అటువంటి ఇంటెన్షన్‌తో చెప్పలేదు. జరిగిన చరిత్ర గురించి చెప్పాను. కాషన్ చేస్తున్నాను. ప్రతిదీ తప్పు పడితే సభ సక్రమంగా నడవదు.

మీకు (రాజకుమారి గారిని ఉద్దేశించి) వినే శక్తి ఉంటే వినండి. మేము చెప్పిన దానిని మీరు ఫాలో కావచ్చు, కాకపోవచ్చు. మా ఇంటెన్షన్ ఏమిటంటే సలహాలు ఇవ్వడం మాత్రమే. వాటిని మీరు ఫాలో కావద్దనే కోరుకుంటాం.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అధ్యక్షా, రమణారెడ్డి గారు ఉద్యమాన్ని తీసుకువస్తే ఎన్.టి. రామారావు గారు గడగడలాడి పోయారని చెప్పడం మంచి పద్ధతి కాదు కదా?

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, నేనేమి బెదిరించడం లేదు. వాస్తవంగా చంద్రబాబునాయుడు గారికి రాయలసీమ గురించి, కడప గురించి రాజకుమారి గారి కంటే బాగా తెలుసు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, నిన్న గాక మొన్న తెలంగాణతో విడిపోయాము. మరల ఈ ప్రస్తావన ఏమిటి?

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, 9 మంది ఎం.ఎల్.ఏలు వేరే పార్టీ వాళ్లు ఉన్నారని కడప జిల్లాను నిర్లక్ష్యం చేస్తారా? కడప అభివృద్ధి గురించి అడిగే హక్కు మాకు ఉంది. ప్రజలు మమ్ములను అక్కడ అడుగుతున్నారు. ఏ ఒక్క ఇనిస్టిట్యూషన్‌ను అయినా కడప జిల్లాలో ప్రతిపాదించారా? చెప్పమనండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, కలసి ప్రయాణం చేయబోతున్నాం. ఇప్పుడు అది అంతా ఎందుకు?

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ఇలా ఉంటే ఏమి ప్రయాణం చేస్తాం.

నేను రాయలసీమ ప్రజల గురించి చెబుతున్నాను. కోస్తాంధ్ర ప్రజలు ఐదారు సంవత్సరాలకు ఒకసారి కరవును చూస్తే రాయలసీమ ప్రజలు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి భయంకరమైన కరవును చూస్తూనే ఉన్నారు. గత సంవత్సరం రాయలసీమలో ఎన్ని మండలాలను కరవు మండలాలుగా డిక్లేర్ చేశారో చూస్తే మనకే తెలుస్తుంది. ప్రతి సంవత్సరం రాయలసీమలో కొన్ని మండలాలను కరవు మండలాలుగా డిక్లేర్ చేస్తూనే ఉన్నారు. మాకు ఆ సబ్సిడీ ఇవ్వండి. ఈ సబ్సిడీ ఇవ్వండి. సీడ్స్ సబ్సిడీ ఇవ్వండి. ఇలా ప్రతి సంవత్సరం బెగ్గింగ్‌కు వస్తున్నాము. ఎన్ని దినాలు ఇలా?

రాజకుమారి గారూ.. ఇలాంటి సీరియస్ విషయంలో ప్రతిసారి మీరు intervene కావడం మంచి పద్ధతి కాదు.

అధ్యక్షా, మాపై ప్రకృతి కక్ష కట్టింది. పకృతి శాపం అది. ఆ శాపాన్ని కొద్దిగా అయినా తగ్గించాలంటే, ఆ ఇంటెన్సిటీను కొద్దిగా అయినా తగ్గించాలంటే ప్రభుత్వాలు favour చేయాలి. అందుకని, economic activity ఉన్నటువంటి వాటిని, కొన్ని అయినా ఉద్యోగాలు వచ్చేటటువంటి కార్యక్రమాలు చేసే అవకాశం ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వానికి వచ్చింది. ఇప్పుడు ఆ అవకాశం వచ్చింది కాబట్టి రాయలసీమలో ఏవైనా ఇన్‌స్టిట్యూట్స్‌ను కాని, పరిశ్రమలను కాని పెడితే అక్కడ నివసించే ప్రజానీకానికి ఉద్యోగవకాశాలు వచ్చి మిగతా వారితో గౌరవంగా బ్రతకడానికి అవకాశం ఉంటుంది.

అధ్యక్షా, మన ప్రక్క ఇంటి వాళ్లు ఆకలితో ఉండి మనం ఆనందంగా ఉంటే మనం క్షేమంగా ఉండలేమని చెబుతున్నాను. రేపు ప్రొద్దున ఎవరో ఒకరు అటాక్ చేస్తారని చెబుతున్నాను. నేను చెప్పేటటువంటివి బ్లాక్‌మెయిలింగ్, ఇది, అది అని అనుకుంటే పొరపాటు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, రెచ్చగొట్టే ధోరణి ఉండకూడదు కదా.

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా, రెచ్చగొట్టడం కాదు మా బాధను చెబుతున్నాం.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అధ్యక్షా, ఈ సంవత్సరం అన్ని జిల్లాలో వర్షాభావ పరిస్థితులున్నాయి.

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా, శ్రీబాగ్ ఒప్పందం నుంచి కాశీనాధుని నాగేశ్వరరావు గారి ఇంట్లో జరిగిన పంచాయతీ నుంచి, పెద్ద మనష్యుల ఒప్పందం నుంచి ఇప్పటి వరకు రాయలసీమకు అన్యాయం జరుగుతూనే ఉంది. ఆ చరిత్ర చెపుతూ ఉంటే చాలా బాధాకరంగా ఉంటుంది. ఆంధ్రాను ఇప్పుడు ఏదో reconstruct చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. రాయలసీమను అభివృద్ధి చేసే అవకాశం ఈ ప్రభుత్వానికి వచ్చింది. ఆ ప్రాసెస్‌లో ఈ ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోమని కోరుతున్నాను. ఆ ప్రాంతాలను కొద్దిగా అభివృద్ధి చేసి రాయలసీమ ప్రజలను కూడా మిగతా వారితోపాటు గౌరవంగా బ్రతికే అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (ఉపాధ్యాయుల నియోజకవర్గం, శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్నం)ః అధ్యక్షా, ఈ కరవు గురించి మనం చర్చించుకునే పరిస్థితులలో బాగా వెనుకపడిపోయిన ప్రాంతం, కరవుతో అల్లాడిపోయిన ప్రాంతం అయిన రాయలసీమ ప్రాంతం కంటే శ్రీకాకుళం జిల్లా బాగా వెనుకబడి ఉంది. రికార్డుల పరంగా చూసినప్పుడు కూడా శ్రీకాకుళం జిల్లా బాగా వెనుకబడి ఉంది. 13 జిల్లాలతో కూడిన నవ్యాంధ్రప్రదేశ్‌లో ఏ జిల్లా ప్రజలైనా ప్రజలే కాబట్టి అన్ని ప్రాంతాలను సమ దృష్టితో అభివృద్ధి చేస్తూ, కరవును అధిగమిస్తూ, భవిష్యత్తులో కరవు అనేది రాకుండా జాగ్రత్తలు తీసుకోవడానికి తగిన ఏర్పాట్లను చేస్తూ, అవసరమైన నిధులను కేటాయిస్తూ, దానిని కో-ఆర్డినేట్ చేయడం కోసం ఒక చక్కని యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో ఈ కరవు అనే పదం కొంచెం దూరమవడానికి అవకాశం ఉంటుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అయితే, మనం చాలా సార్లు చూస్తున్నాం. ప్రధానంగా వరిని పండించే రైతును ఉదాహరణగా తీసుకుంటే- పంట పండించడానికి ముందు చేసే ప్రాసెస్‌లో పనికి ఉపాధి హామీ పథకం వల్ల ధరలు ఎక్కువ అవడం వల్ల కూలీలు దొరకని పరిస్థితి ఉంది. దొరికినా ఎక్కువ ధరకు దొరికే పరిస్థితి. అయినా, వారి చేత ఎక్కువ సేపు పని చేయించుకునే పరిస్థితి వచ్చిందని రైతులు బాధ పడడం చూశాం. ఇటువంటి వాటిని అధిగమించడం కోసం ఎకరాకు రైతు కూలికి సంబంధించి సగం ధరను ప్రభుత్వం భరించడానికి ప్రతిపాదనలు తయారుచేస్తున్నట్లు ముఖ్యమంత్రి గారి ప్రసంగాలలో విన్నాం. నిజంగా, ఆ రకంగా చేసినట్లయితే రైతులకు కొంత ఉపశమనం కలిగి ఈ కరవును అధిగమించడానికి కొంత శక్తి వస్తుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను. దానిని వేగంగా అమలులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేయాల్సిందిగా కోరుతున్నాను.

రైతు తాను పండించిన పంటను అమ్ముకునే పరిస్థితి వచ్చినప్పుడు దళారుల చేతుల్లో పడి నష్టపోయే పరిస్థితి చాలా ఎక్కువగా వస్తోంది కాబట్టి అటువంటి పరిస్థితి రాకుండా మంచి జరుగుతుందని ప్రభుత్వం నెలకొల్పిన రైతు మార్కెట్లు/మార్కెట్ యార్డులకు రైతు తాను పండించిన పంటను తీసుకెళితే అక్కడ సరైన షెల్టర్ లేక అకాల వర్షాల వల్ల కాని, అగ్ని ప్రమాదాల వల్ల పంటను నష్టపోయే పరిస్థితి ఉంది. అటువంటి సందర్భాలలో ఆ రైతు నేను ఇంత పంటను

మార్కెట్‌కు తీసుకువచ్చానంటే, ఏదో నష్టపరిహారం ఇవ్వాలి కాబట్టి అక్కడ ఉండే అధికారులు రైతుతో నీవు అంత తీసుకురాలేదు. ఇంతే తీసుకువచ్చావని చెప్పి లెక్కలు వేసి ఆ ప్రకారం నష్టపరిహారం ఇస్తూ రైతును ఇబ్బంది పెడుతున్న పరిస్థితి ప్రస్తుతం కనబడుతోంది. కాబట్టి, ప్రతి జిల్లా కేంద్రంలోనూ, ప్రతి నియోజకవర్గ కేంద్రంలోను మార్కెట్ యార్డులు ఏవైతే ఉన్నాయో అవి వర్షం వచ్చినా లేదా ఏ ఇతర అవాంతరాలు వచ్చినా ప్రీకాషన్‌గా రైతులు తీసుకువచ్చిన పంటను కాపాడేటట్లుగా, రైతుకు రక్షణ ఇచ్చేటట్లుగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా, పర్యావరణానికి సంబంధించిన సమస్యల వల్ల అకాల వర్షాలు రావడానికి కారణమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు కాబట్టి వాటిని నివారించడం కోసం ప్రతి ఒక్కరు ఒక చెట్టు నాటే కార్యక్రమానికి స్వీకారం చుట్టే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. దానికి విద్యార్థులు, ఉద్యోగులు అందరూ కూడా ముందుకు రావాలి. గతంలో కూడా చెట్లు నాటే కార్యక్రమాలు చేపట్టాం. ఇప్పుడు కూడా నాటుతూనే ఉన్నాం. కాని, వాటిని బ్రతికించుకోవడంలో మనం నష్టపోతున్నాం కాబట్టి చెట్టు నాటడంతో పాటు దానిని బ్రతికించి పెంచుకునే విధంగా ఏర్పాట్లు చేస్తే కొంత ఈ కరవును కంట్రోల్ చేయడానికి అవకాశం ఉంటుంది.

అదే విధంగా, ఒరిస్సాలో వర్షం ఎక్కువ పడినప్పుడల్లా శ్రీకాకుళం జిల్లాలో ఉన్న వంశధార ప్రాజెక్టు నీరు పొంగడం వల్ల చుట్టుప్రక్కల ఉన్న ప్రాంతాలన్నీ మునిగిపోతున్నాయి. దాని వల్ల రైతులు, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దానికి సంబంధించి శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అందరూ సహకరిస్తేనే కరవును అధిగమించడమనేది సాధ్యమవుతుంది కాబట్టి దానికి మనందరం కృషి చేద్దాం. ఏదేమైనా, ఆ ప్రక్కన కాని, ఈ ప్రక్కన కాని, మేము కాని ఎవరైనా సరే ఎన్నికలు అయిపోయిన తరువాత ప్రజల మంచి కోసం సూచనలు ఇవ్వాలి. వాటిని పాటించాలి. ఎవరూ కూడా నష్టపోకుండా తగు కార్యక్రమాలు తీసుకోవాలి. ఆ కార్యక్రమాలను అమలుపరచడంలో ఒకవేళ ప్రభుత్వం ఫెయిలైతే ప్రజలు నష్టపోతారు కాబట్టి ప్రభుత్వం ఫెయిల్ కాకూడదు. అన్ని ప్రాంతాలలో మంచి జరగాలి కాబట్టి ఆ రకమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : జూపూడి ప్రభాకరరావు గారూ రెండు నిమిషాలు మాట్లాడండి. ఇది స్పీచ్ కాదు, క్లారిఫికేషన్ మాత్రమే. కాల్ అటెన్షన్‌కు డెప్యూటీ సీ.ఎం గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. దానిలో సూచనలు ఉంటే చేయండి. దాని మీద క్లారిఫికేషన్లను అడగండి. ఇంకా, General discussion on Budget మీద మాట్లాడవలసి ఉంది కాబట్టి రెండు నిమిషాలు మాత్రమే మాట్లాడండి.

శ్రీ జూపూడి ప్రభాకరరావు (నామినేటెడ్): అధ్యక్షా, కరవు మీద చర్చ కాస్తా ప్రాంతాల వారీగా వెళుతున్న దశలో మీరు సభలో ప్రవేశిస్తూనే ఈరోజు టంగుటూరి ప్రకాశం పంతులు గారి 142వ జయంతి అని చెప్పారు. ఏ ప్రాంతం నుంచైతే ప్రకాశం పంతులు గారు ఉద్భవించారో ఆ జిల్లా నుండి వచ్చిన వ్యక్తిని నేను.

మిస్టర్ ఛైర్మన్ : ఆయన పుట్టింది ప్రకాశం జిల్లాలో. ఆయన చదివింది రాజమండ్రిలో. ప్రాక్టీస్ చేసింది మద్రాస్‌లో. ముఖ్యమంత్రిగా కర్నూలులో చేశారు.

శ్రీ జూపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, మాకు మీరు నడుస్తున్న లైబ్రరీ వంటి వారు. మిమ్మలను కదిలిస్తే అనేకమంది ఆత్మకథలు మీ నోటి ద్వారా గుట్టలు, గుట్టలుగా వస్తాయి. అందుకే మాకు తెలియని కొన్ని అంశాల గురించి తెలుసుకోవడానికి సమావేశాలు లేకపోయినా అనేకసార్లు మీ దగ్గరకు వచ్చి తెలుసుకుంటున్నాం. Thank you Sir.

అధ్యక్షా, రాష్ట్రం విడిపోయిన సందర్భంలో రామచంద్రయ్య గారు కడప జిల్లా గురించి, శ్రీనివాసులు నాయుడు గారు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం గురించి ప్రస్తావించారు. ఈ రెండింటికి దాదాపు మధ్యలో ఉన్నటువంటి ఒక కరవు ప్రాంతంగా ప్రకాశం జిల్లా ఉంది. మీరు ఇచ్చిన రెండు నిమిషాల సమయంలో నేనైతే ఒక్క ప్రకాశం జిల్లాకే పరిమితమై మాట్లాడదలచుకోలేదు.

ఈరోజు ఇది యాక్సిడెంటల్‌గా జరిగిందో లేక ఏ విధంగా జరిగిందో నాకు తెలియదు కాని, ఈరోజు ఆంధ్రజ్యోతి పేపర్‌లో 'తడి కోసం బడి పట్టి అన్నదాతకు కరవు గండం, కరవు కష్టాలని' ఒక అద్భుతమైన ఆర్టికల్ వచ్చింది. ఆంధ్రజ్యోతిలో వచ్చిన ఈ ఆర్టికల్‌ను సభ్యులు మాట్లాడుతున్న సమయంలోనే నేను ఇక్కడ చూడడం జరిగింది. భారతదేశాన్ని నైసర్గిక స్వరూపం దృష్ట్యా చూసినప్పుడు భారతదేశంలో ఈ కరవుకాటకాలు ఏ విధంగా నివారించబడ్డాయి అని తెలుపుతూ, ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేటప్పటికి ఎందుకు ఆ విధంగా నివారించబడలేదో తెలిపారు. గత ప్రభుత్వాలు మరియు ఈ ప్రభుత్వం లేకపోతే మేము అక్కడ మీరు ఇక్కడ, కొంత కాలం మీరు, కొంత కాలం మేము అనేది కాదు కావలసింది ఇక్కడ.

అధ్యక్షా, ఇటీవల నేను జెనీవా వెళ్లిన సంగతి మీకు గుర్తు ఉండే ఉంటుంది.

12.50pm

Leadership emerges out of conflict. జెనీవా నుండి లండన్ మీదగా దుబాయ్‌లో దిగాను. Myself I surprised. సముద్రం, ఇసుక తప్ప ఏమీ లేని ఆ ప్రాంతంలో అద్భుతమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అభివృద్ధి కనిపించింది. రాయలసీమలో వర్షాలు పడడంలేదు, అనంతపురంలో కరవు ఉంది, కడపలో వర్షాలు లేవు అని వాళ్లని, వీళ్లని తిట్టుకునే బదులు the Governments i.e. State is a big force. State is a big force always. ప్రకృతి శపించింది. వివిధ కారణాలమీద వెళ్లిన గౌరవసభ్యులు చాలామంది దుబాయ్‌ని చూసి ఉంటారు. అక్కడ వర్షాలు లేవు. When I went to Dubai, my perception is totally different. ఈ అభివృద్ధి ఏ విధంగా జరిగింది? Leader should have vision. ఆ విజన్ ఉన్న నాయకుడుంటే ఏ ప్రాంతమైనా, ఏమీ లేకపోయినా అన్నీ తెచ్చుకోవచ్చు. కానీ, ఇక్కడ జరుగుతున్నది కరవుకాటకాలు. Yes, Northeast Monsoon has failed. ఈనాడు ఖరీఫ్ ఉంది, జూన్ నుండి ఆగస్టుకు వస్తున్నాము. పంటలమీద మనకు ఒక రేషనాలిటీ లేదు, though we have agricultural universities like N.G. Ranga and all, మనకు శాస్త్రవేత్తలు ఉన్నారు, కానీ రైతుకు మన సైన్సు అందడం లేదు. మన మార్కెటింగ్ విధానం తెలియడం లేదు. Farmer has got his own methodology. అతని ఒరవడిలో అతడు వెళ్లిపోతున్నాడు. నియంత్రించి, గైడ్‌చేసే వాతావరణం మనదగ్గర లేకుండాపోతున్నది. అందుకే కరవు గురించి మాట్లాడేటప్పుడు పశుగ్రాసం గురించి మాట్లాడుతున్నాము. పశువులకు టేస్ట్ తెలుసో లేదో నాకు తెలియదు కానీ వాటి పాలనుండి మనం నెయ్యి, వెన్న తయారుచేసుకుని

తెలివిని పెంచుకుంటున్నాము. తెలివైన మానవుడిగా we have a responsibility. ఆ బాధ్యతను తప్పించుకుని వెళ్లిపోయి, కేవలం చర్చలకే పరిమితం అనుకుంటే మన మనుగడే కష్టమవుతుంది. హోంమినిస్టరుగారు పెట్టినటువంటి నాలుగుపేజీల స్టేట్‌మెంట్ చివర పశుగ్రాసం కోసం వాలంటీర్లను, విద్యార్థులను తరలిస్తున్నామన్నారు. Yes, there are variations in Andhra Pradesh. ఈ 13 జిల్లాలలో ఒక్కొక్క జిల్లా ఒక్కోరకంగా ఉంది. If you want to ask me what about your Prakasam District, ప్రకాశం జిల్లా విషయానికి వస్తే జాతీయ రహదారి పక్కన ఉన్న ఒంగోలు తప్ప అద్దంకి, కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు నుండి కర్నూలు బోర్డరువరకు ఎర్రమట్టి తప్ప ఏమీ లేదు. వర్షాలు సరిగా పడడం లేదు. వేరుశనగకాయలు, ఆముదాలు తప్ప వేరే ఏమీ పండవు. అయినా సరే, అక్కడ రైతులు ప్రభుత్వం మీద ఆధారపడుతూనే, వర్షాలకోసం ఎదురుచూస్తూ, పంటకాల్వలమీద ఆధారపడి అందుకుతగ్గట్లుగా ఉంటున్నారు. The most backward area in 13 districts what I can say is Prakasam District. సరైన తిండిలేదు. పశువులు బక్కచిక్కిపోయినందువల్ల వాటి కళేబరాలను కూడా రిజెక్ట్ చేస్తున్నారు. ఇలాంటి వాతావరణం ఉన్న ఈ పరిస్థితులలో, ఒక బాధ్యాతాయుత ప్రభుత్వంగా, ఈ సందర్భంలో మన చర్చను ఏ కడపకో, శ్రీకాకుళానికో పరిమితం చేయకుండా గౌరవసభ్యులు శ్రీమతి నన్నపనేని రాజకుమారి చెప్పినట్లుగా మనం ఆలోచించాలి. ఈ ప్రభుత్వానికి సరైన రోడ్‌మ్యాప్ ఉన్నట్లయితే, if you have a proper vision to develop, నిన్ననే పేపర్లో చూశాము, ముఖ్యమంత్రిగారు 14 ఏయిర్ పోర్టులు ఏర్పాటు చేస్తాం, అదీ ఇదీ అని చెప్పారు. They are showing something. It is good. అయితే, కరవును నియంత్రించడానికి ఏమి చేయాలో చూడాలి. ఒకపక్క మన రాష్ట్రంలో వర్షాలు లేకపోయినా పక్కరాష్ట్రాలలో వర్షాలు పడినందువల్ల కాలవల్లో నీళ్లున్నాయి. How to streamline this water. Every drop of water is very important. ఈ నీటిని సరిగ్గా వాడుకోవాలి. ఈనాడు కొన్నిప్రాంతాలలో నీటి కోసం ఆడపడుచులు బిందెలు తీసుకుని నీటి చెలమలు తవ్వి అవి ఊరి నీళ్లు వచ్చినతరువాత ఆ నీటిని నింపుకుని వస్తున్న పరిస్థితులు ఉన్నాయి. మనం modernised and civilised గా కనబడవచ్చు. But there are villages, remote villages in Andhra Pradesh, ఇంకా మంచినీటికి తహతహలాడి, రెండు కిలోమీటర్లు నడిచి దూరప్రాంతాలకు వెళ్లి బారులు కడితేనేగానీ మంచినీళ్లు దొరకవనే విషయం మీకందరికీ తెలిసిందే. ఇంతకుముందు సభ్యులు మంచినీళ్లగురించి ప్రస్తావించారు. పశుగ్రాసం, పశువులు, వ్యవసాయం వంటివన్నీ వర్షం మీద ఆధారపడతాయి. మనిషికి ప్రకృతి సహకరించనప్పుడు తన తెలివిని ఉపయోగించవలసి ఉంటుంది. మనిషి స్వయానా జ్ఞానవంతుడు. తన జ్ఞానాన్ని సరైన పంథాలో పెట్టగలిగితే ఈ రాష్ట్రం అద్భుతంగా ఉండగలుగుతుంది. For example, you see Bihar. It is going forward rapidly in human index. భారతదేశంలో భాగమైనటువంటి కేరళను గానీ, కో కేరళ అని పిలవబడే కాకినాడను గానీ చూసినట్లయితే మనకు ఈ విషయం అవగతమవుతుంది. What we are learning from the developed areas అనే వాటిని చూసి మనం అప్లై చేయగలిగితే అద్భుతమైన ఆంధ్రప్రదేశ్‌ను చూడవచ్చు. కరవు మీద ఈ చర్చ అంతవరకే పరిమితం కాకుండా మనమంతా ఫోర్స్‌గా మూవ్ కాగలిగితే చాలాబాగుంటుంది. Prakasam District is the most backward district among the 13 districts in whichever index you may take. కాబట్టి ప్రకాశం జిల్లాకు ప్రయారిటీ ఇవ్వాలని ప్రకాశం జిల్లావాసిగా కోరుతున్నాను. ప్రకాశం పంతులుగారి 142వ జయంతి సందర్భంగా వాళ్ల మనవరాలిని తీసుకుని వచ్చి చూపిస్తున్న ఈ నేపథ్యంలో ఆ జిల్లాని అభివృద్ధి పథాన నడిపించవలసిన బాధ్యత హోంమంత్రిగారిమీద ఉందని మనవిచేస్తున్నాను. ఎందుకంటే హోంమంత్రిగారి జిల్లా బాగా అభివృద్ధిచెందిన జిల్లా. అక్కడ పనిచేస్తే ఎవరూ పట్టించుకోరు. మా జిల్లాకు రండి సార్, మీకు రెడ్‌కార్పెట్

వేస్తాము, మా జిల్లాను అభివృద్ధి చేయండి, కరవుమీద చర్చను ప్రకాశం జిల్లావైపు మళ్లించండి. శ్రీ సి. రామచంద్రయ్యగారు అన్నట్లు కడపజిల్లాకు వద్దు. సి.రామచంద్రయ్యగారు శ్రీ వెంకట సతీష్‌కుమార్‌రెడ్డి గారిని మంత్రిని చేయాలని చూస్తున్నారు. వీళ్లిద్దరికీ ఎక్కడో మ్యాచ్‌ఫిక్సింగ్ జరిగింది. చాలా జిల్లాలు వెనకబడి ఉన్నాయి. A Minister should have universality. He is not an R.D.O. Whether it be any Government. He is a Minister for the State. A Minister should have a wider perspective. కాబట్టి దయచేసి కరవు మీద చర్చించే ప్రతి విషయాన్ని అభివృద్ధివైపు నడిపించాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః ఖరీఫ్‌లో రైతులు నష్టపోయారు. చాలా బాధలో ఉన్నారు. రాబోయే రబీ కాలానికి వారికి ఏం చేయాలి, వారికి చేయగలిగే సహాయం ఏమిటి అనేవాటిపై మాత్రమే మాట్లాడండి. వేరే విషయాలపై దయచేసి ఎవరూ మాట్లాడవద్దు.

శ్రీ జి. తిప్పేస్వామి : అధ్యక్షా, కరవుపైన మాట్లాడేందుకు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ దేశంలో కరవుకు కేరాఫ్ అడ్రస్ ఏమిటంటే – అది అనంతపురం జిల్లాయే. శాసనపరిషత్తు ఎక్కడ అని అడిగితే జూబ్లీహాల్ పక్కన అని ఒక అడ్రస్ చెబుతాము, అలాగే, కరవు ఎక్కడ అని అడిగితే అనంతపురం అని చెప్పవలసి ఉంటుంది. మా జిల్లాలో పరిస్థితి హృదయవిదారకంగా ఉన్నది. కడైకల్, రాయదుర్గం ప్రాంతాలలో ఇసుకమేటలు పడుతున్నాయి, ఎడారిగా మారుతున్నది. మడకశిర, కదిరి, పెనుగొండ, పుట్టపర్తి ప్రాంతాలలో త్రాగడానికి నీళ్లు లేక వలసపోతున్నారు. గ్రామాలలో బోర్లు ఎండిపోతున్నాయి. ఈ రాష్ట్రంలో ఏ జిల్లాలో కూడా 1500అడుగుల లోతుకు బోర్లు వెయ్యరు. కేవలం మడకశిర, హిందూపురంలలో మాత్రం 1500అడుగులకు బోర్లు వేస్తున్నారు. పశువులను కూడా కబేళాకు తరలిస్తున్నా కొనేవాళ్లు లేరు, మరోపక్క త్రాగడానికి నీళ్లు లేవు, ఈ సమయంలో నేను ప్రభుత్వాన్ని వెంటనే యుద్ధప్రాతిపదికన గడ్డి కేంద్రాలను ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. త్రాగునీటికోసం ట్రాన్స్‌పోర్టేషన్ కూడా కష్టమవుతోంది. త్రాగునీటికి నిధులు కేటాయించారు. మరిన్ని నిధులను కేటాయించి బోర్లద్వారా కూడా నీటిని సరఫరా చేసే కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా కోరుతున్నాను. శాశ్వత పరిష్కారంగా హంద్రీనీవా సుజలస్రవంతి ఒకటవ దశపూర్తయి నీళ్లు వస్తున్నాయి, రెండవదశ కూడా పూర్తిచేస్తే వెంటనే గ్రౌండ్‌వాటర్ పెరిగి, త్రాగునీరు, సాగునీటికి ఉపయోగపడుతుందని మనవిచేస్తున్నాను.

1.00 PM

అదే విధంగా, ఆ గ్రామం నుంచి 50 శాతం మంది జనాభా అంటే దాదాపు 400 మంది బెంగుళూరుకు, మద్రాసుకు వలసపోయారు. వారందరినీ అక్కడే ఉంచడం కోసం, వలసలను అరికట్టడం కోసం వెంటనే ప్రభుత్వం ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. పథకం ద్వారా ఎక్కువ నిధులను కేటాయించి ఈ పనులను చేపట్టవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, అనంతపురం జిల్లా అనగానే కరవు జిల్లా అనేది అందరికీ తెలిసిన విషయమే. దేశంలోనే అతి తక్కువ వర్షపాతం కలిగిన జిల్లా అనంతపురం జిల్లా. గౌరవసభ్యులు చెప్పినట్లు, కనేకల్, రాయదుర్గం ప్రాంతంలో గాలికి ఇసుక మేటలు వచ్చి పడుతున్న వాటిని చూస్తే ఆ ప్రాంతం ఎడారి ప్రాంతమేమో అనిపిస్తుంది. వర్షపాతం తక్కువ ఉన్నప్పటికీ, రైతులు మానవులే కాబట్టి ఎంతో ఆశతో వర్షం వస్తుందేమో అని ఎదురు చూస్తున్నారు. అనంతపురం జిల్లాలో వేరుశెనగ ప్రధాన పంట. ఇప్పుడు చూస్తే వర్షాలు లేక అక్కడక్కడ వేసుకున్న

వేరుశెనగ పంటలు కూడా ఎండిపోయాయి. పంటలు ఎండిపోవడం వల్ల, ఎండిపోయిన పంట పశువుల మేతకైనా ఉపయోగపడుతుందని, ఆ ఎండిపోయిన పంటను పశువుల కోసం రైతులు తీసుకురావడం జరుగుతోంది. ఇంత వర్షపాతం తక్కువ ఉన్న ఈ ప్రాంతాన్ని ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో చూడాలని నేను భావిస్తున్నాను. ఉపాధి హామీ అని అంటున్నారు గాని, ఆ ఉపాధి హామీ అవినీతి చర్యగా ఉంది. ఆ ఉపాధి హామీ పథకాన్ని రైతులకు అనుసంధానం చేస్తే తప్ప, రైతులు బాగుపడలేరు. ఎందుకంటే, కరవు జిల్లా కాబట్టి ఎక్కడా కూలీ దొరకక పోవడంతో రైతులు వలసపోయే పరిస్థితిలో ఉన్నారు. ఉదాహరణకు, నేను రెండు ఎకరాలు వరి వేసుకుంటే, అందులో పండిన వరిలో దాదాపుగా 11 మూటల వరి గింజలను కూలీలకే ఇస్తే, మా పరిస్థితి ఏమిటో ఒకసారి ఆలోచన చేయాలి. రవాణా ఖర్చులు కూడా మేమే పెట్టుకోవాలి. కాబట్టి, కరవు పరిస్థితులు ఉన్న చోట ప్రభుత్వం వెంటనే కావలసిన అన్ని సహాయక చర్యలను చేపట్టాలి.

నేడు ఉద్యానవన శాఖ అనంతపురం జిల్లాలో పండ్ల తోటలను ప్రోత్సహిస్తోంది. అనంతపురం జిల్లాలో అనేక రకాల పండ్ల తోటలు ఉన్నాయి. ఇక్కడ అందుబాటులో ఉన్న పండ్లన్నీ అనంతపురం జిల్లాల్లోనే పండుతాయి. అందులో కూడా రుచికరమైన పండ్లు దొరుకుతాయి. కానీ, బోర్లలోని నీరు కూడా అడుగంటిపోవడం వల్ల ఈరోజు పండ్ల తోటలన్నీ కూడా ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయి. ఒక రైతు ఎనిమిది ఎకరాలలో పంటను పండించడం కోసం 15 బోర్లను వేల అడుగుల లోతుకు త్రవ్వించడం జరిగింది. ఆ 15 బోర్లు కూడా ఎండిపోవడం జరిగింది. చీనీ చెట్లన్నీ కూడా ఎండిపోవడం జరిగింది. ఆ రైతు మళ్లీ ఏవిధంగా లేచి నిలబడగలడో ప్రభుత్వం ఒకసారి ఆలోచన చేయాలి. పండ్ల తోటలను ప్రోత్సహిస్తామని అంటున్నారు. తప్పకుండా ప్రభుత్వం పండ్లతోటలను ప్రోత్సహించాలి. పండ్ల తోటల్లో పండ్లు సరిగా కాచే సమయంలోనే నీలం, హెలెన్ అనే పేర్లతో తుఫానులు, ఈదురు గాలులు వస్తున్నాయి. కానీ, అవి చేసే భయంకరమైన దృశ్యం ఏమిటంటే, పండ్లు చేతికి అందేటువంటి సమయంలోనే అరటి గెలల లాంటి పండ్లు అన్నీ ఆ ఈదురు గాలులకు పడిపోవడం జరుగుతోంది. 2011, 2012వ సంవత్సరంలో అందవలసిన పంట నష్ట పరిహారం రైతులకు ఇంతవరకూ కూడా అందలేదు. అది చాలా బాధాకరం. ఆ రెండు సంవత్సరాలలో పంట నష్టపరిహారం చెల్లించనప్పుడు, ఆ పండ్ల తోటల రైతులు ఏవిధంగా బ్రతుకుతారో ప్రభుత్వం ఒక్కసారి ఆలోచన చేయాలి. వీలైనంత త్వరగా ఆ రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మనిషికి భోజనం లేకపోయినప్పటికీ, నీరు త్రాగి కొంతకాలం బ్రతకగలడు. కానీ, ఈరోజు అనంతపురం జిల్లాలో ఏ ప్రాంతానికి పోయినా కూడా త్రాగునీటి సమస్య చాలా భయంకరంగా ఉంది. వెయ్యి అడుగుల మేర బోర్లను త్రవ్వినా, ఎక్కడా త్రాగడానికి గుటికెడు నీరు లేనటువంటి పరిస్థితి ఉంది. గ్రామీణ నీటి సరఫరా శాఖ వారు కూడా ప్రభుత్వం దగ్గర ఏమాత్రం నిధులు లేవని చెబుతున్నారు. పి.ఏ.బి.ఆర్ డ్యాము, మిడ్ మానేరు, హంద్రీనీవా ఈ మూడు జలాశయాల ద్వారా అనంతపురం జిల్లాలో చెరువులన్నీ నింపితే సాగునీరు లేకున్నా త్రాగునీరన్నా వస్తుంది. చెరువులు నింపితే బోర్లలో కూడా నీటిమట్టం పెరుగుతుంది. ప్రస్తుతం తుంగభద్ర డ్యాము నుండి నీటిని వదులుతున్నారు. మాకు అవసరమయ్యే 80టి.ఎం.సి.ల నీటిని తప్పనిసరిగా ఇస్తే మా చెరువులన్నీ నిండుతాయి. కావలసినది 80 టి.ఎం.సి.ల నీరైనా, ప్రస్తుతం ఇచ్చేది 10 టి.ఎం.సి.ల నీరే. దానిలోనుండి కె.సి. కెనాల్ కోసమని కడప జిల్లా వారు కొంత నీటిని తీసుకువెళుతున్నారు. కాబట్టి, ప్రభుత్వం త్రాగునీటి మీద దృష్టి పెట్టి తప్పనిసరిగా అనంతపురం జిల్లాలో ఉన్న అన్ని చెరువులను నింపాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య : కడప మరియు రాయలసీమ ప్రాంతంలోని ఇతర జిల్లాల గురించి నేను ఎందుకు ప్రస్తావించానంటే, ఇతర ప్రాంతాలతో పోలిస్తే ఆ ప్రాంతంలోని కరవు పరిస్థితి మాకు కళ్లముందు కనిపిస్తోంది. నేను అంత chauvinisticగా ఆలోచించి మాట్లాడేవాడిని కాదు. కానీ, కరవు అంటేనే ఈనాడు రాయలసీమ ప్రాంతం అనే విధంగా ఉంది. అందువల్లనే రాయలసీమ ప్రాంతం గురించి కొద్దిగా ఫోకస్డ్‌గా నేను మాట్లాడడం జరిగింది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, నేను మాత్రం ఏ ఒక్క జిల్లా గురించి కాకుండా ఆంధ్రప్రదేశ్ మొత్తం గురించి మాట్లాడదలచుకున్నాను. అవి కూడా సూచనలే. తెలంగాణ, రాయలసీమ మరియు ఆంధ్రప్రదేశ్ మూడు ప్రాంతాల సమస్యల గురించే నేను మాట్లాడదలచుకున్నాను. ఎందుకంటే, కొన్ని జిల్లాల్లో వర్షాలు కూడా సరిగా రావు. కొన్ని జిల్లాల్లో జీవ నదులు కూడా లేవు. మరికొన్ని జిల్లాలకు కాలువలు పారే పరిస్థితి కూడా లేదు. ఇలా రకరకాలుగా ఉన్నటువంటి పరిస్థితి గురించి మనందరికీ తెలిసిందే. అయితే, ప్రకృతి ఏవిధంగా విలయతాండవం చేస్తుందో మీ అందరికీ తెలుసు. ఒక ప్రాంతంలో వర్షం లేకపోవడం నష్టం. మరొక ప్రాంతంలో వర్షం ఎక్కువై వరదల్లో మునిగిపోయే నష్టం. వర్షం ఎక్కువై వరదల్లో మునిగిపోయే జిల్లాలు చూస్తే, గోదావరి జిల్లాలు, గుంటూరు, కృష్ణా లాంటి కొన్ని జిల్లాలు ఉన్నాయి. తెలంగాణాలో కూడా అనుకోకుండా వరదలొచ్చి మునిగిపోయిన పరిస్థితులు ఉన్నాయి. పండిన పంట మునిగిపోవడం వల్ల నష్టం మరింత ఎక్కువగా ఉంటుంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుంటే అసలు వర్షం లేకుండా, పశువులకు కూడా మేత లేకుండా కరవు రావడం అనేది ముఖ్యమైన సమస్య.

ఆనాడు బ్యాంకులను జాతీయం చేయడం వల్ల ప్రజానీకానికి అవి ఉపయోగపడతాయని అనుకోవడం జరిగింది. ఆ జాతీయ బ్యాంకులు, చిన్న బ్యాంకులు సైతం ఈనాడు బడాబాబులు, బడా పారిశ్రామిక వేత్తలకే కొమ్ముకాస్తున్నాయనేది మనమంతా గమనించాలి. కరవు వచ్చి పంట నష్టపోయిన రైతంగానికి రుణాలు ఇవ్వడానికి బ్యాంకులన్నీ వెనకడుగు వేస్తున్నాయి. నేడు హోంశాఖ మంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా ఉన్న వారు రాష్ట్రంలో ఉన్న కరవు పరిస్థితి గురించి వివరణ ఇవ్వడం, దీనిపై సభలో మాట్లాడడానికి తమరు అవకాశం ఇవ్వడం నిజంగా చాలా సంతోషకరమైన విషయం.

మ.1.10

వేస్తున్న పంటలకు గిట్టుబాటు ధర లేక కొంత, పంటలు పండక కొంత, అధిక వర్షాలకు పంటలు మునిగిపోయి కొంత రైతులు నష్టపోతున్నారు కాబట్టి వీటన్నింటిని ప్రభుత్వం పరిగణనలోనికి తీసుకోవాలి. ప్రధానమంత్రి అయినా, రాష్ట్రపతి అయినా, నేనైనా, ఇంకెవరైనా వారికి ఆకలేసినప్పుడు ముందుగా గుర్తుకొచ్చేది రైతే. ఎందుకంటే ఆహారధాన్యాలు పండించేది రైతే. రాగులు, సజ్జలు, జొన్నలు, వరి, కూరగాయలు , పాలు, పెరుగు వంటివి కూడా రైతుల కృషి ఫలితమే కాబట్టి వారిని కష్టాల నుంచి నివృత్తి చేసే ప్రయత్నం చేయడంతోబాటు సకాలంలో వారికి రాయితీలు కల్పించాలి. కరవు ప్రాంతాలలో ఉన్న రైతులకు ప్రభుత్వపరంగా ఎక్కువ సహాయాన్నందించాలి. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలలో ఈ రోజు వరకు కూడా వరి నారు పోయలేదు. ఇప్పటివరకు వరి నారు పోయకపోతే పశువులకు మేత ఎక్కడి నుంచి వస్తుంది? మనుషులకు

కూడా ఆహార కొరత ఏర్పడే అవకాశమున్నది. కేంద్ర ప్రభుత్వంలో కూడా మనం భాగస్వాములుగా ఉన్నాం కాబట్టి సంబంధిత మంత్రిగారు కేంద్ర ప్రభుత్వంతో చర్చించి బ్యాంకులు రైతులకు రుణాలందించే చర్యలు తీసుకోవాలి. బ్యాంకులు తమ ఇష్టం వచ్చినట్లుగా వారు వ్యవహరించకుండా, కేవలం హైదరాబాదు నగరానికే ఉపయోగపడే చెడు ఆనవాయితీని ప్రక్కకుబెట్టి, ఒక వ్యాపారస్థునికి రూ.1000/- కోట్లు రుణంగా ఇస్తున్నప్పుడు రైతుకు రూ.50,000/- ఇవ్వడానికి బ్యాంకులు ఎందుకు వెనకాడుతున్నాయని నేను ప్రశ్నిస్తున్నాను. కాబట్టి రాష్ట్ర రైతులకు ఒక్కొక్కరికి వెంటనే రూ.1,00,000/-మంజూరు చేయించడంతోబాటు సబ్సిడీలు ఇప్పించి, నష్ట పరిహారం కూడా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం, ప్రకాశం, నెల్లూరు మరియు చిత్తూరు)ః అధ్యక్షా, అధ్యక్షులవారు చిట్టచివరికి కరవుకు సంబంధించిన చర్చలో అభిప్రాయం చెప్పడానికి నాకు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. కరవుకు సంబంధించి చాలా మంది సభ్యులు విపులంగా చాలా మంచి సూచనలు చేశారు. కరవు అనగానే ముందుగా గుర్తుకొచ్చేది రాయలసీమ. రాయలసీమ అంటే అనంతపూర్, చిత్తూరు వంటి జిల్లాలలో సాగునీరే కాకుండా తాగునీటికి కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి మనకు అన్ని అవకాశాలున్నప్పటికీ మనకు త్రికరణశుద్ధిలేని కారణంగా కొన్ని అంశాలను మీ ముందు ఉంచదలచాను. గాలేరు - నగరి పనులు ఇప్పటివరకు 60 శాతం మాత్రమే పూర్తయ్యాయి. గత సంవత్సరం కేటాయించిన బడ్జెట్‌తో పోల్చుకుంటే నామమాత్రంగా కేవలం పనులు ప్రారంభించడానికే వీలులేని విధంగా ఉన్నాయి. ఇప్పుడు హంద్రీ–నీవా, గాలేరు-నగరి గురించి చర్చించుకోవలసి వస్తున్నది. ఈ ప్రాజెక్టులు పూర్తి చేసుకుంటే చిత్తూరు పడమటి ప్రాంతానికి, అనంతపూర్ జిల్లాకు సాగునీరు, త్రాగునీరు సమస్యలు ఉండవు.

అదే విధంగా, రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వలేదని సభ్యులు ప్రస్తావించారు. చెరకు కర్మాగారాలకు చెరకు సరఫరా చేసిన రైతులకు చెరకు కర్మాగారాలు డబ్బులు చెల్లించక బకాయిలు గత ఇరవై సంవత్సరాలుగా ఉన్నాయి. చిత్తూరు జిల్లాలో ప్రధానమైనది చెరకు సాగు. చెరకు తోటలకు నీళ్లు కట్టి చెరకు సాగు చేసి, చెరకుతో బెల్లం తయారుచేయడానికి ఎంత కష్టపడతారనేది నేను కూడా ఒక రైతు బిడ్డగా చెబుతున్నాను. చెరకును కర్మాగారాలకు చేరవేసినందున ఒక్కొక్క కర్మాగారం నుంచి సుమారు ఆరేడు కోట్ల రూపాయలు రైతులకు బకాయిలున్నాయి. రైతులకు బకాయిలు చెల్లించకుండానే చక్కెర కర్మాగారాలు కూడా మూతపడిన పరిస్థితులున్నాయి. చెరకు బకాయిలు ఇప్పించడంలో గత పది, పదిహేను సంవత్సరాలుగా ప్రభుత్వం నిద్రపోయింది. కనీసం ఈ సంవత్సరమైనా వాటి గురించి ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవలసిన అవసరమున్నది.

ప్రకాశం జిల్లాలో పొగాకు పంట ఫెయిల్యూర్ తరవాత కేంద్ర వ్యవసాయ శాఖ చెరకు సాగును ప్రోత్సహించింది. ఇప్పుడు అక్కడ సాగు చేసిన చెరకు కోల్డ్ స్టోరేజ్‌లో ఉన్నది. ఆ కోల్డ్ స్టోరేజ్ బకాయిలను తీర్చుకునే విధంగా దానికి కనీస గిట్టుబాటు ధరలు వాటికి కల్పించకపోవడం ప్రధాన సమస్యగా ఉన్నది. అదే విధంగా రైతులకు నష్ట పరిహారం చెల్లించడంలో కూడా కౌలు రైతులు నష్టపోయి పెత్తందారులే ఆ అవకాశాన్ని పొందుతున్నారు. కాబట్టి ఈ నూతన ప్రభుత్వం

సంబంధిత అంశం గురించి అధ్యయనం చేసి కౌలు రైతులను ఆదుకొనేలా చర్యలు తీసుకోవలసిన అవసరమున్నది. అంతే కాకుండా తాగునీరు అతి ప్రధానమైనది. చిత్తూరు జిల్లాలోని అన్ని గ్రామాల ప్రజలు తమ దైనందిన అవసరాలకోసం నీటి ట్యాంకర్లతో నీటిని రవాణా చేసుకుంటూ తాగునీటి అవసరాలు తీర్చుకుంటున్నారు. ఇది చాలా దారుణమైన పరిస్థితి. తాగునీటి సమస్య కూడా కరవులో ఒక భాగం కాబట్టి అర్థవంతంగా ఆగిపోయిన కండలేరు రిజర్వాయరు పనులను పూర్తిచేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ అంగర రామమోహన్ : గౌరవ సభ్యులు ఎం.వి.యస్ శర్మగారు, రామచంద్రయ్యగారు, ప్రభాకర్‌రావుగారు, తిప్పేస్వామిగారు, నన్నపనేని రాజకుమారిగారు కరువుగురించి మాట్లాడారు. అనంతపూర్ కరువుకు కేరాఫ్ అడ్రస్ అని తిప్పేస్వామిగారు చెప్పారు. మా పశ్చిమగోదావరి జిల్లా కూడా సస్యశ్యామలమైన జిల్లా అని అందరూ అనుకుంటారు. కానీ అక్కడ కూడా రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఈ సంవత్సరం తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలోని పది మండలాలలో పంట విరామం ప్రకటించారు. ఆఖరుకి రైతులు నీళ్ళు రాకపోతే పంటవేసుకోలేకపోతున్నారు. సబ్సిడీలు ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలి. లేకపోతే మా జిల్లాలో 10 ఎకరాలున్న రైతు పరిస్థితి కన్నా కూడా ఒక సోడా కొట్టున్న వారి పరిస్థితే మెరుగ్గా ఉంటుంది. ఎందుచేతనంటే అతనికి రోజూ సంపాదన ఉండి రొటేషన్ ఉంటుంది. 10 ఎకరాలున్న వాడికి ఆస్తి ఉందని చెప్పుకోవడానికే తప్ప పంట చేతికి రావడంలేదు. మా జిల్లాలో కూడా తీవ్ర ఇబ్బందికర పరిస్థితిలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ నిమ్మకాయల చిన రాజప్ప : అధ్యక్షా, ఈరోజు చర్చలో సతీష్‌రెడ్డిగారు, శర్మగారు, రామచంద్రయ్యగారు, శ్రీనివాసులు నాయుడుగారు, ప్రభాకర్‌రావుగారు, తిప్పేస్వామిగారు, శమంతకమణి గారు, నన్నపనేని రాజకుమారిగారు, శ్రీనివాసులు రెడ్డిగారు, అంగర రామమోహన్‌గారు పాల్గొని మంచి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈరోజు ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ కరువు మీద సమావేశం నిర్వహించి ప్రతి సారీ ఎదుర్కొంటున్న ఈ కరువును అధిగమించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు లాంగ్ టర్మ్, షార్ట్ టర్మ్ అని రెండు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ రోజు కరువుకు సంబంధించి ఆదుకోవడం కోసం త్రాగునీటికి రు.17.55 కోట్లు కేటాయించి మంచినీటి సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో నిర్ణయం తీసుకోవడం, అలాగే రైతులకు విత్తనాలను కూడా 50 శాతం సబ్సిడీకి అందచేయాలనీ, వీటిని పరిశీలిస్తున్నామని తెలియజేస్తున్నారు. రాయలసీమ ప్రాంతంలో 2014-15 సంవత్సరంలో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు కింద రు.314.54 కోట్లు ప్యాకేజీ ప్రణాళిక చేయడం జరిగింది. అదే విధంగా ఉద్యానవన శాఖ కూడా రు.103.36 కోట్లు స్పెషల్ ప్రాజెక్టు కింద ప్రణాళిక చేయడం జరిగింది. అంటే ఇదంతా కూడా అమలుచేసి ఈ రాయలసీమ ప్రాంతాన్ని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో చంద్రబాబునాయుడుగారు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

మ 1.20

రాయలసీమ ప్రాంతానికి వచ్చేటప్పటికి రామచంద్రయ్యగారు చెప్పినట్లు 800, 1000 అడుగులు వెళితే కానీ బోరు పడని పరిస్థితి. సతీష్‌గారు బోర్లు వేయించమని చెప్పారు. కానీ అక్కడ బోర్లు వేసే పరిస్థితిలేదు. భూగర్భ జలాలను కచ్చితంగా పెంచుకోవాల్సిన పరిస్థితి ఉంది.

అందుకే చంద్రబాబునాయుడుగారు వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేసి మిగులు జలాలను మారుమూల ప్రాంతాలన్నింటికీ తీసుకెళ్ళాలనే ఉద్దేశ్యంతో ఉన్నారు. అలాగే పెద్దలందరూ కూడా అనేక సూచనలు చేశారు. అత్యల్ప వర్షపాతం వల్ల రాష్ట్రమంతా కరువుతో ఉంది కాబట్టి తప్పనిసరిగా ఆదుకోవాల్సిన అవసరముంది. కనుక 'పొలం పిలుస్తోంది' అనే కార్యక్రమం ద్వారా రైతులకు సలహాలివ్వడానికి శాస్త్రవేత్తలను, వ్యవసాయ అనుబంధశాఖవారిని, ఇతర శాఖల అధికారులను గ్రామాలకు పంపించి రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుంది. అలాగే రైతులకు బ్యాంకులు రుణాలివ్వడంలేదు. రామచంద్రయ్యగారు కూడా ఈ విషయాన్ని ఇందాక ప్రస్తావిస్తూ రుణమాఫీ వల్ల రుణాలివ్వడం ఆగిపోయిందని చెప్పారు. దానికోసం వెంటనే విత్తనాలు, ఎరువులను సబ్సిడీ ద్వారా అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే ముఖ్యంగా ప్రస్తుతం ఈ పరిస్థితిని అధిగమించడానికి అన్ని చర్యలు తీసుకోవడమే కాకుండా చంద్రబాబునాయుడుగారు పూర్తిగా అవసరమైతే ఇంకా డబ్బు వెచ్చించి కరువును నివారించడానికి చర్యలు తీసుకుంటున్నారు. అలాగే ధాన్యం విషయంలో కూడా చర్యలు తీసుకుంటామని సభా ముఖంగా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : రైతులకు చెల్లించాల్సిన పంటల బకాయిల గురించి అడిగాము.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప : ఆ బకాయిలను తొందరగానే చెల్లించి పంట రుణాలు కూడా ఇప్పిస్తాము.

శ్రీ పాలడుగు వెంకట్రావు : త్రాగునీటి గురించి తీసుకున్న చర్యల గురించి తెలియజేయండి.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప : రు.17.55 కోట్లు వెంటనే రిలీజ్ చేస్తున్నాము. అవసరమైతే ఇంకా ఎక్కువగానే రిలీజ్ చేస్తాము. ఎవరూ కూడా ఇబ్బంది పడకుండా చూస్తాము.

శ్రీ పాలడుగు వెంకట్రావు : అధ్యక్షా, నేను డబ్బు సంగతి మాట్లాడడంలేదు. What are the measures? ఆ మెజర్స్‌కు కొన్ని ఎగ్జాంపుల్స్ ఉన్నాయి. వాటిని తీసుకుని చేస్తే మీరు దీని నుంచి బయటపడడానికి అవకాశముండడమేగాక ప్రజలకుకూడా ఇబ్బంది లేకుండా ఉంటుంది. గతంలో మద్రాసులో కరువువస్తే అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న జయలలితగారు ఆ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వశాఖలను అలర్ట్ చేసి బెజవాడ నుంచి నీళ్ళను తీసుకెళ్ళారు. ఆ సమయంలోనే ఆమెకు 'పురుచ్చి తలైవి' అనే బిరుదు కూడా ఇచ్చారు. దీనినిబట్టి ఆ నీటికరువును ఆమె ఎంత సీరియస్‌గా తీసుకుని చేశారో అర్థమవుతోంది. అలాగే మనం రాయలసీమలో రెయిన్ షెల్టర్స్ ఏర్పాటు చేయడానికి అవకాశముంది. దీనిని సీరియస్‌గా తీసుకుని మీరు పనిచేయాలి తప్ప లాంగ్ టర్మ్స్ అని మాట్లాడడం రాజకీయాలలో వేరు. వెంటనే సీరియస్‌నెస్‌గా తీసుకుని పనిచేయాలి. దానికి ఏ విధంగా చేయాలనేది ఆలోచించి మీరు సాగర్ నుండి కానీ, శ్రీశైలం నుండి కానీ నీళ్ళను తీసుకెళ్ళండి.

## 2014-15 బడ్జెట్‌పై రెండవ రోజు సాధారణ చర్చ

MR CHAIRMAN: Now, General discussion on Annual Financial Statement (Budget) for 2014-2015.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, నూతన రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రప్రథమ బడ్జెట్‌లో ప్రసంగించడానికి అవకాశమిచ్చిన మీకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గౌరవ ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడుగారు ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ ప్రసంగం మీద మాట్లాడడమనేది ఒక చారిత్రాత్మకమైన సందర్భంగా నేను భావిస్తున్నాను. అయితే మనం 23 జిల్లాలకు సంబంధించిన సమైక్య రాష్ట్రంలో ఉన్నప్పుడు రు.1,83,000 కోట్ల బడ్జెట్ ఉంటే, ఇప్పుడు 13 జిల్లాలు ఏర్పడిన తరువాత మనం రు.1,11,824 కోట్ల బడ్జెట్ పెడుతున్నామంటే దీని అర్థం రాష్ట్రం విడిపోతున్నప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆదాయ, వనరులయొక్క కొరత ఉండి నష్టపోతున్నామనే అభిప్రాయానికి ఈ బడ్జెట్‌యొక్క పరిమాణం దోహదపడడంలేదు. అదనంగా పన్నులు కూడా వేయకుండాను, అదనపు వనరుల ద్వారా వచ్చే ఆదాయం లేని పరిస్థితిలో ఈ బడ్జెట్ యొక్క వాల్యూమ్ సైజు రు.1,11,824 కోట్లకి అంటే ఇది మొత్తం సంఖ్యా పరంగానే ఒక ఆశాజనకమైనటువంటి పద్ధతిలో ఉన్నది. ఆచరణలో ఈయొక్క వనరులు సమీకరించుకోవడంలోకానీ, ఎక్స్‌పెండిచర్‌ను జతచేయడంలో కానీ బడ్జెట్‌ను మెయింటైన్ చేయడమనేటటువంటిది ఆచరణకు అతీతంగా ఉన్నట్లుగా నేను భావిస్తున్నాను. అలాగే రాష్ట్రమేర్పడిన తరువాత వాణిజ్య పరమైన, పారిశ్రామికపరమైన కార్యకలాపాలు శరవేగంగా జరిగి రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఆశాజనకమైన పరిస్థితి కూడా మన రాష్ట్రంలో లేదు.

అదే విధంగా మనం కరువుమీద చాలా తీవ్రంగా చర్చించుకున్నాము. పంటలు పండే పరిస్థితికానీ, పరిశ్రమల స్థాపనకానీ, కరెంటు సౌకర్యంకానీ లేదు. ఇటువంటి పరిస్థితులలో అదనపు ఆదాయాన్ని చేకూర్చుకునే అవకాశం కూడా లేదు. అలాగే ఈ రు.1,11,824 కోట్లలో రు.85,151 కోట్లు ప్రణాళికేతర వ్యయంగాను, రు.26,673 కోట్లు ప్రణాళికా వ్యయంగాను ఉంది. అంటే దాదాపు మూడింతలు ప్రణాళికేతర వ్యయం కాగా, 1/3 ప్రణాళికా వ్యయంగా ఉండడమనేది బడ్జెట్‌కు ఆరోగ్యకరమైనటువంటి సూచిక కాదనే విషయాన్ని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేయదలచుకున్నాను. ఇదేగాక ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యమైన పిపిపి మోడల్‌లో కానీ, ప్రత్యక్ష పెట్టుబడులు, విదేశీ పెట్టుబడుల ఆధారంగా కానీ మౌలిక వసతుల కల్పనను ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ఉన్నట్లుగా ఈ బడ్జెట్ ప్రసంగంద్వారా అర్థమవుతోంది. కానీ ఇది ఆచరణ సాధ్యమయ్యే విషయంకాదు. ఎందుకంటే ప్రపంచ వ్యాప్తంగా కానీ, లేదా మన భారతదేశంలో కానీ, ఈ పిపిపి మోడల్‌లో కానీ, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులద్వారా కానీ అభివృద్ధి చెంది, దారిద్ర్యాన్ని ఎదుర్కొన్నటువంటి ఒక్క దేశం కానీ, ఒక్క రాష్ట్రం కానీ మనం చరిత్రలో చూడలేదు.

మన రాష్ట్రంలో ఉన్నటువంటి ధరణీ కుబేరులు అంటే కార్పొరేట్ సెక్టార్ యొక్క ఉక్కు కౌగిలిలో మన ఆర్థిక వ్యవస్థని పెట్టి మార్కెట్ దోపిడీ శక్తులయొక్క ప్రయోజనానికి ఈ ప్రభుత్వ విధానాలు ఉపయోగపడే అవకాశాలను ఈ బడ్జెట్ కల్పిస్తున్నది. అయితే నిజంగా ప్రజలు అధిక ధరలతో, నిరుద్యోగంతో, అవిద్యతో బాధపడుతున్నారనే అంశాలను అడ్రస్‌చేయడానికి ప్రభుత్వ పెట్టుబడులు పెట్టి, ప్రజలయొక్క కొనుగోలు శక్తిని పెంచి తద్వారా దాని కనుకూలమైనటువంటి

బడ్జెట్ సూచనలు, కేటాయింపులు చేసినందువల్ల రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ చేస్తారా? సంతోషాంధ్రప్రదేశ్ చేస్తారా అనేటటువంటి దానికి మార్గముండదు. కానీ నేను అభిప్రాయపడుతున్నదేమంటే ఉమర్‌ఖయ్యూంగారు తన ప్రేయసి సాకీ గురించి 'నరకానికైనా నడిచిరానా నీతో సాకీ' అని అన్నారు. అంటే తను ఇష్టంగా ప్రేమించేటటువంటి ప్రియురాలు నరకంవైపు నడుస్తోంటే, అది నరకం కానీ, మరేదైనా కానీ నువ్వు ఎటుపోతే నేను అటే వస్తాననే ఒక భావాన్ని రొమాంటిక్‌గా చెప్పినటువంటి విషయాన్ని చూస్తే కార్పొరేట్‌యొక్క ఉక్కు కౌగిలిలో ఈ ప్రభుత్వాలు నరకంవైపు ప్రజల్ని నడిపించే మార్గాన్ని ఎన్నుకోవడం చాలా దురదృష్టకరమైన విషయమని నేను ఈ సందర్భంగా మనవి చేయదలచుకున్నాను.

మ.1.30

అలాగే, ఈ ప్రసంగంలో 2020 విజన్ డాక్యుమెంట్ గురించి ఉంది. దాన్ని ఆ తరువాత 2029కి అడ్వాన్స్ చేసి, ఆ ప్రకారంగా మేము మార్గాన్ని ఎంచుకున్నామని వారు చెబుతున్నారు. 2020 విజన్ డాక్యుమెంట్‌ని ప్రవేశ పెట్టిన తరువాతనే అక్కడున్నటువంటి (అధికార పక్షంలో) తెలుగుదేశం పార్టీ ఇక్కడకు (విపక్షంలోకి) వచ్చింది. 2020 డాక్యుమెంట్ ప్రవేశపెట్టి వ్యవసాయం, పరిశ్రమలు, టూరిజం, హైటెక్కు, వీటి గురించి, వాటి గురించి తెగ పొగిడి అన్నీ చేసిన తరువాత కూడా అక్కడున్నటువంటి వాళ్ళు దురదృష్టవశాత్తూ ఇక్కడకి (ప్రతిపక్షంలోకి) వచ్చేశారు. 2029కి తమ విధానాన్ని ఎక్స్‌టెండ్ చేసి, అదే తోవలో నేనూ పోతానంటే, 2019 నాటికే మళ్లీ వాళ్ళు ఇటొస్తారనే(విపక్షంలోకి) విషయాన్ని వాళ్ళు గుర్తు పెట్టుకుని ప్రజల వైపుకు చూడాలి. ప్రజల కొనుగోలు శక్తిని పెంచేందుకు, అధిక ధరలు కట్టడి చేసేందుకు, నిరుద్యోగాన్ని నిర్మూలించేందుకు కావాల్సిన సరైన మార్గాలను ఈ ప్రభుత్వం అవలంభించాల్సిన అవసరముందని మనవి చేస్తున్నాను.

ఇంక ఈ బడ్జెట్ ప్రసంగం విషయానికి వస్తే, గత ప్రభుత్వం చేసినటువంటి అన్యాయాలు, దౌర్జన్యాలు, మోసాలు, ఘోరాలు, నేరాలు అని 5 పేజీలు కేటాయించారు. కానీ, నేను చదువుకున్న దాని ప్రకారంగా బడ్జెట్ అనంటే గత సంవత్సరపు ఆదాయ వ్యయాలు, ప్రస్తుతం దాని నడక, రాబోయే సంవత్సరానికి సంబంధించిన ఆదాయ వ్యయాలు, వీటి తాలూకు స్టేట్‌మెంట్ ఆఫ్ అకౌంట్స్‌కు సంబంధించిన వివరాలు ప్రసంగంలో ఉండాలి. కానీ, దాంట్లో కూడా కూర తక్కువ, మసాలా ఎక్కువ చేసి రాజకీయాల్ని కలిపి, దుష్ఫలితాలన్నింటికీ ఇతరుల్ని బాధ్యులు చేసి, సత్ఫలితాలన్నింటికీ కూడా మేమే బాధ్యులమనేటటువంటి స్వోత్కర్ష-పరనింద అనేటటువంటి సిద్ధాంతమేదైతే ఉందో, దీన్ని మనం తిప్పి కొట్టాల్సిన అవసరముంది. ఎందుకంటే, రాష్ట్ర విభజన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సినటువంటి ప్రయోజనాల గురించి ఈ సభలో మనం చర్చించాము. జిల్లాల వారీగా, రంగాల వారీగా మేం మా పార్టీ తరఫున రాతపూర్వకంగా ఇచ్చాం. ఇక్కడ ప్రసంగంలో కూడా చెప్పామనే విషయాన్ని మీరు రికార్డులు పరిశీలిస్తే తెలుస్తుంది.

నేను ఈ రోజున అడుగుతున్నాను. ఆ రోజున కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి పెద్దలు గానీ.. ఈ పరిస్థితుల్లో చరిత్రను వక్రీకరించే ప్రయత్నం ఈ బడ్జెట్ స్పీచ్‌లో అనవసరమైనటువంటి సందర్భాన్ని తీసుకుని పెట్టడమనేది సరైంది కాదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏం కావాలనే విషయంలో, షెడ్యూలు-8, 9, 10 క్రింద గానీ, రాష్ట్రపతి గారు ఇక్కడకి పంపించిన బిల్లు మీద గానీ మీ అభిప్రాయాలు చెప్పండని కోరినప్పుడు, దాని మీద ప్రసంగిస్తే, ఎక్కడ బిల్లును ఆమోదించినట్లు ముద్ర పడిపోతారన్న రాజకీయ కోణంతో ఆలోచించి కాంగ్రెస్ పార్టీ గానీ, తెలుగుదేశం పార్టీ గాని, ఇక్కడున్న ఇతర రాజకీయ పార్టీలకు సంబంధించిన వారు గానీ ఆ రోజున

ఆ రకమైన కప్పదాటు వైఖరి అవలంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జిల్లాల వారీగా, మండలాల వారీగా రావాల్సిన ప్రయోజనాల్ని ప్రభుత్వం ద్వారా బిల్లులో ఇన్‌కార్పోరేట్ చేసుకోవాల్సిన అంశాల్ని తీవ్ర నిర్లక్ష్యం చేసిన విషయంలో తెలుగుదేశం పార్టీ ఎవ్వరికీ తీసిపోదనే వాస్తవాన్ని పాలకపక్షంలో ఉన్నటువంటి తెలుగుదేశం వారు గుర్తించి, ఇతరులను నిందించేటటువంటి కార్యక్రమానికి స్వస్తి పలకాలని కోరుతున్నాను. జరిగిందేదో జరిగిపోయింది. ఒక చారిత్రక నిర్ణయం జరిగిపోయింది. రాష్ట్రం విడిపడిపోయింది. ఎన్నికలు జరిగాయి. మీ చేతికి ప్రజలు తాళాలిచ్చారు. తాళాలిచ్చినప్పుడు దాన్ని ఏవిధంగా ముందుకు తీసుకుపోవాలన్న విషయంలో అందరి సహకారంతో మీరు ఆలోచన చేయాలి. లేక మీ యొక్క సహకారంతోనన్నా ఆలోచన చేసుకోవాలి. అంతేగానీ, ఇప్పటికే రెండు నెలలు అయిపోయి, మూడవ నెల వస్తున్నా గానీ, ఇదే కార్యక్రమం చేయడం మంచిది కాదు. వెనకటి రోజుల్లో అన్యాయం జరిగింది, కేంద్రం అన్యాయం చేసింది అనడం సరి కాదు. అన్యాయం జరిగింది కాబట్టే మీరు అక్కడకి (అధికార పక్ష స్థానంలోకి) పోయారు. అన్యాయం జరిగినా కూడా మీరు దాని మీదే సవారీ చేస్తూ పోతుంటే, మిమ్మల్ని మళ్లీ ఇక్కడకి (విపక్షంలోకి) తీసుకువచ్చే రోజులు దగ్గర పడతాయి.

మిస్టర్ ఛైర్మన్ః ఎన్ని పేజీలు రాశారండీ?

శ్రీ పి.జె. చంద్రశేఖర్ రావుః 4 పేజీలు రాశారు సార్. మిగతా దాంట్లో కూడా అక్కడక్కడా కలుపుతూ వచ్చారు. వ్యవసాయం, పరిశ్రమలు, వాణిజ్యం, విద్యా, వైద్యం వంటి విషయాల్లోకి వచ్చినప్పుడు కూడా అక్కడక్కడా అసలు ఆ విషయాలను తాకకుండా, ప్రస్తావన లేకుండా మాట్లాడటం వారికి అలవాటుగా మారింది. ఆ ఎన్నికల ప్రచార ఊపు ఏదైతే ఉందో, అది ఆగడానికి ఇంకొంచెం టైము పడుతుందేమో నాకు తెలియదు. సడన్‌గా ఆగాలంటే కొంచెం ఇబ్బందౌతుందేమో. ఆ ఎన్నికల ప్రచార సరళి ఇంకా కొనసాగించడం ఏదైతే ఉందో...

మిస్టర్ ఛైర్మన్ః అది కాదు రామచంద్రయ్యా.. చంద్రశేఖర్ రావు గారు కావాల్సిందేదో చాలా సున్నితంగా చెబుతాడు. కొంతమంది చెప్పేదాంట్లో పాయింటు ఉండదు.

శ్రీ సి. రామచంద్రయ్యః అవును సార్.. వారు డైరెక్టుగా పాయింట్ చెబుతారు.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావుః సార్, నా మనవేమంటే – ఏ విధానాల ప్రాతిపదిక మీద 9 సంవత్సరాలు మీరు పరిపాలన చేసారో, వాటి నేపథ్యంలో మిమ్మల్ని చరిత్రలో ఎన్నడూ లేనంతటి తక్కువ స్థానాలకు పెట్టి, ప్రజలు మా పక్కకు నెట్టారో, ఏ పరిస్థితుల్లో అక్కడున్నటువంటి కాంగ్రెస్ పార్టీ వాళ్లను ఇక్కడకు తీసుకువచ్చి మా పక్కకు పెట్టారో, ఈ పరిస్థితులన్నింటినీ పరిశీలన చేసుకుని, తెలుగుదేశం పార్టీ గాని, కాంగ్రెస్ పార్టీ గానీ ఏ విధానాలైతే అవలంబించిందో, ఈ కుర్చీలు తారుమారౌతూ ఉన్నాయో, అలా కాకుండా భద్రంగా పెట్టుకోవాలంటే ప్రజలను భద్రంగా పరిపాలించుకోవాలంటే, ఒక మంచి స్వర్ణాంధ్రప్రదేశో, సంతోషాంధ్రప్రదేశో తీసుకురావాలంటే తమ విధానాల్లో చేసుకోవాల్సిన అవసరముంది. ఆ మార్పులేమిటి అని చెప్పే దగ్గర, మా విధానాల్లో మార్పులేమీ చేసుకోలేదు, మేం 9 సంవత్సరాలు బ్రహ్మాండంగా పరిపాలించాము, ఈ రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌కు బెత్తెడు దూరంలో ఆగిపోయింది. అప్పుడు కాంగ్రెస్ వాళ్లు వచ్చి, ఆ బెత్తెడు దూరాన్ని గజం దూరం వెనక్కు లాగారు. ఇప్పుడు నేను దాన్ని మొత్తం మీటరు దూరం ముందుకు తీసుకుపోతాను అని చెబుతున్నారు.

అందుకే నేను మనవి చేసేదేమంటే – నరకానికి రహదారి చాలా అందంగా ఉంటుంది. చెట్లుతో ఉంటుంది. పిట్టలతో ఉంటుంది. కూపంలో దిగబడిపోతే మళ్లీ లేవడం కష్టమౌతుంది. మళ్లీ లేవాలంటే మీకు 10 సంవత్సరాలు పట్టింది. గత చరిత్రని, గత పద్ధతుల్ని రివైజ్ చేసుకుని, మీకిచ్చిన సువర్ణావకాశాన్ని ప్రజల కోసం వినియోగించి, ఈ చరిత్రలో మిగిలిపోతారా? లేదా మా భాట అదే. మేము ధరణీ కుబేరుల ఉక్కు కౌగిలిలో రసానందం పొందుతున్నామని మీరు చెబితే, త్వరలో మీరు అదృశ్యమైపోయే ప్రమాదముందని మా మిత్రులకు చెప్పదల్చుకున్నాను. బ్రతిమలాడదలుచుకున్నాను, విజ్ఞప్తి చేయదలుచుకున్నాను. దయచేసి గమనించండి. 9 సంవత్సరాలు పరిపాలించిన తరువాత, మీరు ఏ విధానాల్ని అవలంబించారో, ఆ విధానాలకి వ్యతిరేకంగానే మీకు ప్రజలు ఓట్లు వేసి ఇవతలికి పెట్టారు. అదే విధానాలు కాంగ్రెస్ పార్టీ అవలంబించినందువల్ల వాళ్లని తీసుకువచ్చి ఇక్కడ పెట్టారు. ప్రత్యామ్నాయం లేనందువల్ల, మాలాంటి వాళ్లకు చేతకానందువల్ల మళ్లీ మీరు అక్కడికి (అధికార పక్షంలోకి) వచ్చేశారు.

(ఈ సందర్భంలో " అయితే, చంద్రశేఖర్ రావు గారూ.. ఒప్పుకుంటున్నారా? " అని కొందరు అధికార పక్ష సభ్యులు అన్నారు)

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావుః డెఫినెట్‌గా ఒప్పుకుంటున్నాను. నేను సత్యాలు కొన్ని చెప్పకపోయినా, అబద్దాలు మాత్రం ఆడనండీ. మా దగ్గర దమ్ములేక, ధైర్యం లేక, ప్రత్యామ్నాయం లేక, ప్రజల్లో లేక ఇక్కడే ఉండటం కాదు. ఇంకా కొన్ని రోజులు పోతే ఇక్కడ కూడా ఉండే పరిస్థితి లేదు. అది కూడా అర్థమౌతోంది.

(మీరు అప్పుడప్పుడూ ఇటూ.. అటూ.. కూడా సహకరిస్తున్నారు – అని కొందరు అధికార పక్ష సభ్యులు అన్నారు )

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావుః అది వేరు. నేను ఇక్కడకి రావడానికి చంద్రబాబు నాయుడు గారే కారణం. దాంట్లో ఏముంది? కాబట్టి, నేను మనవి చేయదల్చుకున్నదేమంటే, ఎవరెక్కడ ఉన్నాసరే మనకందరికీ ప్రజలు, ప్రజా క్షేమం, భవిష్యత్తు అనేది ప్రధానమైన విషయం. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకున్నప్పుడు, తనా–మనా అనే ప్రస్తావన లేకుండా, రాజకీయాలు లేకుండా చూడాలి. ఇది బడ్జెట్ అండీ. రాజకీయమేమున్నది. బడ్జెట్ అన్నప్పుడు ప్రభుత్వానిది, ప్రజలది. దీనికి సంబంధించిన విధి విధానాలు నిర్ణయించేటప్పుడు, ఏ డైరెక్షన్‌లో దీనికి సంబంధించిన విధివిధానాలు పోతున్నాయనే దాన్ని సానుకూలంగా పరిష్కరించాలి. గత కాలపు అనుభవాల వెలుగులో కొత్త భారాన్ని పరిశీలించి, భవిష్యత్తుకు బాటలు వేసుకునేటటువంటి ఒక మహత్తర అవకాశం ఈ బడ్జెట్ ద్వారా ప్రభుత్వానికి వచ్చింది. అంతే కాకుండా ఇది చారిత్రాత్మకమైన బడ్జెటు. నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రప్రథమ బడ్జెటు. ఇంతకుముందు ఎవరో పెద్దలు మాట్లాడుతూ 1953లో ప్రకాశం పంతులు గారి మినిస్ట్రీలో ఉన్నారని ఎందుకు రిఫర్ చేశారు. దాని తరువాత 50, 60 బడ్జెట్లు వచ్చాయి. కానీ, అవి ప్రథమ బడ్జెట్లు కావు. రేపు రాబోయే రోజుల్లో అనేకమంది ఈ బడ్జెట్‌ని రిఫర్ చేసే అవకాశముంటుంది. కాబట్టి, ఈ బడ్జెటు యొక్క నడక, నడత ఇప్పటికైనా మార్చుకునేందుకు అవకాశముంది కాబట్టి, ఆ రకమైన ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను.

మ. 1.40

అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారు ఐదు దస్త్రాల మీద సంతకాలు పెడతామని చెప్పారు. చాలా సంతోషకరమైన విషయం. అందుకు ప్రజలను సమీకరించారు. ఆంధ్రప్రదేశ్‌ను గట్టిగా నిలబెట్టగలుగుతాం. మనమేమి చింతపడాల్సిన అవసరం లేదనే నమ్మకాన్ని ప్రజలలో కల్పించే విధంగా లక్షలాది మందిని గుంటూరు దగ్గరకు తీసుకెళ్లి అక్కడ ఏర్పాటు చేసే మంత్రివర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఐదు సంతకాలు పెడుతున్నానని చెప్పారు. ఇది చాలా సంతోషకరమైన విషయం. ఈ ఐదు సంతకాలకు సంబంధించి ఏమిటి? ఎక్కడ జరిగింది? ఏమీ జరగలేదు? ఎందుకు జరగలేదు? జరగకపోవడానికి గల కారణాలు ఏమిటి? వీటిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి అనే దాని గురించి బడ్జెట్‌లో ఎక్కడా స్పష్టత లేదు.

ముందుగా, రైతుల అప్పులకు సంబంధించిన విషయానికి వస్తే– ఋణమాఫీకి సంబంధించి రూ.5000కోట్లను మాత్రమే బడ్జెట్‌లో కేటాయించారు. మిగిలిన డబ్బుల సంగతి ఏమిటి? మిగిలిన డబ్బును ఎక్కడ నుండి తీసుకువచ్చి చెల్లిస్తారు. రైతులకు బాండ్లను రిలీజ్ చేస్తామని చెప్పినట్లు పత్రికలలో వార్త వచ్చింది. బాండ్లను బ్యాంక్ వాళ్లు అనుమతించరు. The Bank will follow certain rules. రాష్ట్ర ప్రభుత్వం చెప్పినా, కేంద్ర ప్రభుత్వం చెప్పినా సరే RBI has got its own regulations. అది అటానమీ. ఆ అటానమీకి సంబంధించి వారి రెగ్యులేషన్స్ ప్రకారమే రైతు ఋణాల మాఫీ మీద నిర్ణయం తీసుకుంటారని మనవి చేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ వాళ్లు కాని, మిగతా పార్టీ వాళ్లు కాని అధికారంలోకి రావడానికి అనేక వాగ్దానాలు చేశారు. రూ.47వేల కోట్లకు సంబంధించిన రైతుల ఋణాలను మాఫీచేస్తామని చెప్పి ఒక్కొక్క వ్యక్తి నుంచి ఐదు ఓట్లు తీసుకున్నారు. సర్పంచ్ ఎన్నికలలో ఒక ఓటును తీసుకున్నారు. ఎంపిటిసీ, జడ్‌పిటిసీ ఎన్నికలలో ఒక ఓటు తీసుకున్నారు. ఎం.ఎల్.ఏ ఎన్నికలలో ఒక ఓటును తీసుకున్నారు. ఎం.పి ఎన్నికలలో మరొక ఓటును తీసుకున్నారు. మున్సిపల్ కార్పోరేషన్ల ఎన్నికలలో ఒక ఓటును తీసుకున్నారు. చంద్రబాబునాయుడు గారు చేసిన పాదయాత్ర సమయంలో ఊరూరు తిరిగి అప్పు తీసుకున్న రైతులు డబ్బులు తిరిగి చెల్లించవద్దు. నేను అధికారంలోకి వచ్చిన తరువాత బ్యాంకులకు నేను చెల్లిస్తాను. మీరు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. అలాగే, డ్వాక్రా గ్రూపులకు చెందిన మహిళలు తీసుకున్న ఋణాలలో రూ.1.00లక్ష వరకు మాఫీ చేస్తామని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల వాగ్దానాలు చేసే హక్కు రాజకీయ పార్టీలకు ఉంది కాబట్టి చేశారు. అయితే, అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలుపరచడానికి నిబద్ధత, కమిట్‌మెంట్‌ను చూపించాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వానికి ఉండాలి. అలా ఉండని పరిస్థితులలో చొక్కా పట్టి, గల్లా పట్టి నిలదీసే పరిస్థితి ప్రజలకు ఉంటుందనే విషయాన్ని గమనించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, రూ.1.50లక్షల వరకు ఋణమాఫీ చేయడానికి ఉత్వర్వులు జారీ చేశామని బడ్జెట్ స్పీచ్‌లో చెప్పారు. ఒక్కొక్క రైతుకు రూ.1.50లక్షల ఋణాన్ని మాఫీ చేయడానికి నవ్యాంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలలో ఎన్ని వేల కోట్ల రూపాయలు అవసరం అవుతుంది? రూ.5వేల కోట్లను బడ్జెట్‌లో పెడితే, ఈ రకంగా ఎన్ని సంవత్సరాలు రూ.5వేల కోట్ల చొప్పున చెల్లిస్తూ పోతే ఎన్ని సంవత్సరాలలో ఈ మొత్తం ఋణాలు మాఫీ అవుతాయి? డ్వాక్రా గ్రూపులకు చెందిన మహిళలు తీసుకున్న ఋణాల సంగతి ఏమిటి? చేనేత కార్మికులు తీసుకున్న ఋణాలకు సంబంధించి కాని, ఇతర లోన్లకు సంబంధించిన విషయాలు ఏమిటి? ప్రజలు సహజంగా ఆశించేటటువంటి వాటి గురించి బడ్జెట్‌లో లేకపోవడం అనేది లోపమని చెప్పడం లేదు కాని

పాపమని మాత్రమే చెబుతున్నాను. ఇది నేరమని చెప్పడం లేదు కాని ప్రజలకు ఈ ప్రభుత్వం వేస్తున్న శిక్ష అని మాత్రమే చెబుతున్నాను. ఇది అధికార పార్టీ వాళ్లు తెలియక చేసిన విషయం కాదు. వారికి తెలిసి వారి గోతులు వారే త్రవ్వుకుంటున్నారనే విషయాన్ని మనవి చేయదలచుకున్నాను. దీనిని రెక్టిఫై చేసుకోవడానికి వారికి ఇంకా సమయం ఉంది కాబట్టి సందర్భం వచ్చినప్పుడు రెక్టిఫై చేసుకోండని చెబుతున్నాను. రెక్టిఫై చేసుకుంటే దానిని పూర్తిగా స్వాగతించడానికి మేము సిద్ధంగా ఉన్నామని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, రాష్ట్రానికి సంబంధించిన విషయాల మీద ఒక మిషన్ ఆధారిత పద్ధతులలో ఒక టార్గెటెడ్ సిస్టంతో మెకానిజమ్‌ను వర్కవుట్ చేసి రిజల్ట్ ఓరియంటెడ్‌గా మేము పనిచేస్తామని హామీ ఇచ్చారు. చాలా సంతోషకరమైన విషయం. దానిని ఆహ్వానించదగ్గ పరిణామం. అయితే, దీనికి సంబంధించి లబ్దిదారులైన వారిని ఏ విధంగా దీనిలో ఇంక్లూడ్ చేస్తారు? ఎవరి లబ్దికోసమైతే కొన్ని మిషన్లను మిషన్ ఆధారిత పద్ధతిలో పని చేయించడం జరుగుతుందని చెబుతున్నారో వారిని ఏ విధంగా దీనిలో ఇన్‌వాల్వ్ చేస్తారు? దానికి సంబంధించినటువంటి సూత్రీకరణలు కాని, డైరక్షన్లు కాని దీనిలో లేవు. ఉదాహరణకు నేను ఒక్కటే చెబుతాను. అన్నీ చెప్పాలంటే నాకు ఇచ్చిన సమయం సరిపోదు. ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌కు సంబంధించి గత ప్రభుత్వం చట్టం చేసింది. మనందరమూ దానిని అప్రిషియేట్ చేశాం. స్వాగతించాం. ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ చట్టమైన తరువాత ఈరోజున సబ్-ప్లాన్ కోసం కేటాయించింది దాదాపు రూ.3వేల కోట్లు మాత్రమే. బడ్జెట్‌లో వారికి దామాషా ప్రకారం 23 శాతం ఇవ్వవలసిన అవసరముంది. 23 శాతం వారికి ఇవ్వాల్సిన సందర్భంలో, రూ.1.11లక్షల కోట్ల బడ్జెట్‌లో ప్లాన్, నాన్-ప్లాన్ ఎక్స్‌పెండెచర్ 50:50 శాతం వేసుకున్నా రూ.1.11లక్షల కోట్లలో వీరికి 23 శాతం ఇవ్వాల్సిన అవసరం ఉంది. కాని, ఇప్పుడు చేసిందేమిటంటే.. రూ.85లక్షల కోట్లను నాన్-ప్లాన్‌లో పెట్టి, ప్లాన్‌లో రూ.26లక్షల కోట్లను పెట్టారు. దానిలో ఎస్సీ, ఎస్టీలు ఇద్దరికి కలిపి 23 శాతం ఇవ్వాల్సిన దగ్గర ఈ రకంగా తక్కువ చేయడం భావ్యం కాదు. ప్లాన్ బడ్జెట్‌లో జనాభా ప్రాతిపదికన అని అన్నారు. కాని, నాన్-ప్లాన్ బడ్జెట్‌లో దామాషా ప్రకారం కేటాయించవలసిన దానిలో మూడవ వంతు మాత్రమే కేటాయించారు. ఈ విధమైన లెక్కల జిమ్మిక్కులతోటి ఏ ఎస్సీ, ఎస్టీల కోసం బాటిళ్లు, బాటిళ్లు కనీళ్లు కారుస్తున్నారో ఆ ఎస్సీ, ఎస్టీల కోసం సబ్-ప్లాన్ చట్టం వచ్చిన తరువాత ప్రవేశపెట్టినటువంటి ప్రప్రథమమైన బడ్జెట్‌లోనే ఈ రకరమైనటువంటి లోపం ఉంది. దీని గురించి ఏమి చెబుతారు? ఎవరిని మోసం చేస్తారు? ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి అన్ని రంగాలలో అంటే.. విద్య, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం మొదలైన వాటిల్లో కేటాయించి ఉండవచ్చు. దానిని కూడా కలిపి ఉండవచ్చు. కాని, ఈ ప్రభుత్వం యొక్క వర్గ స్వభావానికి ఈ రకమైన కేటాయింపులు కచ్చితంగా కనబడుతున్నాయని మనవి చేస్తున్నాను. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి చట్టం చేస్తేనే కాని వీరికి పైసలు రావనే ఉద్దేశ్యంతో మిత్రులు, మేము కలిసి కాంగ్రెస్ పార్టీ దుమ్ము లేపి, మా నాయకులు నారాయణ గారు, రాఘవులు గారు, దళిత సంఘాలన్నీ హంగర్ స్ట్రైక్‌లు చేయడం, రాష్ట్రమంతా తిరిగి గందరగోళం చేస్తేనే చట్టం చేయడం జరిగింది. చట్టం చేయకుముందు వారికి కేటాయించిన సొమ్ములో దాదాపు రూ.25వేల కోట్లను దారి మళ్లించారు. అదేదో.. మాయలఫకీరు హుష్ అప్ అన్నట్లుగా ఈ రకంగా మొత్తం బడ్జెట్‌ను హుష్ చేసేసి ప్లాన్ బడ్జెట్‌ను తక్కువ చేసేసి, తక్కువ కేటాయింపులు చేయడం జరిగింది. ఈ ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ చట్టాన్ని తీసుకోరావడంలో అప్పట్లో తెలుగుదేశం పార్టీ కూడా సహకరించింది. ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌ను తీసుకురావాలని మనందరం కూడా సంతకాలు పెట్టి ప్రభుత్వానికి చెప్పాం. ప్రభుత్వం కూడా దాని

మీద నెగిటివ్‌గా ఏమీ లేనందున వెంటనే ఒక కమిటీని వేసింది. ఆ కమిటీ 11 జిల్లాలు తిరిగి సమాచారం సేకరించడంలో చాలా వ్యవసాయం చేసింది. ఎంత వ్యవసాయం చేసినా కాని, సాగుబడి చేసినా కాని, వర్షం పడినా కాని, ఎరువులు వేసినా కాని పంట మాత్రం చేతికి రావడం లేదు. పంట చేతికి రాకుండా ఇప్పుడు ఎలా కోతలు పెట్టారంటే ప్లాన్ బడ్జెట్‌లో రూ.26వేల కోట్లు, నాన్-ప్లాన్ బడ్జెట్‌లో రూ.85వేలు కోట్లు పెట్టేసి వాళ్లకు రావలసింది రాకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న పద్ధతిలో చేస్తున్న వ్యవహారం ఇది.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, ఇంత ఘోరంగా ఈ బడ్జెట్‌ను ఎవరు రూపొందించారో గాని రూ.26కోట్లు మాత్రమే ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌కు కేటాయించారు. నాన్-ప్లాన్ బడ్జెట్‌ను ఎస్టాబ్లిష్‌మెంట్, సర్వీసులు మొదలైన వాటికి ఉపయోగిస్తారు. ప్లాన్ బడ్జెట్‌ను ప్రొడక్టివ్‌గా అసెట్స్‌ను క్రియేట్ చేయడం కోసం ఉపయోగిస్తారు. ప్లాన్ బడ్జెట్ రూ.26వేల కోట్లు పెట్టారు కాని ఈ రూ.26వేల కోట్లలో కూడా దాదాపు రూ.10,600వేల కోట్లు కేంద్ర పథకాలకు సంబంధించిన డబ్బును దీనిలో పెట్టారు. ఇది కాక ఋణమాఫీకి పెట్టిన రూ.5వేల కోట్లలో రూ.4వేల కోట్లు ప్లాన్ ఎక్స్‌పెండిచర్ లో పెట్టారు. అంటే.. రూ.14వేల కోట్లు నాన్-ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌ను తీసుకెళ్లి ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌లో పెట్టారు. ఇంత మోసం ఎక్కడా ఉండదు. వాస్తవంగా ప్లాన్ ఎక్స్‌పెండిచర్ రూ.12 వేల కోట్ల కన్నా ఎక్కువ లేదు.

1.50pm

శ్రీ పి.జె. చంద్రశేఖరరావుః పింఛనులకు సంబంధించిన పెంపుదలను అక్టోబరునుండి ప్రారంభించుదామన్నారు. అంగవైకల్యం ఉన్నవారికి గానీ, ఇతర రకాలవారికి గానీ రూ.200నుండి రూ.1000లు వరకూ పింఛనులు పెంచే కార్యక్రమం ఆహ్వానించదగినదే. 40 శాతం నుండి 80శాతం అంగవైకల్యం ఉన్నవాళ్లకి రూ.1000లు, 80శాతం పైనున్నవారికి రూ.1500లు అనే నిబంధనను ప్రభుత్వం పరిశీలన చేసినట్లయితే అంగవైకల్యం ఉన్నవారికి మరింత మేలు జరుగుతుందని నేను భావిస్తున్నాను. అయితే, ఇందుకవసరమైన సొమ్మును బడ్జెట్‌లో ఏ పద్దుకింద ఎంత కేటాయించారనే వివరాలు ఈ బడ్జెట్‌లో లేకపోవడమనేది ఒక లోపం. దానిని తగురీతిలో పరిశీలనచేయవలసిన అవసరం ఉందని నేను మనవిచేస్తున్నాను.

వ్యవసాయం, కరవు గురించి ఇప్పటివరకూ నేను తప్ప గౌరవసభ్యులందరూ మాట్లాడారు. Drought is a permanent feature for Rayalaseema region. గతంలో కూడా కరవు మండలాలపై ఈ సభలో చర్చించడం జరిగింది. నీలం, హెలెన్ అనే అందమైన పేర్లతో రకరకాల తుఫానులు వచ్చి ప్రజలను అతలాకుతలం చేసున్న ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వర్షాభావం వల్ల కరవు కూడా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న విషయం మనకు తెలిసినదే. ఇటువంటి సందర్భంలో సాగు నీటికి వ్యవసాయానికి కేటాయింపులు ఏ విధంగా ఉన్నాయి? అవసరాలు, పరిస్థితులకు తగినట్లుగా, ఈ ప్రభుత్వం వాగ్దానం చేసినట్లుగా కేటాయింపులు ఉన్నాయా అనేది గుండెమీద చేయివేసుకుని చెప్పవలసిందిగా కోరుతున్నాను. హంద్రీనీవా, గాలేరు నగరి, వెలుగొండ, విశాఖపట్టణం కారిడార్‌కు నీరు వంటివన్నీ పోలవరానికి సంబంధించిన విషయం. ఇందుకు సంబంధించి కేంద్రప్రభుత్వం చూసుకుంటుదని మాట ఇచ్చింది నేను దానిగురించి మాట్లాడక్కర్లేదని బడ్జెట్ ప్రసంగంలో ఉన్నది. పోలవరానికి సంబంధించి కేంద్రప్రభుత్వ బడ్జెట్‌లో ఏమైనా కేటాయింపులు చేశారా? రాష్ట్రానికి సంబంధించి బడ్జెట్ టేకప్ చేస్తామంటే ఎప్పటినుండి

ప్రారంభిస్తారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. నాలుగు సంవత్సరాలలో పూర్తి చేస్తామని అన్నారు. అంటే 2018 సంవత్సరానికల్లా పూర్తి కావాలి. అప్పటికల్లా పూర్తికావాలంటే ఇప్పటికే ఆర్.ఆర్. పునరావాసం కల్పించవలసినటువంటి గిరిజనులు, ఉపాధికోల్పోయినవాళ్లు, భూమి కోల్పోయిన వాళ్లకు భూమి చూపించవలసిన అవసరం ఉన్నది. ఈ ప్రాసెస్ అంతా అయిపోయి నిర్మాణం చేయవలసిన అవసరం ఉన్నది. పోలవరానికి రూ.5,500కోట్లు ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం ఖర్చుపెట్టింది. ప్రాజెక్ట్ అక్కడే ఉంది, వాళ్ల వాళ్ల ప్రయోజనాలకోసం కొన్ని కాల్వలు మాత్రం త్రవ్వేశారు. ఇదెక్కడి విచిత్రమైన విషయమో నాకర్థంకావడం లేదు. విచిత్రాలు జరిగే సమాజంలో మనం ఉన్నాము కాబట్టి, వాటిని కూడా సహజంగా పరిగణించుకుని సరే అనుకుంటే పోలవరానికి సంబంధించిన ప్రాజెక్ట్ కాస్ట్ ఎంత? ఏ సంవత్సరానికి కేంద్రప్రభుత్వం ఎంత ఇస్తుంది? ఆ డబ్బును రాబట్టడానికి రాష్ట్రప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం ఏమిటి? అనేది ఈ బడ్జెట్‌లో వివరించవలసిన అవసరం ఉన్నది. పోలవరం ప్రాజెక్టు మొదలయ్యాక దానిని సమన్వయం చేసుకుంటూ రాష్ట్రంలో చేపట్టవలసిన సాగునీటికి సంబంధించినటువంటి కాల్వలుగానీ, చిన్న ప్రాజెక్టులు గానీ, 60, 70 శాతం పూర్తయిపోయిన దాదాపు 20 ప్రాజెక్టులు గానీ, వాటి అలకేషన్స్‌కు సంబంధించి ఏదైతే కేటాయింపులు చేశారో వాటన్నింటిని చూస్తే రాబోయే 5 సంవత్సరాలలో ఈ ప్రాజెక్టులు పూర్తయ్యే సమస్యే లేదు. గతంలో చంద్రబాబు నాయుడు గారికి వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేశారు, వ్యవసాయాన్ని దండగ అన్నారనే చెడ్డపేరు ఉండేది.

శ్రీ వెంకట సతీష్‌కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, ఈ విషయమై ఇదే సభలో కూర్చుని స్పష్టంగా శ్రీ ఎన్. చంద్రబాబానాయుడు గారు మాట్లాడుతూ – ఈ రకంగా నామీద అపవాదు వేశారు అసలు నేనెక్కడ ఆ విధంగా మాట్లాడానో చూపించండి అని ప్రతిఒక్కరిని అడిగితే ఎవరూ ముందుకు రాలేదని వారు అన్నారు. అంత క్యాటగారికల్‌గా ఆయన చెప్పినప్పుడు గౌరవ సభ్యులు పదేపదే ఆయనపై అపవాదు ఉందని ఇటువంటి మాటలు మాట్లాడడం సబబు కాదు. మేము గౌరవ సభ్యుల ప్రసంగానికి అడ్డు రావడం లేదు. ఇంతసేపూ చాలా ఓర్పుగా వింటున్నాము.

SRI P.J. CHANDRA SHEKARA RAO: Here, I am not making any statement. Mr. Satish Kumar Reddy garu, you have got every right to reply and condemn. I don’t say no to it Sir. You know pretty well, that there is an allegation against Sri Nara Chandrababu Naidu that he has not considered the agriculture sector as primary sector.

శ్రీ వెంకట సతీష్ కుమార్‌రెడ్డి సింగారెడ్డి : ఆరోజు అన్నమాటలు చూపించమంటే ఎవరూ చూపించలేదు అని స్వయంగా శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు గారే చెప్పినప్పుడు ఇప్పుడు మళ్లీ ఆ మాటలు రిపీట్ చేయడమెందుకు?

శ్రీ పి. జె. చంద్రశేఖరరావు : సతీష్ గారూ, చంద్రబాబునాయుడు ఆ మాటలు అన్నా, అనకపోయినా ఆ రకమైన అపవాదు ఆంధ్రరాష్ట్రమంతటా కోడై కూసింది. సరే, వ్యవసాయానికి ఇచ్చిన కేటాయింపులు చూసిన తరువాత, సాగునీటికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యతను చూసిన తరువాత గతంలో ఆయనమీద ఉన్నటువంటి అపప్రధ గానీ, అపవాదు గానీ, వాస్తవానికి ఆయన తిరస్కరించనీ, ఆమోదించనీ అది వేరే విషయం. గతంలో ఆయన అన్నమాటల ఛాయలు ఇప్పుడు కనబడుతున్నాయని ప్రజలు అనడానికి ప్రస్తుతం అవకాశం ఏర్పడుతుందని నా అభిప్రాయం. జి.డి.పిలో ఇది 17 శాతం మాత్రమే. ఈ 17 శాతాన్ని 20శాతానికో 25 శాతానికో అభివృద్ధి చేయాలి. ఏ రంగంలోనైనా జి.డి.పి ఒక్క శాతం పెరగాలన్నా ఆ రంగంలో కనీసం వెయ్యికోట్ల

పెట్టుబడులు ఉండాలి. ఆ రకంగా 20, 25 శాతానికి జి.డి.పి.ని ముందుకు తీసుకువెళ్లాలంటే ఈ కేటాయింపులు వ్యవసాయానికి గానీ, సాగునీటికి గానీ ఏ మాత్రం సరిపోవు. మనం ఎదురుచూస్తున్నటువంటి వ్యవసాయిక అభివృద్ధి తిరోగమన దిశకు వచ్చే ప్రమాదమున్నది. ప్రభుత్వం దీనిని పరిగణనలోకి తీసుకుని తగు మార్పులు చేయాలని నేను ఆశిస్తున్నాను. బెల్టు షాపులమీద సంతకం చేశారు.

(అంతరాయం)

శ్రీ సి. రామచంద్రయ్య ః సార్, ఇప్పటికే 2గంటలు అయింది. పైగా గౌరవ సభ్యులకు తమరు అలకేట్ చేసిన సమయం సరిపోదు. There is no dearth of time before us. పైగా, మాట్లాడడానికి పెద్దగా సబ్జెక్ట్ లేవు. మనం 6వ తారీఖు వరకు పనిచేయాలి. కాబట్టి మాట్లాడడానికి ఎక్కువ సమయం తీసుకుందాము. గౌరవసభ్యులందరూ వివరంగా మాట్లాడానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. Time is no constraint అనేది నా అభిప్రాయం.

02.00 PM

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు: అధ్యక్షా, బెల్ట్ షాపులు రద్దు చేస్తామనే విషయానికి ప్రభుత్వం కట్టుబడి ఉండడంతో బెల్టు షాపులు చాలా వరకూ రద్దయ్యాయి. దానికి నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. కానీ, నేను ప్రభుత్వం దృష్టికి ఒక విషయాన్ని తీసుకురాదలిచాను. అదేమిటంటే, బెల్టు షాపులున్నా, లేకపోయినా ఎంత మద్యం అవుట్ ఫ్లో అవుతుందో, ప్రజలు ఎంత మద్యాన్ని తీసుకుంటున్నారో అదేమీ తగ్గలేదు. Consumption has remained the same or improved more. సుమారు 90 శాతం బెల్టుషాపులు బంద్ అయ్యాయి. కానీ, 10 శాతం బెల్టుషాపులు అక్కడక్కడా ఇంకా ఉంటాయి. It is a continuous process to be tackled. కానీ, మద్యం సమాజంలోకి ప్రవహించి, ప్రజల ఆరోగ్యాన్ని, సమాజాన్ని నష్టపరిచే విధానం మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ సందర్భంగా తమిళనాడు రాష్ట్రంలో ఉన్న వ్యవహారాన్ని, ఇటీవలే కేరళ రాష్ట్రప్రభుత్వం రాబోయే పది సంవత్సరాలలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయడానికి మూడు రోజుల క్రిందటే ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనిలో భాగంగా, 01.04.2015వ తేదీ నుంచి ఫైవ్ స్టార్ హోటల్లో మాత్రమే బ్రాందీ, విస్కీ, సారా లాంటివి అమ్మాలి, బయట షాపులలో అమ్మకూడదనే ఒక నిర్ణయాన్ని కేరళ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. సంతోషాంధ్రప్రదేశ్ దిశగా ప్రయాణం చేసే ముందు మన రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా చేయడం అనేది అత్యవసరం. Because, Healthy Andhra Pradesh is a part and parcel of Happy Andhra Pradesh. కాబట్టి, కేరళ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం కూడా పరిశీలన చేసి ఆంధ్రప్రదశ్ రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా చేయడానికి తగిన చర్యలు తీసుకోవలసిన అవసరముందని తమరిద్వారా నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

పరిశ్రమలకు సంబంధించిన అంశం, పశ్చిమగోదావరి జిల్లాలో చింతలపూడిలో పదిలక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు బావులు బయటపడ్డాయని చాలా సంతోషంగా ప్రకటించారు. దానికి సంబంధించి యాక్షన్ ప్లాన్ ఏమిటి? దానికోసం కేటాయించిన నిధుల మొత్తం ఎంత?

మన రాష్ట్రంలో విద్యుత్ కొరత విపరీతంగా ఉంది. విద్యుత్ కొరత లేనపుడే మన రాష్ట్రానికి పరిశ్రమలు రావడానికి అవకాశముంటుంది. అదృష్టవశాత్తూ, డొమెస్టిక్ కరెంటును సరఫరా చేసే జాబితాలో కేంద్రం మన రాష్ట్రం పేరును కూడా చేర్చింది. అదే విధంగా, కమర్షియల్, ఇండస్ట్రియల్ మరియు ఇతర వినియోగాల కోసం మనకున్న ఎస్టాబ్లిష్డ్ కెపాసిటీ ఏదైతే ఉన్నదో అది కేవలం 50 శాతం మాత్రమే జరుగుతోంది. ఎందుకంటే, బొగ్గు కొరత ఉంది. ప్రస్తుతం మనం సింగరేణి నుంచి కొంత, ఒరిస్సా నుంచి కొంత బొగ్గును తెచ్చుకోవడం జరుగుతోంది. పశ్చిమగోదావరి జిల్లాలో ఉన్న బొగ్గును పరిశ్రమలకు, గృహాలకోసం వినియోగించుకోవడానికి ఏరకమైన కేటాయింపులు గానీ ఆలోచన గానీ చేయక పోవడం చాలా దురదృష్టకరం.

అనంతపురం జిల్లాలో ఒకచోట దడి మాదిరిగా నిర్మించి 1000 మెగావాట్ల విద్యుత్‌ను సోలార్ ఎనర్జీతో తయారుచేస్తామని చెప్పారు. దాని గురించి కూడా ఎక్కడా ప్రస్తావించలేదు. కడప జిల్లాలో బ్రాహ్మణి స్టీల్స్‌ను ఎవరికో అప్పజెప్పారు. ఆయన బ్యాంకులో కొదవ పెట్టి ఆ పైసలు తీసుకుని పోవడం జరిగింది. గత ప్రభుత్వమే దానిని వాపసు తీసుకోవడానికి ప్రయత్నం చేసింది. బ్రాహ్మణి స్టీల్స్‌కు సంబంధించి బడ్జెట్‌లో ఎటువంటి ప్రస్తావన చేయలేదు.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : (మైకు లేకుండా) ఆ అంశం కోర్టులో ఉంది.

Sri P.J.CHANDRA SEKHARA RAO: Nothing prevents the government to propose some money in the budget to the ensuing…

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : (మైకు లేకుండా) బ్రాహ్మణీ స్టీల్స్ విషయంలో ఇచ్చిన అలాట్‌మెంట్లన్నీ ప్రభుత్వం వెనుకకు తీసుకుంది. అది మా జిల్లాకు సంబంధించిన విషయం కాబట్టి నేను చెబుతున్నాను. మేమంతా బ్రాహ్మణి స్టీల్స్ ఉన్న స్థలంలోనే ఉక్కు కర్మాగారం పెట్టాలని ప్రతిపాదించాము. ప్రభుత్వం ఇచ్చిన అలాట్‌మెంట్లన్నీ ప్రభుత్వం వెనుకకు తీసుకున్నప్పుడు వారు కోర్టుకు వెళ్లారు. కోర్టు దానిమీద స్టే విధించింది. కోర్టు స్టే విధించిన దానిని ఏ రకంగా బడ్జెట్‌లో పెట్టగలుగుతామనేది మీరు కూడా ఆలోచించాలి కదా!

శ్రీ పి.జె. చంద్రశేఖరరావు: అధ్యక్షా, విద్యకు సంబంధించిన అనేక అంశాల మీద ప్రయివేటు యాజమాన్యాలు కోర్టుకు వెళ్లి అనేకసార్లు స్టేలను తీసుకురావడం జరిగింది. అంతమాత్రాన మనం విద్యను ఆపివేయడం జరిగిందా? ఆవిధంగా ఏమీ లేదు. మన పరిశ్రమలను మనం నడుపుకుంటున్న క్రమంలో మన ప్రభుత్వం మన భూమిని మన ప్రజలకు ఇవ్వడం జరుగుతోంది. ఆ యజమాని ఎవరైతే ఉన్నారో ఆయన కోర్టుకు వెళ్తాడు. He has got a right to go to any Court of Law. ఆ కేసు కోర్టులో మరో 20 సంవత్సరాలపాటు ఉంటే కడపలో బ్రాహ్మణి స్టీల్స్ అదే విధంగానే ఉంటుందని చెప్పదలచుకున్నారా?

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : (మైకు లేకుండా) కోర్టు స్టే విధించిన విషయం గురించి మనం కల్పించుకోగలమని ఎలా చెప్పగలుగుతున్నారు? మీరు ఎంతో విద్యావంతులు. You are a knowledgeable person. You have lot of knowledge.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావు: అట్లా ఏమీ లేదు. I stand corrected if you are proposing something new. కోర్టులో ఉన్న అంశాలపై మనం ఇక్కడ ఏదో చర్చించి పరిష్కారం చేయాలని నేను అనడం లేదు. బ్రాహ్మణి స్టీల్స్‌లో ఉన్న ల్యాండ్, ఓర్‌లు, ఎంప్లాయిమెంట్‌ను గానీ తీసుకునే ఉద్దేశాన్ని ప్రకటించి బ్రాహ్మణీ స్టీల్స్‌ను మేము స్థాపిస్తాము, దానికోసం మేము నిధులను కేటాయిస్తున్నాము అనే కాన్ఫిడెన్సు లేకుండా అసలు రాయలసీమను ఏ విధంగా అభివృద్ధి చేస్తారు? అనంతపురం జిల్లాలో సోలార్ ఎనర్జీకి సంబంధించి కేటాయింపులు ఏవి? బ్రాహ్మణి స్టీల్స్‌కు సంబంధించి కేటాయింపులు ఏవి?

సుమారు 12 ఉన్నత విద్యాసంస్థలను మన రాష్ట్రానికి కేంద్రం కేటాయించడం జరిగింది. ఈ 12 ఉన్నత విద్యాసంస్థలకు సంబంధించి కేటాయింపులు ఏమిటి? దానిలో కేంద్రప్రభుత్వ వాటా ఎంత? రాష్ట్ర ప్రభుత్వం ఎంత వాటా పెడుతుందో అనేటటువంటి కేటాయింపులు లేవు. ఐ.ఐ.ఎమ్. సంస్థ, ఆసుపత్రులు, ఉన్నత విద్యాసంస్థలు, వ్యవసాయ విద్యాలయం మొదలైనవి ఎక్కడెక్కడ స్థాపిస్తారో మొదలైన విషయాలపై స్పష్టత లేకుండా బడ్జెట్ అనేది ఏ విధంగా కాంప్రహెన్సివ్ అవుతుంది?

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : (మైకు లేకుండా) అధ్యక్షా, స్పష్టత వచ్చిన విషయాల గురించి మొట్టమొదటిసారి గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ సభకు వచ్చినపుడు చెప్పారు.

శ్రీ ఎం.వి.యస్.శర్మ: (మైకు లేకుండా) అధ్యక్షా, బడ్జెట్‌కు సతీష్‌గారు రిప్లై ఇవ్వాలని ప్రభుత్వం ఏమైనా నిర్ణయించిందా చెప్పమనండి. He can not intervene every time. ఈ విధంగా అయితే మేము మాట్లాడలేము.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : (మైకు లేకుండా) అధ్యక్షా, ఈ సభను తప్పుదోవ పట్టించే విధంగా సభ్యుని ప్రసంగం ఉంది. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంస్థల గురించి చాలా స్పష్టంగా ముఖ్యమంత్రిగారు ఈ సభలో చెప్పడం జరిగింది. సంస్థలన్నీ ఒకేచోట కేంద్రీకరించకుండా ఏ సంస్థను ఎక్కడ పెట్టాలో ప్రతిపాదించిన విషయాలను మనం వార్తాపత్రికలలో చూస్తున్నాము, ముఖ్యమంత్రిగారు కూడా ఈ సభలో స్టేట్‌మెంట్ ఇచ్చారు. స్పష్టత లేదని చెప్పడం ఏమిటి?

శ్రీ ఎం.వి.యస్.శర్మ: (మైకు లేకుండా) అధ్యక్షా, వారికి వినే ఓపిక లేదు. This is happening from the day number one. సతీష్‌గారు ప్రతీ రోజు intervene అవుతూనే ఉన్నారు.

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, ప్రభుత్వం తప్పుదారి పట్టిస్తే దానిని తప్పుదారి అంటారు కానీ, సభ్యుడు ఏదైనా అసత్యంగా మాట్లాడితే అది తప్పుదారి అని అనరు.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : (మైకు లేకుండా) అధ్యక్షా, అన్ని సంస్థలూ ఒకే చోట కాకుండా తిరుపతి, అనంతపురం, విజయవాడ మొదలైన ప్రాంతాలలో కేంద్రీయ సంస్థలన్నీ అనేక చోట్ల స్థాపించబోతున్నట్లు ఈ సభలో గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది.

శ్రీ సి.రామచంద్రయ్య: (మైకు లేకుండా) అధ్యక్షా, ఈ పద్ధతి కరెక్టు కాదు. మీరు ఆయనను కంట్రోలు చేస్తే చేయండి. లేకపోతే మమ్మల్ని వెళ్లిపోమనండి. ఆయనను కంటిన్యూగా

అలవ్ చేస్తున్నారు.  Is he a cabinet member?  How can he give a reply?  What is this?  Sir, this type of functioning should not be allowed.

మ 2.10

(అంతరాయం)

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు :  ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రప్రభుత్వం మనకు మంజూరు చేసినటువంటి ఉన్నత విద్యా సంస్థలు ఎక్కడ పెడుతున్నారు?  దానికి ఎంత అమౌంట్‌ను కేటాయిస్తున్నారనే అంశాలేమీ బడ్జెట్ ప్రసంగంలో చెప్పలేదు.  బడ్జెట్ లెక్కల్లో చూపించలేదు.  దానిని దయచేసి రెక్టిఫై చేసుకోమని మాత్రం విజ్ఞప్తి చేస్తున్నాను.  నా మనవి ఏమంటే కేంద్ర ప్రభుత్వం మనకి కొన్ని హామీలిచ్చింది.  ఆ హామీలకు తగిన బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో చూపించలేదు.  మనకి రెవెన్యూలోటు ఏదైతే ఉన్నదో ఆ రు.15,000 కోట్లని ఇస్తామని చెప్పారు.  కానీ బడ్జెట్‌లో చూపించలేదు.  అది ఇస్తారా? ఇవ్వరా? ఇస్తే ఎప్పుడిస్తారు? మంత్రిగారి ప్రసంగంలో కూడా వాళ్ళు ఇస్తామని భావిస్తున్నామని చెప్పారు.  Financial Statement cannot go like that.  ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్‌లో రెండు రెళ్ళు నాలుగు అనే చెప్తారు.  రెండు రెళ్ళు నాలుగుగా భావిస్తున్నామనేటటువంటిది చెప్పరు కదా?

MR CHAIRMAN: Chandrasekhar garu, you can't take your own time.  You have to understand the situation.  Please sum up.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావు : కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి రావలసినటువంటి నిధుల విషయంలో, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వంతో మాట్లాడే విషయంలోనూ, అవసరమైన నిధుల్ని ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించే విషయంలో ఘోరంగా వైఫల్యం చెందారు.  కేంద్ర కేటాయింపులకు సంబంధించిన విషయాలేమీ ఈ ప్రసంగంలో లేవు.  రాష్ట్ర రాజధాని నిర్మాణానికి సంబంధించి ప్రత్యేక నిధులు, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు అన్నారు. ప్రత్యేక ప్యాకేజీలు ఏ ప్రాతిపదికన తీసుకున్నారు?  కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు రావలసిన హక్కులను సాధించుకుని, బడ్జెట్‌లో కేటాయింపులు చేసి రాష్ట్రాన్ని త్వరితగతిన అభివృద్ధి చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవడంలో ఈ బడ్జెట్ ఘోరంగా విఫలమైంది.  దానిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలి.  వాళ్ళతోటి కమిట్‌మెంట్ చేయించాలి. వాళ్ళతో చేయించుకున్న కమిట్‌మెంట్ ఆధారంగా చేసిన కేటాయింపులు బడ్జెట్‌లో రావాలి.

అలొకేషన్ బడ్జెట్‌లో మీరు మిషన్స్ పెట్టారు సంతోషం.  దానికి సంబంధించి వారిని ఇన్‌వాల్వ్ చేయడానికి మీరు ఒక మెకానిజం వర్కవుట్ చేస్తున్నామన్నారు దానికి సంతోషిస్తున్నాము. కానీ పెట్రోల్ లేకుండా బండి నడుపుతామంటే అది ముందుకుపోదు.  ఏది ఏమైనప్పటికీ ఆ పెట్రోల్ ఇచ్చేవారు అక్కడుంటే వాళ్ళతో మీరు మాట్లాడకుండా, వారితో సంప్రదించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని వాగ్దానాలుచేసినా ఉపయోగముండదు.  కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాగ్దానాలు చేశాయి. అందరూ చేశారు.  ఆ చేసిన వాగ్దానాలు గాలికి అట్లా నిలబడిపోతే మంచిది కాదు. బడ్జెట్ ప్రసంగంలో దానిని ప్రతిఫలించాల్సిన అవసరముంది.

చివరిగా నేను చెప్పాల్సింది చాలా ఉన్నప్పటికీ, తొందరగా ముగించమని మీరు ఆదేశాలిచ్చారు కాబట్టి, మీ ఆదేశాలను గౌరవించడమనేది మా పార్టీ ఇచ్చిన డైరెక్షన్స్‌లో

మొట్టమొదటి డైరెక్షన్ కాబట్టి దానిని పాటిస్తున్నాను. ఈ బడ్జెట్ ఏ విధంగా ఉందంటే 'నంగే పామ్‌పే అంగార్ చిలక్‌నానా' అంటారు. అంటే 'చెప్పులు లేని కాళ్ళమీద నిప్పులు చల్లినట్లుగా' ఉందని చెప్పి మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again on Monday, 25th August, 2014 at 10.00 a.m.

(Then the House adjourned at 2.14 p.m. to meet again on Monday, the 25th August, 2014 at 10.00 a.m.)

* * *